: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com
శ్రీకాకుళం

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

10-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 98 పేజీలు: 16 వెల: 6.50

## ఐపిఎల్ వారం వాయిదా



### ఉద్రిక్తతలు పెరగడంతో బిసిసిఐ నిర్ణయం

**న్యూఢిల్లీ, మే 9:** భారత్ పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరు దేశాల మధ్య యుద్ధ మేఘాలు అలుముకోవడంతో ఐపిఎల్ 2025ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. దేశం తర్వాతే తమకు ఏదైనా అని ఈ సందర్భంగా బిసిసిఐ తేల్చి చెప్పింది. ప్రభుత్వం, భారత ఆర్మీ ఏ నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని బిసిసిఐ వెల్లడించింది. ఐపిఎల్ 2025ను వారం రోజుల పాటు అర్థాంతరంగా వాయిదా వేస్తున్నట్లు బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన మిగతా అప్‌డేట్స్‌ను త్వరలోనే వెల్లడిస్తామని >>2



# దద్దరిల్లిన ఎల్వోసీ

## సమర 'సిందూర'ం

వరుసగా రెండోరోజున కూడా పాక్ బరితెగించింది. అయితే 100పైగా డ్రోన్లను కూల్చివేసి భారత్‌సైనికులే తమసత్తా మరోసారి నిరూపించారు. కాశ్మీర్ సహా నాలుగు రాష్ట్రాలలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.





## చీకటిపడగానే డ్రోన్లతో విజృంభించిన పాక్

- 20 కేంద్రాలను టార్గెట్ చేసిన దాయాది దేశం
- ఎక్కడికక్కడ డ్రోన్లను కూల్చివేసిన భారత్ సైన్యం
- సరిహద్దు రాష్ట్రాల్లో బ్లాకౌట్
- ప్రజలను అప్రమత్తం చేస్తూ సైరన్ల మోత
- తాను ఉన్న ప్రాంతంలో కూడా పేలుళ్ల శబ్దాలు వినిపించాయన్న సిఎం ఒమర్
- సరిహద్దుల్లో ప్రజలు బంకర్లలోకి వెళ్లాలన్న కేంద్రం
- తాజా పరిణామాలను ప్రధానికి వివరించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, త్రివిధ దళాధిపతులు

**న్యూఢిల్లీ, మే 9:** సరిహద్దుల్లో భీకర దాడులు కొనసాగుతున్నాయి. పాక్ క్షిపణి సామర్థ్యాలను వ్యూహాత్మక దాడులతో ధ్వంసంచేస్తుండటంతో దాయాది పాక్ భారత్‌పై కుట్రపూరిత దాడులతో పేట్రేగిపోతోంది. అయితే భారత్‌వద్ద ఉన్న అత్యాధునిక రక్షణ వ్యవస్థలతో అవన్నీ తేలిపోతున్నాయి. సుమారు 500కిపైగా డ్రోన్లతో సరిహద్దుల్లో దాడులుచేసిందని సాక్షాత్తూ రక్షణశాఖ అధికారులే వెల్లడించారు. 36 ప్రాంతాలను లక్ష్యంగాచేసుకుని ఈ డ్రోన్లను ప్రయోగిస్తే పాక్‌డ్రోన్లు అన్నింటినీ సమర్థవంతంగా భారత్ సేనలు తిప్పికొట్టాయి. శుక్రవారం రాత్రి చీకటిపడిన వెంటనే మళ్లీ దాడులు ప్రారంభించిన పాక్ దాడులను అక్కడికక్కడే తిప్పికొడుతోంది. రాజస్థాన్‌లోని జైసల్మేర్, పోఖ్రాన్ ప్రాంతాల్లోకి దూసుకువచ్చిన డ్రోన్లను భారత్‌సేనలుకూల్చివేసాయి. అలాగే జమ్ముకాశ్మీర్‌లోని కుప్వారా, పూంచ్,రాజౌరి,సాంబా సెక్టార్‌లలో డ్రోన్ల దాడులు ముమ్మరం చేయడంతో భారత్ >>2



ప్రధాని మోదీతో రాజ్‌నాథ్, త్రివిధ దళాధిపతుల భేటీ

## పాక్ కాల్పుల్లో తెలుగు జవాన్
# మురళీనాయక్ వీరమరణం



మురళీ నాయక్(ఫైల్)

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సవిత

### అండగా ఉంటామని సిఎం చంద్రబాబు భరోసా

**గోరంట్ల, మే 9 ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గోరంట్ల మండల కేంద్రంలో మురళీ నాయక్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. విషయం తెలుసుకున్న వెంటనే కల్లితాండ గ్రామానికి వెళ్లి మురళీ నాయక్ తల్లి దండ్రులను మంత్రి శుక్రవారం పరామర్శించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములునాయక్, జ్యోతిభాయిని చూసి మంత్రి భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. తేరుకున్నాక మురళీనాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. ప్రభుత్వంతో పాటు దేశమంతా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. తమ ఏకైక బిడ్డయుద్ధంలో వీరమరణం చెందడంతో మురళీనాయక్ తల్లిదం >>2



శుక్రవారం అమరజవాన్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మంత్రి సవిత

# తిరుమల,తిరుపతిలో హై అలర్ట్

### రేణిగుంట విమానాశ్రయంలో విస్తృత తనిఖీలు

**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలతో బాటు తిరుపతి నగరంలో భద్రతను మరింత హైఅలర్ట్‌చేశారు. తిరుమల ఆలయంతోబాటు ఇక్కడకు వస్తున్న యాత్రికుల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుమలలోని కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో టిటిడి సివిఎస్ఒ వి. హర్షవర్ధన్‌రాజు, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, విజిలెన్స్ అధికారులు, ఆక్టోపస్ అధికారులు అత్యవసరంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుమల ఆలయంతో బాటు తిరుమల అంతటా పూర్తిస్థాయిలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, వస్తున్న ప్రతి యాత్రికునిపై మరింత నిఘాఉంచాలని ఆదేశించారు. ఆలయం పరిసరాల్లో అదనపు భద్రత బలగాలను మొహరింపజేశారు. శుక్రవారం సాయంత్రం ఆక్టోపస్ బలగాలు, తిరుమల పోలీసులు జిఎన్‌సి టోల్‌గేట్ ప్రాంతంలో కవాతు నిర్వహించారు. ఏదేని ఉపద్రవం ఎదురైనా భక్తులను కాపాడటం, భక్తులు కూడా సురక్షితంగా ఉండేలా చేపట్టారు.

**రెండురోజులు వరుసగా మరింత హైఅలర్ట్ :**భారత్ పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పుణ్యక్షేత్రం తిరుమలకు ఉన్న ఘాట్‌రోడ్డుమార్గంతోబాటు రెండు కాలినడక మార్గాల్లో తిరుపతి జిల్లా పోలీసుయంత్రాంగం, ఆక్టోపస్ బలగాలు గట్టి నిఘా ఉంచాయి. హైఅలర్ట్ జోన్‌గా ప్రకటించి తనిఖీలు చేపడుతున్నాయి. ప్రత్యేక బృందాలతో యాత్రికులు బసచేసే గోగర్భమ్‌డ్యామ్ సమీపంలోని మఠాలలో, వసతిసముదాయాలు, విశ్రాంతి గృహాల్లో ఏకకాలంలో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ ప్రక్రియ 24గంటలూ అణువణువూ నిశితంగా పరిశీలించి, యాత్రికుల పేరుతో గదుల్లో దిగిన, బసచేస్తున్న వారి వివరాలు, ఆధార్‌కార్డులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. తిరుమల పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది బృందాలుగా విడిపోయి మెట్లమార్గంలో యాత్రికులను, వారి లగేజీలను తనిఖీ చేస్తున్నారు. కొండకు వస్తున్న వారెవరు, వారి లగేజీలను నిశితంగా పరిశీలించిన తరువాత అనుమతినిస్తున్నారు. తిరుమల ఆర్టీసి బస్టాండుతోబాటు అతిధిగృహాల్లో బసచేసిన వారి వివరాలను తెలుసుకుంటున్నారు. ఆయా విశ్రాంతి గృహాలు, అతిధిగృహాల్లో మేనేజర్లు, సిబ్బందికి పోలీసులు స్పష్టమైన సూచనలు, జాగ్రత్తలు చేస్తున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో తిరుమల డిఎస్పీ >>2

# జూలై 10న 'హంద్రీ' నీరు విడుదల



శుక్రవారం సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

### ఆధునీకరణ పనుల పూర్తికి రూ. 3,873 కోట్లు

### 'తల్లి వందనం' పిల్లలందరికీ ఇస్తాం

### దేశంలో ఉగ్రవాదాన్ని ఉపేక్షించే ప్రసక్తిలేదు

### ఛాయాపురం సభలో సిఎం చంద్రబాబు

**అనంతపురం, మే 9 ప్రభాతవార్త బ్యూరో:** రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని,వచ్చే జూలై 10న హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తామని, ఈ సీజన్లోనేహంద్రీ నీవా ద్వారా 40టీఎంసీల నీటిని తేవాలని ఆలోచన చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. హంద్రీ నీవా ప్రాజెక్టులో ఫేజ్ 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని,, పనులు ప్రారంభించి ఇప్పటికే 37 శాతం పనులు పూర్తి చేసినట్లు సీఎం తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్ల హంద్రీనీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హంద్రీనీవా పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని , పోలవరంబనకచర్ల పూర్తయితే సీమలో కరువు అనే మాట వినబడదని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందుతుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద కాలవ వెడల్పు పనులను క్షేత్రస్థాయిలో సీఎం పరిశీలించారు. అనంతరం చాయాపురంలో నిర్వహించిన ప్రజావేదికలో పాల్గొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు రెండు నిమిషాలు మోనం పాటించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. సీఎం మాటల్లోనే.మనందరి ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రీనీవా.ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. ఆనాడు కృష్ణా జలాలను బచావత్ అవార్డు ప్రకారం కేటాయించేవారు. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రినీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు అని వెల్లడించారు. నీరు ఉంటేనే ఏదైనా సాధ్యం . నీటి వనరుల కోసం హంద్రినీవాను వెడల్పు చేస్తానని చెప్పిన గంటలో జీవో ఇచ్చాను. అదే సమయంలో 37 శాతం పనులు పూర్తి చేశాను. 2014లో మేం గెలిచాక సీమ ప్రాజెకక్టులపై దృష్టి పెట్టాం. కియా పరిశ్రమను ఏపీకి రమ్మంటే నీళ్లు ఎక్కడున్నాయో చెప్పమన్నారు. ఆరునెలల సమయం తీసుకుని గొల్లపల్లిప్రాజెక్టు పూర్తిచేసి ఐదేళ్లలోనే కరువు జిల్లాకు కియా వచ్చేలా చేశాం. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టారా, ఒక్కరోడ్డుకైనా మట్టి వేశారా, గుంటలు పూడ్చారా, కాల్వల్లో గంప మట్టి తీశారా అలాంటి ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీఉండదు. ఈ సీజన్లోనే హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీలు తేవాలని చూస్తున్నాం. 2014-19మధ్య కాలంలో >>2

## డిప్యూటీ కలెక్టర్‌కు ఎమ్మార్వోగా డిమోషన్

### సుప్రీం కోర్టు సంచలన తీర్పు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన డిప్యూటీ కలెక్టర్ విషయంలో సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. డిప్యూటీ కలెక్టర్‌ను ఎమ్మార్వోగా డిమోషన్ చేస్తూ సుప్రీం తీర్పునిచ్చింది. డిప్యూటీ కలెక్టర్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తాము చట్టానికి అతీతులమన్న భావనను ప్రభుత్వ అధికారులు తగ్గించుకోవాలని వ్యాఖ్యలు చేసింది. >>2

## సిఎం చంద్రబాబుకు పటిష్ట భద్రత

**విజయవావ.మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపరేషన్ సిందూర్ తరువాత వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ప్రజలు, సంస్థల రక్షణ, వీఐపీల భద్రతపై ఉన్నతాధికారులు హైలెవల్ రివ్యూ చేశారు. ప్రస్తుత పరిస్థితులు,తీసుకోవాల్సిన చర్యలపై డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్రలడ్హాతో పాటు ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. ఇందు >>2

# లిక్కర్ స్కాం దర్యాప్తు ముమ్మరం

### వాస్తవాలు కూపీ లాగుతున్న ఇడి

### కేసులో 33మంది నిందితులు


**విజయవాడ,మే 9,ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అడుగుపెట్టడం సంచలనంగా మారిన నేపథ్యంలో ఆ సంస్థ దూకుడు పెంచింది,నిజాలు రాబట్టేందుకు పలు దిశలో కూపీలాగుతుంది.ఇప్పటికే ప్రాథమిక విచారణ జరిపిన ఈడీ అధికారులు మనీ లాండరింగ్ చట్టం(పీఎంఎల్‌ఏ) కింద అభియోగాలు మోపింది. తదనుగుణంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు(ఈసీఐఆర్) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసులో 33 మందిని నిందితులుగా చేర్చారు. వైకాపా ప్రభుత్వం పెద్దల తరపున మద్యం కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డితో పాటు వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి,ఆ పార్టీ నేత విజయసాయిరెడ్డి,జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సిఎంఓ కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధికారి ధనుంజయరెడ్డి,జగన్ ఓఎస్డీ కృష్ణమోహనరెడ్డి,భారతి సిమెంట్స్ పూర్తి కాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీతో పాటు ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్‌వీవై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వపు డైరెక్టర్ సజ్జల శ్రీధర్‌రెడ్డి,మద్యం ముడుపుల వసూళ్ళలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి,వీరి అనుచరులు బూనేటి చాణక్య,టి.కిరణ్‌కుమార్‌రెడ్డి,సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను నిందితులుగా ఈడీ చేర్చింది. వీరందరికీ నోటీసులిచ్చి విచారించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దేశ చరిత్ర లోనే ఇది అతి పెద్ద మద్యం కుంభకోణం కావడంతో పాటు సరఫరా కంపెనీలు,డిస్టలరీల నుండి వసూలు చేసిన దాదాపు రూ.3200 కోట్ల ముడుపులను కల్పిత, ఊహాజనిత కంపెనీల ద్వారా వివిధ దశల్లో రూటింగ్ చేసి అంతిమ లబ్దిదారుకు చేర్చినట్లు ప్రాథమికంగా ఈడి గుర్తించింది.మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తును ముమ్మరం చేసిన ఈడీ అధికారులు దీనికి సంబంధించిన సమగ్ర వివరాలివ్వాలని కోరుతూ రెండు రోజుల కిందట సిట్ అధిపతి ఎస్వీ రాజశేఖరబాబుకు లేఖ రాశారు. సీఐడీ తొలుత నమోదు చేసిన ఎఫ్ఐఆర్ సర్టిఫైడ్ ప్రతులు,ఈ కేసులో నిందితులు, అనుమానితులు, సంబంధమున్న ఇతర వ్యక్తులు, సంస్థల బ్యాంకు ఖాతాల వివరాలు,ఆస్థుల సమాచారం అందివ్వాలని లేఖలో కోరారు. ఇప్పటి వరకు అరెస్ట్ అయిన నిందితులు,వారి రిమాండు రిపోర్టులు,అభియోగ పత్రం దాఖలు చేసుంటే దాని ప్రతిని సమర్పించాలని అడిగారు. వాటితో పాటు ఈ కేసు దర్యాప్తులో ఉపయోగపడే అవసరమైన ఇతర పత్రాలు,సమాచారం ఉంటే అందివ్వాలని లేఖలో పేర్కొన్నారు. ఈడీ కోరిన వివరాల్ని సిట్ అధికారులు అందించినట్లు తెలిసింది. వాటి ఆధారంగా ఈడీ మనీ లాండరింగ్‌కు సంబంధించి లోతుగా వివరాలు ఆరా తీస్తుంది.బ్యాంకు ఖాతాలు,ఆస్థుల సమాచారాన్ని పరిశీలిస్తోంది. కుంభకోణానికి >>2

## భద్రత పెంచాలని కోరిన జగన్

### మాజీ సీఎం పిటిషన్ విచారణ వేసవి తరువాతకు వాయిదా

2లో

### గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో
# కర్నూలు, అనకాపల్లి టాప్



ఫలితాలు విడుదల చేసిన మంత్రి బాల వీరాంజనేయస్వామి

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకాలల ప్రవేశ పరీక్ష -2025 ఫలితాలు విడుదలయ్యాయి. శుక్రవారం ఉదయం మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయస్వామి ఈ ఫలితాలను విడుదల చేశారు. ఐదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కోసం సాంఘీక సంక్షేమ శాఖ ఈ ప్రవేశ పరీక్షలను నిర్వహించింది. ఐదవ తరగతి ప్రవేశ పరీక్షల ఫలితాల్లో కర్నూలు జిల్లా నుంచి ఇద్దరు మొదటి, మూడో ర్యాంకు సాధించగా అనకాపల్లికి చెందిన విద్యార్థి రెండవ ర్యాంక్ సాధించారు. 5వ తరగతి ప్రవేశ పరీక్షలో.మొదటి ర్యాంక్ కడవల సుమతి (కర్నూలు జిల్లా), రెండవ ర్యాంక్ వియ్యపు శరత్ (అనకాపల్లి జిల్లా), మూడవ ర్యాంక్ బోయా విద్యా (కర్నూలు జిల్లా) లభించాయి. ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షల్లో విశాఖ జిల్లాకు చెందిన విద్యార్థి మొదటి ర్యాంకు, కర్నూలు జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు రెండు, మూడు ర్యాంకులను సాధించారు. మొదటి ర్యాంక్ రఘుపతి గీతిక (విశాఖజిల్లా), రెండవ ర్యాంక్ ఈపూరు సుహృతి (కర్నూలు జిల్లా ), మూడవ ర్యాంక్ పింజరి హసీనా (కర్నూలుజిల్లా) లభించాయి. ఫలితాలు విడుదల సందర్భంగా మంత్రి డోలా వీరాంజనేయస్వామి మాట్లాడుతూ. గురుకుల పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. గురుకులాల్లో భవిష్యత్తులో సీట్లు పెంచాలని సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికాబద్ధంగా వెళ్తున్నారని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో చదివే విద్యారులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు కాస్మోటిక్ కిట్స్ కూడా అందిస్తున్నామని తెలిపారు. గురుకులాల్లో మెకానైజ్డ్ సిస్టం ఇంప్లిమెంట్ చేస్తున్నామన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా >>2

10-5pg2exHMNWJQE.qxd:10-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1





శుక్రవారం చాయాపురం సభకు హాజరైన ప్రజలు

# జూలై 10న 'హంద్రీ' నీరు విడుదల

>> ఇక్కడ ఇరిగేషన్ కోసమే రూ. 70వేల కోట్లు ఖర్చు చేశాం. ఒక్క రాయలసీమలోనే రూ. 12,441 కోట్లు ఖర్చు చేశాం అని సీఎం వెల్లడించారు. హంద్రినీవాలో రూ.4,200 కోట్లు ఖర్చు చేశాం. 10మీటర్ల నుంచి 16.5 మీటర్ల వెడల్పు చేశాం. 40 టీఎం సీ నీరు తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సీజన్ లోనే పనులు పూర్తి చేస్తాం. 23 నుంచి 34 ప్యాకేజీలు పనులు పూర్తయ్యాయి. గొల్లపల్లి, మడకశిర బ్రాంచ్ కెనాల్ పూర్తిచేశాం. చెర్లోపల్లి , జీడిపల్లి ప్రాజెక్టులు పూర్తిచేశాం. హంద్రీనీవా ప్రాజెక్టు కోసం 512 ఏజెన్సీ లు పనిచేస్తున్నాయి. మొత్తంగా 1040 మిషన్లు పనిచేస్తున్నాయి అని సీఎం తెలియజేశారు.మొన్నటి వరకూ పుట్టపర్తి చుట్టుపక్కల నీరు కనిపించేది కాదు. ఇప్పుడు ఎక్కడ చూసినా నీరు కనిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఒకప్పుడు ఇక్కడి జనం దిగాలుగా ఉండేవారు. ఇప్పడు హుషారుగా ఉన్నారు. నీరు అందడంతోనే మీలో ధైర్యం వచ్చింది. అందుకు హంద్రినీవానే కారణం అని తన ప్రసంగంలో సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. గత ఐదేళ్లలో డ్రిప్ , మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే అని సీఎం వెల్లడించారు. పోలవరంబనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ. 81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉంటే అదే దారి చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ నీరు తెస్తే నా జీవితం సార్ధకమవుతుంది అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.దేశాన్ని రక్షించే సమర్థ నాయకుడు మోదీదేశాన్ని రక్షించే శక్తి ప్రధాని మోదీకి ఉందని ఇటీవల అమరావతి సభలో నేను చెప్పాను. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ తో టెర్రరిస్టులను హతం చేసింది. పాకిస్తాన్ మనపై దాడులు చేస్తూ కవ్వింపు చర్యలకు దిగుతోంది. దేశ రక్షణలో భాగంగా మన తెలుగుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించింది. అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటాం. ఎందరో యువకులు రక్షణశాఖలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉండాలి. వారి పోరాటానికి మద్దతివ్వాలి. ప్రపంచంలో హింసకు తావులేదు. ప్రగతిలో పోటీ పడాలని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లి వందనం ఇస్తాం. రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. 63 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ఇందుకోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి ఇల్లు, మంచినీటి కుళాయి , మరుగుదొడ్లు, కరెంటు, దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. ఇప్పటికే 200కు పైగా అన్నాక్యాంటీన్లు ఏర్పాటు చేశాం. దీపం 2 పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారులకు రూ. 20 వేలు వేశాం. 16 వేలకు పైగా టీచరు పోస్టులు భర్తీ చేయబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. భద్రత విషయంలోనూ కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఆడబిడ్డల జోలికొస్తే నేరస్థుల పనిపడతాం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. త్వరలో హెల్త్ డిజిటల్ కార్డులు అందుబాటులోకి తెస్తాం. గుంతల రోడ్లు గత పాలకుల ఎలా పాలించారో చెప్పాయి. రాష్ట్రంలో కూటం ప్రభుత్వం వస్తానే రోడ్లలో గుంతలన్నీ పూడ్చామని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు,గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఏడిసిసి బ్యాంక్ అధ్యక్షులు ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి నేతలు ఆలం నర్స నాయుడు, శ్రీధర్ చౌదరి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## హంద్రీ నీవా కాలువ విస్తరణ పనులు పరిశీలించిన సీఎం చంద్రబాబు

**అనంతపురం, మే 9, ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లా పర్యటనలో కొద్దిసేపు అధికారులను గుండెల్లో రైలు పరిగెత్తించారు. ప్రజా ప్రతినిధులు కూడా లేకుండా హంద్రీ నీవా ఎస్.ఈ స్వరూప్ కుమార్‌ను పక్కన పెట్టుకొని కాలవ వెడల్ పనులను సీఎం పరిశీలించారు. ప్రత్యేకంగా వివరాలుతెలుసుకొని వర్షనీయంగా మారింది. సాంకేతిక నిపుణులతో డ్రోన్ సహాయంతో కూడా కాలవ విస్తరణ పనులు స్వయంగా తెలుసుకుని సీఎం వారితో మాట్లాడటం గమనించదగ్గ విషయం కొద్దిసేపు జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, తదితర ఎమ్మెల్యేలు కలిసి హంద్రీ నీవా విస్తరణ పనులను సమీక్షించారు. తనదైన శైలిలో సీఎం చంద్రబాబు కాలవ పనులను పరిశీలించడం ప్రత్యేకంగా చెప్పవచ్చు.

# కర్నూలు, అనకాపల్లి టాప్

>> విద్యను అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కెరీర్ కౌన్సెలింగ్‌లు ఇప్పించి భవిష్యత్తుకు పునాదులు వేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి డోలా వీరాంజ నేయస్వామి వెల్లడించారు. విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ పట్ల కూడా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాలు ఉ సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు.ప్రతి పాఠశాలలో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యవిద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కోసం ప్రతి వారం ఒక పీరియడ్ కేటాయించేలా చర్యలు ఉచిత నీట్ కోచింగ్ సెంటర్లు 10కి పెంచుతున్నాం. పేదింటి బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు అవ్వాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని వంద పాఠశాలల్లో రూ. 10 కోట్లతో అధునాతన కిచెన్ లను అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన భోజన వసతికి సెంట్రలైజేషన్ ఆఫ్ కిచెన్ కు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థికి రెండు జతల నైట్ డ్రెస్ లు అందిస్తున్నామన్నారు. అంతేకాకుండ రాష్ట్రంలో 3ఎక్సలెన్స్ సెంటర్లు ఉండగా వాటిని 10కి పెంచుతున్నామన్నారు. పదవ , ఇంటర్ లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎక్సలెన్స్ సెంటర్ల ద్వారా వారికి మరింత మెరుగైన, ఉత్తమమైన శిక్షణ అందించనున్నామన్నారు. సమావేశంలో సెక్రటరీ వి. ప్రసన్న వెంకటేష్, అడిషనల్ సెక్రటరీ కె. సునీల్ రాజ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎన్. సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్‌కు ఎమ్మార్వోగా డిమోషన్

>> హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు అమరావతి, విజయవాడ , తీహార్.. ఏ జైలుకు వెళ్లాలో డిప్యూటీ కలెక్టర్ నిర్ణయించుకోవాలని సూచించింది. ఉద్దేశపూర్వకంగా ఉత్తర్వులను పాటించ పోవడంతో డిప్యూటీ కలెక్టర్‌కు ఏపీ హైకోర్టు రెండు నెలల జైలుశిక్ష విధించింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేశారు డిప్యూటీ కలెక్టర్. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. 2013 డిసెంబర్ 11న గుంటూరులో ఒక ప్రాంతంలో ఆక్రమణలను తొలగించడంపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను డిప్యూటీ కలెక్టర్ ధిక్కరించారు. అప్పట్లో తహసీల్దార్‌గా ఉన్న సదరు అధికారి హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి 2014లో ఆక్రమణలు తొలగించారు. దీంతో ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సదరు తహసీల్దార్‌కు ఏపీ హైకోర్టు రెండు నెలల జైలు శిక్ష విధించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ డిప్యూటీ కలెక్టర్ సుప్రీంను ఆశ్రయించారు.దీనిపై గత విచారణ జరిపింది ధర్మాసనం. విచారణలో డిప్యూటీ కలెక్టర్‌పై తీవ్రస్థాయిలో జస్టిస్ బీఆర్ గవాయ్‌మండిపడ్డారు. న్యాయస్థానం తీర్పును గౌరవించాలని, అవంతా పంతో వ్యవహరించడం సరికాదని మండిపడింది.

# మురళీనాయక్ వీరమరణం

>> ద్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయి కడుపు కోత వర్ణాతీతమన్నారు. దేశం కోసం ప్రాణాల ర్పించిన మురళీ నాయక్‌ను సూర్య చంద్రులు ఉన్నంత వరకూ గుర్తించుకుంటామన్నారు. మురళీ ప్రాణ త్యాగం వృథా కానివ్వబోమని, శత్రువును చిత్తుగా ఓడించి తీరుతామని తెలిపారు. పాకిస్తాన్ జరుగు తున్న ధర్మయుద్ధంలో కేంద్ర ప్రభుత్వానికి, సైనికులకు రాజకీయాలకతీతంటా అండగా ఉండాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.వీర జవాన్ తల్లిదండ్రులు విషాదంలో ఉన్నా తమ బిడ్డ దేశం కోసం ప్రాణాలు అర్పించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తాను కూడా సొంతంగా రూ.5 లక్షలు చెక్కు ను అందజేసినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ నాయక్ ధైర్య సాహసాలు భవిష్యత్తు తరాలకు తెలియాలనే లక్ష్యంతో గోరంట్ల మండలం ప్రధాన సర్కిల్ లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను సీఎం చంద్రబాబునాయుడు ఫోన్ లో పరామర్శించినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తోందని, అన్ని విధాలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చినట్లు వెల్లడించారు. మురళీ నాయక్ మృతదేహం శనివారం బెంగుళూరు నుంచి స్వగ్రామానికి వస్తుందని, ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు మురళీనాయక్ చిత్ర పటానికి మంత్రి సవిత నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్, టిడిపి మండల సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్, నాగేనాయక్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, పచ్చ అశోక్, చింత భాస్కర్ రెడ్డి, చింత రామచంద్రారెడ్డి, జయరాం, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, పసుపులేటి శ్రీనివాసులు, షణ్ముఖ, లక్ష్మీరామ్ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, జనసేన నేత గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన ఎల్వోసీ

>> భద్రతా బలగాలు కూడా అందుకు ధీటుగా తిప్పికొడుతున్నాయి. అమెరికానుంచి కొనుగోలుచేసిన ఎఫ్16 యుద్ధవిమానాలను భారత్ తాను రష్యానుంచి కొనుగోలుచేసిన ఎస్400 వ్యవస్థతో కూల్చి వేయడంతో పాక్ వెన్నులో వణుకుపుడుతోంది. ఇప్పటికే ఇస్లామాబాద్‌ను టార్గెట్‌చేసి దాడులు చేయడంతో పాక్ ప్రధాని షెహబాజ్‌షరీఫ్‌సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అలాగే కరాచి పోర్టుపైనా ఐఎన్ఎస్ విక్రాంత్ సాయంతో భారత్ దాడులుచేసింది. లాహోర్‌పైనా మనవద్ద ఉన్న హార్పర్ డ్రోన్లతో ఎడతెరిం లేకుండా దాడులుచేయడంతో పాక్‌సేనలు తోకముడిచాయి. ఇక శుక్రవారంచూస్తే రాజస్థాన్‌లోని జైలస్మేర్, పోఖ్రాన్‌ప్రాంతాలతోపాటు పంజాబ్‌లోని పఠాన్‌కోట్, యూరి, ఫిరోజ్‌పూర్‌ప్రాంతాలు పాక్ లక్ష్యంగా చేసుకుంది. అలాగే హర్యానాలోని పంచకుల, అంబాలా ప్రాంతాలపైకి కూడా పాక్‌డ్రోన్లు దూసుకురావడంతో భారత్ దళాలు వెంటనే అప్రమత్తం అయి బ్లాక్‌ఔట్ ప్రకటించి తమ కార్యాచరణను ఉధృతం చేసాయి.ఎక్కడికక్కడే పాక్ డ్రోన్లను కూల్చివేసారు.ప్రత్యేకించి జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి, పూంచ్, కుప్వారా, నౌషేరా,నౌగామ్,సాంబాసెక్టార్లలో పాక్ డ్రోన్లుముంచుకురావడంతో సరిహద్దు భద్రతా దళాలు వెంటనే అప్రమత్తం అయ్యాయి.సాంబా సెక్టార్‌మీదుగా చొరబడేందుకు ప్రయత్నించిన ఏడుగురిని మన భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పాకిస్థాన్‌తో సరిహద్దును పంచుకుంటున్న నాలుగు రాష్ట్రాల్లో భద్రతా చర్యలను పెంచేసారు. రాజస్థాన్, జమ్ముకాశ్మీర్, పంజాబ్, గుజరాత్ లలో మరింతగా భద్రతను కట్టుదిట్టంచేసారు. పగటివేళల్లోనే సైరన్లు మారుమోగడంతోప్రజలంతా ఇళ్లనుంచి బయటికి రాలేదు. రాత్రి కావడంతోనే ఈ సరిహద్దుల్లో మొత్తం విద్యుత్‌సరఫరాను నిలిపివేసి బ్లాకౌట్‌ప్రకటించడంతో భద్రతా బలగాలు ప్రతిదాడులను ముమ్మరంచేసాయి. ఫిరోజ్‌పూర్‌లోని జనావాసాలపై పాకిస్థాన్‌డ్రోన్ దాడులుచేయడంతో క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. ఇక దేశవ్యాప్తంగా కీలక విమానాశ్రయాలన్నింటినీ మూసివేసారు. అలాగే అంతర్జాతీయ సంస్థలు, శ్రీహరికోట ఇస్రో వంటి అంతరిక్ష పరిశోధనా సంస్థలవద్ద భద్రతను మరింతగా పెంచారు. హోంశాఖ ఇప్పటికే సిఐఆర్ఎఫ్ సంస్థలను భద్రతాపరంగా ఎలాంటి రాజీ పడవద్దని హెచ్చరించడంతో ఈ సంస్థలవద్ద భద్రతను మరింత కట్టుదిట్టంచేసారు. దేశంలోని సరిహద్దు ఉన్న నాలుగు రాష్ట్రాల్లో మొత్తం 28కిపైగా ఎయిర్‌పోర్టులుమూసివేసారు. ఢిల్లీలో కూడా విమానసర్వీసులు నిలిపివేసారు. మొత్తం 130 విమానసర్వీసులను రద్దుచేసారు. దాడులు ముమ్మరం అవుతున్నందున వైద్యరంగంలో విశిష్టసేవలు వినియోగించుకు నేందుకు కేంద్ర ఆరోగ్యమంత్రి జెపినడ్డా తన మంత్రిత్వశాఖ పరిధిలో ఎయిమ్స్ వైద్యులు, సిబ్బంది ఉద్యోగులకు సెలవులు రద్దుచేసారు. ఆరోగ్యకారణాలపై మినహా ఎలాంటి సెలవులు ఇవ్వకూడదన్న ఆదేశాలు జారీ అయ్యాయి. ఇప్పటికే సెలవుల్లో ఉన్నవారిని వెంటనే విధుల్లో చేరాలని ఆదేశిం చారు. ఈనెల 15వ తేదీ వరకూ సరిహద్దు రాష్ట్రాల్లోని ఎయిర్‌పోర్టులన్నింటినీ మూసివేస్తున్నట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖప్రకటించింది. ఉత్తర, పశ్చిమ భారత్‌లోని ఎయిర్‌పోర్టులు కేంద్రఉత్తర్వులు వెలువడేంతవరకూ మూతపడ్డాయి. భారత్‌పాక్ దాడులనేపథ్యంలో అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలు జారీచేసింది. సివిల్ డిఫెన్స్ చట్టంలోని 11వ నిబంధనను ఉపయోగించాలని కోరింది. ఈ నిబంధనప్రకారం సైరన్‌వంటివి కొనుగోలు చేసుకోవచ్చు. అవసరం అనుకుంటే అత్యవసర అధికారాలు వినియో గించుకోవాలని సూచించింది. ఇదిలా ఉంటే పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్‌బైజాన్‌లకు ప్రయాణసేవలను నిలిపివేసినట్లు ట్రావెల్ సంస్థలు వెల్లడించాయి. తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ ఈసేవలు నిలిపివేత అమలులో ఉంటుందని వెల్లడించాయి. తాజాగా గుజరాత్ తీరప్రాంతంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోకూడా డ్రోన్లు, బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించారు. వేడుకల్లోకూడా ఈనిషేధం అమలవుతుందని, ఈనెల 15వరకూ అందరూ పాటించా లని గుజరాత్ సీఎం భూపేంద్రపటేల్ తెలిపారు. దేశరాజ ధాని ఢిల్లీలో శుక్రవారం సైరన్లుమారుమోగాయి. ఒక్కోసైరన్ ఐదుకిలోమీటర్ల పరిధివరకూ వినిపిస్తున్నది. పలుప్రాంతాల్లో ఇప్పటికే అత్యవసర సైరన్ టెస్టింగ్ పూర్తిచేసిన అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీచేసారు. **ప్రధానిమోడీ సమీక్ష:** కాగా రెండురోజులుగా జరుగుతున్నదాడులపై ప్రధానిమోడీ అధ్యక్షతన అత్యవసర సమావేశంజరిగింది. శుక్రవారం ప్రధాని నివాసంలోజరిగిన భేటీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్, త్రివిధ దళాల అధిపతులు, జాతీయభద్రతా సలహా దారు అజిత్‌ధోబాల్‌లు పాల్గొన్నారు. దాడుల్లో భారత్ విజయవంతం కావడంపై ప్రధాని సంతృప్తి వ్యక్తంచేసారు. మరోపక్క రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ త్రివిధ దళాలు అధిప తులు,సిడిఎస్‌లతో భేటీఅయి ప్రస్తుతపరిస్థితి, భవిష్యత్ వ్యూహాలను సమీక్షించారు. ఇప్పటికే స్వతంత్ర నిర్ణయాలు తీసుకునేందుకు త్రివిధదళాలకు అనుమతినిచ్చారు. మరోపక్క కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధ్యక్షతన కూడా కీలక సమావేశంజరిగింది.ఈ సమావేశంతర్వాత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాం తాల్లో తీసు కోవాల్సిన జాగ్రత్తలు సూచిస్తూ నోటిఫికేషన్ జారీచేసారు.అత్యవసరంగా సైరన్లు కొనుగోలుచేయాలని ఆదేశించారు.

# ఐపిఎల్ వారం వాయిదా

>> పేర్కొంది. ఐపిఎల్ 2025 న్యూ షెడ్యూల్, వేదికలపై పరిస్థితుల ఆధారంగా సమాచారం అందిస్తామని తెలిపింది. ఐపిఎల్ భాగస్వామ్యులు, ఫ్రాంఛైజీలతో చర్చించిన తర్వాతే ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సెల్ ఈ నిర్ణయం తీసుకుంది. క్లిష్ట పరిస్థితుల్లో బిసిసిఐ దేశం కోసం కచ్చితంగా నిలబడుతుంది. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న సైనికుల ధైర్యానికి, సేవకి బిసిసిఐ సెల్యూట్ చేస్తోంది. క్రికెట్‌ని దేశం మొత్తం ఆదరిస్తున్నప్పటికీ.. దేశం తర్వాతే మాకు ఏదైనా. దేశ భద్రతే మాకు చాలా ముఖ్యం. దేశానికి ఏది కావాలో అది చేయడానికి మేము ముందుంటాం అని బిసిసిఐ ప్రెస్‌నోట్‌లో పేర్కొంది. మార్చి 22న ప్రారంభమైన ఐపిఎల్ 2025 మే 25 వరకు కొనసాగాల్సి ఉంది. కానీ భారత్‌పాక్ ఉద్రిక్తతల దృష్ట్యా ప్లే ఆఫ్స్ కు ముందే ఈ సీజన్ వాయిదా పడింది. వారం రోజులు అని బిసిసిఐ చెబుతున్నప్పటికీ.. అప్పటి పరిస్థితులను బట్టి ఐపిఎల్ నిర్వహించే దానిపై స్పష్టత వస్తుంది. యుద్ధ మేఘాలు ఇలానే ఉంటే ఐపిఎల్ 2025 మరింత వాయిదా పడే అవకాశాలు కూడా ఉన్నాయి. క్రికెట్ విశ్లేషకుల ప్రకారం ఇంగ్లండ్ఇండియా టెస్టు సిరీస్ తర్వాత తిరిగి ఐపిఎల్ 2025 కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## కేంద్రమంత్రి రామ్మోహననాయుడికి వై-ప్లస్ భద్రత

**విజయవాడ,మే 9,ప్రభాతవార్త ప్రతినిధి:**కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడికి భద్రత పెంచారు. ఆయనకు ప్రస్తుతం వైకేటగిరి భద్రత ఉండగా దాన్ని ఇప్పుడు వై-ప్లస్ కేటగిరీకి మార్చారు. దాంతో రాష్ట్ర పోలీసుల తరపున ఇద్దరు గన్‌మెన్‌లతోపాటు మరో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ అధి కారులు కలిపి మొత్తంగా ఆయన వెంట నలుగురు సిబ్బంది భద్రతగా ఉండనున్నారు. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం నియమించిన చీఫ్ సెక్యూరిటీ అధికారి,సీఆర్‌పిఎఫ్ కమాండో విధుల్లో చేరారు.

# భద్రత పెంచాలని కోరిన జగన్

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతపై ఏపీ హైకోర్టును ఆశ్రయించిన జగన్‌కు శుక్రవారం హైకోర్టు విచారణలో నిరాశే ఎదురయింది. తనకు ప్రాణహాని ఉందని పిటీషన్‌లో పేర్కొన్న మాజీ సీఎం ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణ వేసవి తర్వాతకు వాయిదా చేసింది. తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించాలని, ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ ఆయన గురువారం ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం.తదుపరి విచారణను వేసవి తర్వాతకు వాయిదా వేసింది. పార్టీ ఎంపీలు,సీనియర్ నేతలు తన భద్రత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పలు దఫాలు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు.

# తిరుమల,తిరుపతిలో హై అలర్ట్

>> కె.విజయశేఖర్ నేతృత్వంలో సిఐలు, ఎస్ఐలు, ఆక్టోపస్ బలగాలు, విజిలెన్స్ సిబ్బంది భారీసంఖ్యలో బృందాలుగా విడిపోయి బాంబుడిస్పోజల్ టీమ్స్, పోలీసు జాగిలాలు, ప్రత్యేక పోలీసు బృందాలు తనిఖీలు చేస్తున్నారు. తిరుమల అంతటా ఏకకాలంలో వందలసంఖ్యలో భద్రతా బలగాలు వేలాదిమంది యాత్రికుల కదలికలపై, లగేజీలపై డేగకన్నేసి తనిఖీలు కొనసాగిస్తున్నారు. యాత్రికులు కూడా పోలీసులకు సహకరించాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అనుమానాస్పద వస్తువులు ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరుతున్నారు.



శ్రీహరికోట వద్ద భద్రత సిబ్బంది

# ఇస్రో కేంద్రాల వద్ద హై అలర్ట్

**శ్రీహరికోట (తడ), మే 9 ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్ ఒకవైపు కొనసాగుతుంటే మరోవైపు భారత్ ఇస్రో కేంద్రాల వద్ద హై అలర్ట్ ప్రకటించింది. పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలోని అన్ని ముఖ్యమైన ఇస్రో కేంద్రాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరుతో పాటు అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట, తిరువనంతపురం, అహ్మదాబాద్ తదితర కేంద్రాల్లో భద్రతదళ సంఖ్యను పెంచారు. ప్రతి కేంద్రంలో ముఖ్యమైన ప్రాంతాల్లో స్కానింగ్, వాహన తనిఖీలు మరింత కట్టుదిట్టం చేశారు. దేశ భద్రతను కాపాడేందుకు కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా ఇస్రో కేంద్రాల వద్ద హై అలర్ట్ ప్రకటించడంతో అక్కడ పనిచేసే ఉద్యో గులు, శాస్త్రవేత్తలు సైతం అప్రమత్తంగా ఉంటున్నారు.

## ఢిల్లీలో ఏపి భవన్ స్పెషల్ కమిషనర్‌గా అర్జా శ్రీకాంత్

**విజయవాడ మే 9 ప్రభాతవార్త ప్రతినిధి:** డా.అర్జా శ్రీకాంత్ ను కూటమి ప్రభుత్వం ఢిల్లీ ఆంధ్రప్రదేశ్‌కు భవన్‌కు స్పెషల్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధి శాఖ సీఐవోగా అర్జా శ్రీకాంత్ గతంలో వ్యవహరించారు. ఆయనకు ఈ పదవిలో రెండేళ్లుకొనసాగుతారు. ఇక నుంచి ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ భవన్‌కు వచ్చే పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, ఇతర అధికారులకు సంబంధించిన వ్యవహారాలు ఆయన చూసుకుంటారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే వివిధ స్కీమ్స్‌ను పర్యవేక్షించి సకాలంలో రాష్ట్రానికి అందేలా చూసే బాధ్యతను అర్జాకు అప్పగించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనకు సంబం ధించి వ్యవహారాలు కూడా చూసుకుంటారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్మెంట్ విభాగం ద్వారా ఎందరో నిరుద్యోగలకు శిక్షణ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాల బాట పట్టించి మంచి గుర్తింపు పొందారు. అంతకు ముందు సాంస్కృతిక శాఖ ద్వారా కళాకారులకు ప్రోత్సహించి దేశ విదేశాల్లో తెలుగు సాంస్కృతిక పరిమళాలు వెదజల్లారు. తన సొంత ఊరును దత్తత తీసుకుని అద్భుతంగా అభివృద్ధి చేశారు. ముఖ్యంగా వెనకబడిన యానాదులు, ఎరుకల వారి అభివృద్ధికి విశేష కృషి చేశారు. లాక్ డౌన్ సమయంలో కోవిడ్ నోడల్ అధికారిగా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రత్యేకంగా అర్జా శ్రీకాంత్‌ను నియమించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వేలాది వలస కార్మికులను వారి సొం తూళ్లకు పంపించడంలో విశేష కృషి చేసి అభినందనలు అందుకున్నారు.

## ఢిల్లీ ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్, పాకిస్తాన్‌లమధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ లోని ఏపీ భవన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. పాకిస్తాన్‌తో సరిహద్దు గల రాష్ట్రాలలో ఉన్న లేదా ఆ రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని సీఎం వెల్లడిం చారు. జమ్మూ కాశ్మీర్, లడక్, పంజాబ్, రాజ స్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో ఉన్న లేదా రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రులు సమాచారం, సహాయం కొరకు నిరంతరం (24గంటలు)పనిచేసే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చునని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. కంట్రోల్ రూ మ్‌సంప్రదించాల్సిన వివరాలు ఇలా ఉన్నాయి. **01123387089, 9871999430, 9871999053,** అదనపు సమాచారం లేదా సహాయం కొరకు ఎం.వి.ఎస్. రామారావు, డిప్యూటీ కమిషనర్ **98719 90081**, వి. సురేష్‌బాబు లైజన్ ఆఫీసర్ **9818395787.** ఈ నెంబర్లు నుంచి రోజంతా ఎప్పుడు ఫోన్ చేసిన తగిన సహకారం,సహాయత లభిస్తాయి.

# లిక్కర్ స్కాం దర్యాప్తు ముమ్మరం

>> పాల్పడ్డ ముఠా,అత్యధికంగా ఆర్డర్లు కట్టబెట్టిన మద్యం డిస్టలరీలు,సరఫరా కంపెనీల నుండి ముడుపులు తీసుకోవడమే కాకుండా కొన్ని డిస్టలరీలను గుప్పిట్లో పెట్టుకొని,వాటికి రూ.,వేల కోట్లను ఏపీఎస్‌బీసీఎల్ ద్వారా చెల్లించింది. ఆ తర్వాత ఆ డిస్టలరీల నుండి కల్పిత కంపెనీలు,అసలు ఉనికిలోనే లేని సంస్థల ఖాతాల్లోకి బారీగా డబ్బు జమచేసింది. దీని వెనుక భారీగా మనీ లాండరింగ్ జరిగింది.ఈ నిధుల రూటింగ్‌ను ఎలా చేశారు? కల్పిత సంస్థల ఖాతాల నుండి సొత్తు ఎన్ని అంచెల్లో చివరికి ఎక్కడికి చేరింది? ఎవరికి చేరిందనే దానిపై దానిపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. అంతిమ లబ్దిదారును తేల్చనుంది. ప్రధానంగా ముడుపుల సొమ్మును హైదరాబాద్, బెంగుళూరుల్లో స్థిరాస్థి రంగంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు భారీగా బంగారం రూపం లోకి మార్చినట్లు సిట్ దర్యాప్తులో గుర్తించింది. ఈ నేపథ్యంలో ఎక్కడి నుండి ఏ స్థాయిలో ముడుపులు వచ్చాయి. వాటిని ఏయే మార్గాల ద్వారా రూటింగ్ చేసి, స్థిరాస్థి సంస్థల ఖాతాల్లోకి మళ్లించారు?అనే దానిపై ఈడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది.కొల్లగొట్టిన సొత్తును నేరుగా కాకుండా వివిధ దశల్లో,అనేక అం చెల్లో(మల్టీ లేయర్) అంతిమ లబ్ధిదారుకు చేర వేసేందుకు ఈ ముఠా డొల్ల కంపెనీలు, అస్మ దీయ సంస్థలను ముం దుపెట్టి కథ నడిపిం చింది.ఒల్విక్ మల్టీవెంచర్ ప్రైవేటు లిమిటెడ్, క్రిపాటి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేటు లిమిటెడ్,నైస్న మల్టీవెంచర్స్ ప్రైవేటు లిమిటెడ్,ట్రిఫెర్ ఎం టర్‌ప్రైజెస్ ప్రైవేటు లిమిటెడ్, విక్సో ఎంటర్ ప్రైజెస్, డీ కార్ట్ లాజిస్టిక్స్ ప్రైవేటు లిమిటెడ్, బాలాజీ ట్రేడింగ్,రుచిత జ్యుయలర్స్,మలీష్కా గోల్డ్ అండ్ జ్యూయలరీ,సన్ హాక్ ల్యాబ్స్, ఈషాన్వీ ఇన్‌ఫ్రా తదితర అనేక సంస్థలను అడ్డం పెట్టుకున్నట్లు సిట్ ఇప్పటికే తేల్చింది. ఈ నేపథ్యంలో ఆయా ఖాతాలన్నింటిపైనా ఈడీ దృష్టి పెట్టనున్నది,

# సిఎం చంద్రబాబుకు పటిష్ట భద్రత

>>లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సెక్యూరిటీ విషయంలో పటిష్ట చర్యలకు డీజీపీ ఆదేశించారు. మరింత పటిష్టంగా సీఎం చంద్ర బాబు భద్రతా చర్యలు ఉండాలని ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ అధికారులకు డీజీపీ తెలిపారు.సెక్యురిటీ ప్రొటోకాల్స్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఎక్కడా రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. జన సమూహంలోకి ముఖ్యమంత్రి వెళుతున్న సమ యంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. భద్రతా చర్యల విష యాన్ని ఉన్నతాధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. సామాన్య ప్రజలు, కార్య కర్తలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన మేర భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 10-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
త్రయోదశి సా.5.30
చిత్త రా.3.15
వర్జ్యం ఉ.9.33-11.21
దు.తె.5.39-ఉ.7.18
శుభసమయం :ఉ.7.50-8.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** నూతన పరిచయాలు పెరుగు తాయి. ఆత్మీయుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :**ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

**మిథునం:**వ్యాపారాలు లాభసాటిగా సాగు తాయి.ఉద్యోగాలలో ఉత్సాహ వంతంగా ఉ ంటుంది. వస్తు, వస్త్రాల లాభాలు.

**కర్కాటకం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కన్య :**వ్యాపారాలలో ఒడిదుడుకులు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగాలలో ఒత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** పాతబాకీలు వసూలవుతాయి. పనులలో విజయం సాధిస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు మరింత విస్తరిస్తారు. వస్తులాభం.

**ధనుస్సు:**ఉద్యోగాలలో చికాకులు తొలుగుతాయి. సంతానం నాకు నూతన ఉద్యోగ, విద్యావకాశాలు పొందుతారు.

**మకరం:**ఆత్మీయులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుండండి. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి, వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** ఉద్యోగాలలో గందరగోళం తొలుగుతుంది. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## తెలుగు జవాను మురళీ నాయక్ వీర మరణాన్ని జాతి మరచిపోదు

**- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్**

**విజయవాడ.మే9.ప్రభాతవార్తప్రతినిధి:** ఆపరేషన్ సిందూర్ లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ గారి త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.ఆ మేరకు డి.సీఎంవో కార్యాలయం నుంచి ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు.జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన భారత జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారు. ఈ వీరుడి తల్లితండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక్‌లకు ఇతర కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వ అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుందన్నారు. నాయక్ కుటుంబాన్ని తప్పని సరిగా తాను కలుసుకుంటానన్నారు. యుద్దంలో అయిదుగురు శత్రుమూకలను మట్టుపెట్టిన మురళీనాయక్ నేటి తరానికి ఆదర్శనీయం., స్ఫూర్తిదాయకం కావాలన్నారు.

# చిరుధాన్యాలు ఆరోగ్యకరం

- ముగిసిన శిక్షణా కార్యక్రమం
-హాజరైన 9 జిల్లాల మిల్లెట్స్ ఉత్పత్తుల రైతులు



చిరుధాన్యాల స్టాల్స్‌ను పరిశీలిస్తున్న డిఆర్‌డిఏ పిడి

**.తొట్టంబేడు, మే 9 ప్రభాతవార్త** చిరుధాన్యాలు అంటే తెలుగులో మిల్లెట్స్ అని పేర్కొనవచ్చును ఇవి భారతదేశంలోని అనేక ప్రాంతాల్లోముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాలో ప్రధాన ఆహారంగా ఉన్న చిన్న పోషకమై ధాన్యాల సమూహాన్ని సూచిస్తుంది ఈ చిరుధాన్యాలు వాటి ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధిచెందాయి. మరియు బియ్యానికి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా ప్రజాధరణ పొందుతున్నాయి. వీటికి సంబంధించి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని విస్తరణ శిక్షణ కేంద్రం(ఈటిసి)లో 9 జిల్లాలైన కడప, కర్నూలు, చిత్తూరు, అన్నమయ్య, సత్యసాయి, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన చిరుధాన్యాల ఉత్పత్తి దారులు రైతులు, ప్రాసెసర్లు, సెర్ప్ అధికారులు హాజరయ్యారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం నాటితో ముగిసింది. కార్యక్రమానికి డిఆర్‌డిఏ పిడి టిఎన్.శోభన్‌బాబు అధ్యక్షత వహించారు. చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, జొన్నలు, జొన్న ఖారీ, కొర్రలు, ఉడలు, అరికెలు, సామెల్లో పోషక విలువలకు ప్రసిద్ధిచెందిన మిల్లెట్స్ అని అన్నారు. ఈసందర్భంగా డిఆర్‌డిఏ పిడి టిఎన్.శోభన్‌బాబు మాట్లాడుతూ నేటి ప్రపంచంలో పాలిషింగ్ బియ్యం, ఇతర కల్తీ పదార్థాలు తీసుకోవడం వల్ల ప్రజలు పలురకాల ఇబ్బందులు ఎదుర్కొ వడంతో పాటు వ్యాధులకు గురవుతున్నా రనానరు. చిరుధాన్యాలతో ఆరోగ్య ప్రయోజనాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. చిరుధాన్యాలు ఫైబర్, ప్రొటీన్, ఐరన్, కాల్షియం, మరియు ఇతర ముఖ్యమైన ఖనిజాలు వంటి పోషకాలతో నిండి ఉంటాయన్నారు. ఇవి జీర్ణక్రియకు ఎంతో సహాయపడి మలబద్దకాన్ని నివారిస్తుందన్నారు. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుందన్నారు. ఇది మధుమేహం ఉన్న వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా చిరుధాన్యాలలో కేలరీలు తక్కువగా మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. ఇది కడుపు నిండిన భావనను పెంపొందించడానికి మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుందన్నారు. చిరుధాన్యాలు ముఖ్యంగా రాగులు, బలమైన ఎముకలకు అవసరమైన కాల్షియం యొక్క మంచి మూలం అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన శిక్షణ తరగతుల్లో 9 జిల్లాలకు చెందిన సుమారు 90 మంది శిక్షణా కార్యక్రమానికి హాజరవగా 40రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలను రుచి చూపించారు. అంతేకాకుండా పాత్రికేయులకు కూడా అందించి రుచిచూశారు.

జి-20 సదస్సుకు హాజరైన వారికి చిరుధాన్యాల రుచికర ఆహారంః-

ఇటీవల హైదరాబాదులో జరిగిన జి-20 సదస్సుకు హాజరైన ప్రతినిధులకు మిల్లెట్స్ బ్యాంకు సీఈఓ విశాల్‌రెడ్డి, అంతర్జాతీయ న్యూట్రిషన్ స్పెషలిస్టు హిమాంసులు హాజరై వారికి చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారపదార్థాలను తయారు చేసి అందరి మన్ననలు పొందారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వీటిని తయారు చేయడంతో ఎక్కువ ఆదాయం పొందవచ్చున్నారు. ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చిరుధాన్యాల ఉత్పత్తులను ఎంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి శోభన్‌బాబు, ఈటిసి ప్రిన్సిపల్ నాగపద్మజ, అడిషనల్ డైరెక్టర్ సరళ, ప్రాజెక్టు మేనేజర్ బి.శ్రీనివాస్, జెపిఈ.మూర్తి, డిపిఎం లవ్లీహుడ్, టి.ధనంజయరెడ్డి మరియు వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన మహిళలు హాజరయ్యారు.

# సిబిఐ విచారణకు హాజరైన సజ్జల, అవినాశ్

## టిడిపి కార్యాలయంపై దాడి కేసు



మీడియాతో మాట్లాడుతున్న వైకాంగ్రెస్‌పార్టీ నేత సజ్జల

**విజయవాడ,మే 9,ప్రభాతవార్త ప్రతినిధి:**వైకాంగ్రెస్ పార్టీ నేతసజ్జల రామకృష్ణారెడ్డి సిఐడీ విచారణకు హాజరయ్యారు.వైకాపా ప్రభుత్వ హయాంలో మంగళగిరి టిడిపి కార్యాలయంపై జరిగిన దాడికి సంబంధించి ఆయనపై కేసు నమోదైంది.ఈ క్రమంలో గుంటూరు సిఐడీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. సజ్జలతో పాటు దేవినేని అవినాష్ విచారణకు వచ్చారు. సిఐడీ కార్యాలయం వద్దకు మాజీ మంత్రులు అంబటి రాంబాబు,విడదల రజని,ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డి వచ్చారు. కోర్టు రోడ్డు వద్దే సజ్జల వాహనాన్ని పోలీసులు నిలిపివేశారు. దీంతో అక్కడి నుండి సిఐడి కార్యాలయానికి ఆయన నడుచుకుంటూ వచ్చారు. విచారణ నేపథ్యంలో అక్కడ పోలీసులు మొహరించారు.విచారణ అనంతరం రాష్ట్రంలో కూటమి సర్కార్ పథకం ప్రకారం వ్యవస్థీకృత టెర్రరిజాన్ని సృష్టిస్తోందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త, పీఏసీ కన్వీనర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. అసమర్థ పాలనతో ఎన్నికల హామీలను అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్ళించేందుకు ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో తప్పుడు కేసులు పెట్టి వైయస్ఆర్‌సీపీని భయపెట్టాలనుకోవడం చంద్రబాబు అవివేకమని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే...టీడీపీ కార్యాలయంపై దాడి కేసు ఆరోపణలపై పోలీసుల దర్యాప్తునకు సహకరించాలనే ఉద్దేశంతో బాధ్యతగల పౌరుడిగా సీఐడీ కార్యాలయానికి రావడం జరిగింది. దాడి జరిగిన సమయంలో నేను ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్నాను. ఈ విషయం గతంలో విచారణకు హాజరైనప్పుడే చెప్పడం జరిగింది. ఈరోజు కూడా విచారణ సందర్భంగా నన్ను అడిగినప్పుడు మళ్లీ ఇదే విషయం చెప్పాను. దానికి సంబంధించిన ఆధారాలు గతంలోనే పోలీసులకు కూడా అందజేయడం జరిగింది. మీ సూచనల ప్రకారమే జరిగిందా అని అడినప్పుడు.. కోట్ల మంది ప్రజాభిమానం ఉన్న జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ నాయకుడు పట్టాభిలాగా ఆయనను అసభ్యంగా దూషించడంపై చాలా ఆవేదన కలిగింది. ఆక్రోశం వచ్చింది. అంత అసభ్యకరంగా చెప్పలేని రీతిలో మాట్లాడినప్పుడు దీనికోసమా రాజకీయాల్లో ఉన్నాం అనే బాధ కలిగింది.దాడులకు ప్రతిదాడులే పరిష్కారం అని మాత్రం ఎప్పటికీ మేం అనుకోలేదు.

# కౌలు రైతుల సంక్షేమానికి కొత్త చట్టం చేయాలి

## సిఎంకు సిపిఐ నేతల విజ్ఞప్తి



సిఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నేతలు

**అమరావతి, మే9.,:** రాష్ట్రంలో కౌలు రైతుల సంక్షేమం కోసం సమగ్రమైన నూతన కౌలుచట్టాన్ని తీసుకురావాలని సీపీఐ నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబును సచివాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఆ పార్టీ నేతలు జల్లి విల్సన్, ముప్పాళ్ల నాగేశ్వరరావు కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీఎంఎల్‌ఏ రామకృష్ణ నేడు మీడియాకు వివరించారు.రాష్ట్రంలో అకాల వర్షాలకు తడిసి రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధర ప్రకారమే కొనుగోలు చేయాలని, వర్షాలకు దెబ్బతిన్న ఉద్యాన పంటలకు అందించే పరిహారాన్ని పెంచాలని సీఎం చంద్రబాబును సీపీఐ నాయకులుకోరారు. ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టే అన్నదాత పథకాన్ని సొంతభూమి లేని కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు సేవలందిస్తున్న ఆర్డీటీకి విదేశాల నుంచి వచ్చే నిధుల వినియోగానికి సంబంధించిన ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్‌ను కేంద్రం నిలిపేసిందని, దీని పునరుద్ధరణకు చొరవ తీసుకోవాలని కోరారు. సీపీఐ నేతలు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

## అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణను ఫోన్లో పరామర్శించిన సిఎం చంద్రబాబు



అంబికా లక్ష్మీనారాయణ( ఫైల్ ఫోటో)

**అనంతపురం, మే 9, (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఫోన్ లో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ని పరామర్శించి ధైర్యంగా వుండాలని,గాయపడిన మీ బావ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తీసుకు వెళ్ళాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు ప్రభుత్వమే చేస్తుందని సీఎం తెలియజేసినట్లు ఎంపీ ప్రత్యేకంగా మీడియా కు తెలియజేశారు. రేపు ఉదయం రెండు చార్టెడ్ ఫ్లైట్స్ డెహ్రాడూన్ కు పంపుతామని ఒక దాంట్లో బాడీ ని,మరొకదాంట్లో పేషంట్ ని తీసుకొని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కి రావాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచిన రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకు సర్వదా రుణ పడి ఉంటామని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ ఇతర కుటుంబ సభ్యులు తెలియజేశారు.. ఇటీవల పర్యాటక ప్రాంతాలు చూసేందుకు వెళ్లిన సందర్భంగా డెహ్రాడూన్ లో హెలికాప్టర్ కూలిన సంఘటనలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సోదరి చనిపోగా ఆయన బావ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.. ఈ సంఘటనపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఫోన్లో ఎంపీ తో మాట్లాడడం గమనించదగ్గ విషయం..

### తెలుగు జవాన్ మురళీనాయక్ త్యాగం మరువలేనిది :హోంమంత్రి వంగలపూడి

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన తెలుగు జవాన్ మురళీనాయక్ త్యాగం మరువలేనిదిఅని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ప్రాణం కన్నా దేశమే గొప్పదన్న ధీరత్వంతో వీరోచితంగా పోరాడిన నాయక్ త్యాగం మరువవలేనిదన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాడకు చెందిన జవాన్ మురళీనాయక్ యుద్ధభూమిలో మరణించారన్న వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని హోంమంత్రి అన్నారు.జవాన్ మురళీ నాయక్ మృతికి ప్రగాఢ సంతాపం తెలుపుతున్నానన్నారు.అమర జవాన్ మురళీనాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జెసి ప్రభాకర్ సిఎం మధ్య ఆసక్తికర చర్చ

## జెసి అస్మిత్‌కు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలన్న సిఎం చంద్రబాబు

## సిఎంకు వెండి పళ్లెం బహూకరించిన జెసి



సిఎంకు వెండి పళ్ళెం బహుకరిస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి, జేసీ అస్మిత్ రెడ్డిలు

**అనంతపురం, మే 9, (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చి నప్పుడు ఒక ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం చాయాపురం గ్రామం వద్ద హంద్రీనీవా ప్రధాన కాలవ విస్తరణ పనులు పరిశీలించేందుకు ముఖ్యమంత్రి వచ్చారు. ఈ సందర్భంగా ఛాయాపురంలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ లో సీఎంకు పలువురు జిల్లా నేతలు స్వాగతం పలికే సమయంలో తాడపత్రి మాజీ ఎమ్మెల్యే అయిన తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, ప్రస్తుత తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిలు సీఎంకు వెండి పళ్లెం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎవరు చేయని విధంగా వినూత్న రీతిలో ముఖ్య నేతలకు వెండి పళ్లెం బహూకరించడం జెసి ప్రభాకర్ రెడ్డి తరచూ చేస్తుంటారు. అందులో భాగంగా సీఎం పర్యటనలో జెసి ప్రభాకర్ రెడ్డి, ఆయన కుమారుడు కలిశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా జేసీ ప్రభాకర్ రెడ్డితో మాట్లాడుతూ ఇక జేసీ అస్మిత్ కు ఫ్రీ హ్యాండ్ ఇవ్వకూడదా అంటూ నవ్వుతూ ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు అస్మితే చూసుకుంటున్నారు నేను కూడా మిమ్మల్ని కలుద్దామని వచ్చానంటూ తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి సీఎంతో వ్యాఖ్యానించినట్లు సమాచారం. మున్సిపల్ చైర్మన్ హోదాలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇక్కడికి వచ్చాడంటూ ఓ టిడిపి నేత సీఎంతో అన్నట్లు తెలియ వచ్చింది.

### తెలుగు జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని ఫోన్‌లో ఓదార్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అనంతపురం, మే 09 :(ప్రభాతవార్త బ్యూరో)** దేశ సేవలో ప్రాణాలర్పించిన శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పుడగుండ్లతండా గ్రామానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళి నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామ్ నాయక్‌లతో ముఖ్యమంత్రి ఫోన్‌లో మాట్లాడి తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. 25 ఏళ్ల చిన్న వయసులోనే మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన మురళి త్యాగాన్ని దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని ఆయన మృతుని కుటుంబానికి హామీ ఇచ్చారు. ధైర్యవంతుడైన కొడుకును కోల్పోయిన బాధను ఏ మాటలు తగ్గించలేవని అంగీకరిస్తూనే, ఈ క్లిష్ట సమయంలో తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరారు.

# ఇంజనీరింగ్ ఎక్సలెన్స్‌ను ముందుకు తీసుకెళ్లడానికి కియాతో ఒప్పందం




కియా మోటార్స్‌తో తిరుపతి ఐఐటి ఒప్పదం చేసుకుంటున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మే 9 ప్రభాతవార్త** సాంకేతిక రంగంలో తనకంటూ ప్రత్యేక శైలిని ప్రదర్శించుకుంటున్న తిరుపతి ఐఐటి మరో అడుగు ముందుకేసింది. ఇంజనీరింగ్ ఎక్సలెన్స్‌ను ముందుకు తీసుకెళ్ళడానికి కియా మోటార్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు శుక్రవారం ఒప్పందాలపై ఇరువర్గాలు సంతకాలు చేశాయి. దేశంలోని ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ అయిన కియా ఇండియా, ఇంజనీరింగ్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడం, పరిశోధన-నేతృత్వంలోని ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు ఆటోమోటివ్ మరియు ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ రంగాల్లో భవిష్యత్తుకు సిద్దంగా ఉన్న ప్రతిభను పెంపొందించడం లక్ష్యంగా తిరుపతి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో అవగాహన ఒప్పందం సంతకం చేసింది. ఈముఖ్యమైన భాగస్వామ్యంలో భాగంగా తిరుపతిలోని ఐఐటిలో విద్యా మౌళిక సదుపాయాలు, సహకార పరిశోధన కార్యక్రమాలు మరియు విద్యార్థుల అభివృద్ధి చొరవలకు మద్దతు ఇవ్వడానికి కియా ఇండియా ఐదు సంవత్సరాల కాలంలో(2025-2029) రూ.35కోట్లు పెట్టుబడిని పెట్టింది. ఈ సహకారం సంస్థను అధునాతన తయారీ, ఎలక్ట్రికల్ మోబిలిటీ మరియు స్థిరమైన ఆటోమోటివ్ టెక్నాలజీలో ప్రముఖ అత్యుత్తమ కేంద్రంగా స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ అవగాహన ఒప్పందం సహకారానికి సమగ్రమైన చట్టాన్ని వివరిస్తుంది. ఇందులో విద్యార్థుల కోసం ఫ్రీ ప్లేస్‌మెంట్ ఆఫర్‌లతో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టడం ద్వారా పరిశ్రమ-విద్యాసంబంధ ఏకీకరణను సులభతరం చేయడం మరియు కియా ఇండియాలో వృత్తిపరమైన వృద్ధికి విద్యార్థులకు అర్థవంతమైన అవకాశాలను అందించడం వంటివి ఉన్నాయి. అదనంగా విద్యాపరమైన మెరిట్ మరియు ఆర్థిక అవసరాల ఆధారంగా ఎం.టెక్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మరియు ఆర్థిక సహాయం అందించబడుతాయి. అధునాతన విద్య మరియు వనరులకు సమాన ప్రాప్యతను నిర్ధారిస్తాయి. తిరుపతి ఐఐటిలో క్రాస్ డిసిప్లీనరీ ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి రూపొందించబడిన అత్యాధునిక సహకార స్థలం అయిన అంకితమైన మేకర్స్ లాబొరేటరీని సృష్టించడం ఈ భాగస్వామ్యం యొక్క ముఖ్యాంశం. ఈ సౌకర్యం విద్యార్థులు క్రియాత్మక నమూనాలను సంభావితం చేయడానికి , రూపొందించడానికి మరియు అభివృద్ధి చేయడానికి వీలు కల్పిస్తుంది.

### 'వందేమాతరం'నినాదాన్ని సామాజిక మాధ్యమ ఖాతాల డిపీగా పెట్టుకోవాలి - మంత్రి లోకేష్

విజయవాడ,మే 9,ప్రభాతవార్త ప్రతినిధి:భారత ప్రభుత్వానికి మద్దతుగా 'వందేమాతరం'నినాదాన్ని సామాజిక మాధ్యమ ఖాతాల డిపీగా పెట్టుకోవాలని ప్రజల్ని,విద్య,ఐటీ శాఖల మంత్రి లోకేష్ కోరారు. దేశ సమగ్రతను దెబ్బతీయడానికి శత్రుశేశం కుట్రలు పన్నుతున్న వేళ అందరూ కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎక్స్‌లో గురువారం ఆయన విజ్ఞప్తి చేశారు. అందుకు సంకేతంగా డీపీ పెట్టుకోవాలని,వందేమాతరం అని నినదించాలని పిలుపునిచ్చారు. వందేమాతరం లోగోను ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

### జనాభా ఆధారంగా పంచాయితీల పునర్వర్గీకరణ

**విజయవాడ,మే 9,ప్రభాతవార్త** ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ జనాభా ఆధారంగా గ్రామ పంచాయితీల పునర్వర్గీకరణ చేపట్టారు.ఇందుకు వీలుగా కలెక్టర్ల నుండి ప్రభుత్వం ప్రతిపాదనలు కోరింది. ప్రతిపాదిత గ్రేడ్ల వారీగా జిల్లాలో మొత్తం పంచాయితీలను వర్గీకరించింది.ఈ నెల 16 లోగా నివేదికలు పంపాలని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కలెక్టర్లకు సూచించింది. ఆదాయం ఆధారంగా 2008లో పంచాయి తీలను వర్గీకరించడంతో పరిపాలన, ప్రజలకు సేవల పరంగా ఇబ్బందులు తలెత్తాయి. ఇప్పుడు జనాభా ఆధారంగా పునర్వర్గీకరణ చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయితీలను స్పెషల్ గ్రేడ్‌తో పాటు 1 నుండి 3 గ్రేడ్లుగా విభజించాలని యోచిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని కలెక్టర్లకు పంపింది. ఈ నెల 13న జిల్లా,డివిజనల్ పంచాయితీ అధికారులు,డిప్యూటీ ఎంపీడీవోలతో సమావేశాలు నిర్వహించి చర్చించాలని సూచించింది. కలెక్టర్ల నుండి వచ్చిన నివేదికలపై రాష్ట్ర స్థాయి అధి కారుల కమిటీ సమీక్షించి ప్రభుత్వానికి నివేదించనుంది. దీనిపై ఉన్నత స్థాయిలో చర్చ తర్వాత క్యాబినెట్ ఆమోదానికి పెట్టనున్నారు.

# మసులా బీచ్ ఫెస్టివల్ కు పకడ్బందీ ఏర్పాట్లు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్టణంలో త్వరలో జరగబోయే మసులా బీచ్ ఫెస్టివల్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి బీచ్ ఫెస్టివల్ కు చేయవలసిన ఏర్పాట్లు, బందోబస్తు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. రేఖా చిత్రపటాన్ని పరిశీలించి ప్రదర్శనశాలలు, ఫుడ్ కోర్టులు, పార్కింగ్, బీచ్ కబాడీ, పడవ పందాలు వంటి క్రీడల నిర్వహణ, పారిశుద్ధం, జనసమూహ నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై వారు చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఖ్యాతిని మరింత ఇనుమడింప చేసేవిధంగా మసుల బీచ్ ఫెస్టివల్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ ఉత్సవాలకు లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు, అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధానంగా కార్యక్రమాలన్నీ సాయంత్రం నుంచే మొదలయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో కార్యక్రమం జరిగే ప్రాంతంతో పాటు రహదారుల వెంబడి విద్యుత్ దీపాలు ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు, పోలీస్ అవుట్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు.సముద్ర తీరం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, సముద్రంలో నిర్దేశిత దూరం వరకు రక్షణ వలయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాలను తిలకించడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమృద్ధిగా తాగునీటిని ఏర్పాటు చేయడంతో పాటు, పెద్ద మొత్తంలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్యం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మసుల బీచ్ ఉత్సవాలలో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారులు, ఇతర ప్రముఖులకు కావలసిన వసతి సదుపాయాలు, అతిథి గృహాల ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ ఫరీన్ జైద్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, బందరు డిఎస్పి చప్పిడి రాజా, బందరు ఆర్డిఓ కే స్వాతి, మెప్మా పీడీ సాయిబాబు, తహసిల్దార్ హరినాథ్, ఈవెంట్ ఆర్గనైజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్సీగా ప్రమాణం చేసిన కావలి గ్రీష్మ



ఎంఎల్సీగా గ్రీష్మ మండలి అధ్యక్షులు చైర్మన్ మోషన్ రాజు సమక్షంలో సంతకం చేస్తున్న దృశ్యం

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలుగా ఇటీవల ఎంపికైన కావలి గ్రీష్మ ఎంఎల్సిగా ప్రమాణం చేశారు. శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలోని శాసన మండలి అధ్యక్షులు చైర్మన్ కొయ్యే మోషన్ రాజు వారి చాంబరులో ఆమెతో శాసన మండలి సభ్యురాలుగా ప్రమాణం చేయించారు. అనంతరం శాసన మండలి నియంనిబంధనలకు సంబంధించిన కిట్ ను చైర్మన్ మోషేన్ రాజు ఎంఎల్సి గ్రీష్మకు అందించారు. ఈకార్యక్రమంలో గ్రీష్మ తల్లి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకరు రాష్ట్ర శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర,శాసన మండలి సభ్యురాలు గ్రీష్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రీష్మ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్టపాలన అంతమయి చంద్రబాబు నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు.ఆయన నేతృత్వంలో పనిచేసే అవకాశం లభించిందన్నారు. ప్రభుత్వ విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్తానన్నారు.

# దక్షిణాది నుంచి తూర్పు వెళ్లే రైళ్లు నెలాఖరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,మే 9,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల మీదుగా దక్షిణాది రాష్ట్రాల నుంచి తూర్పు వెళ్లే రైలు సర్వీసులను జూన్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. షాలిమార్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లే నెంబర్ 02841ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19నుంచి జూన్ 30వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతి సోమవారం సాయంత్రం 6.30గటలకు షాలిమార్ నుంచి బయలుదేరి మంగళవారం రాత్రి 11.30గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై సెంట్రల్ నుంచి షాలిమార్ వెళ్లే నెంబర్ 02842ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 21నుంచి జూలై 7వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతి బుధవారం తెల్లవారుజామున 4.30గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి గురువారం రాత్రి 11.20గంటలకు షాలిమార్ చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు తెలుగు రాష్ట్రాల్లో విజయనగరం,దువ్వాడ,రాజమండ్రి, విజయవాడ,గూడూరు స్టేషన్లతో పాటు పశ్చిమ బెంగాల్,ఒరిస్సా రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే సాంత్రగచ్చి నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 02863 ఏసి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 22నుంచి జూన్ 26వరకు ప్రతి గురువారం మధ్యాహ్నం 12.50గంటలకు సాంత్రగచ్చి నుంచి బయలుదేరి శనివారం తెల్లవారుజామున 12.55గంటలకు యశ్వంత్‌పూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంత్‌పూర్ నుంచి సాంత్రగచ్చి వెళ్లే నెంబర్ 02864ఏసీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 24నుంచి జూన్ 28వరకు ప్రతి శనివారం తెల్లవారుజామున 4.30గంటలకు యశ్వంత్‌పూర్ నుంచి బయలుదేరి ఆదివారం మధ్యాహ్నం 1.25గంటలకు సాంత్రగచ్చి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో పలస,శ్రీకాకుళం, విజయనగరం, కొత్తవలస ,పెందుర్తి,దువ్వాడ, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు,నరసరావుపేట, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల,డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం, హిందూపురంలతో పాటు పశ్చిమ బెంగాల్,ఒరిస్సా రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

10-5Pg6exHMNWJQE.qxd:10-5Pg6exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1



# తక్కువ కాలంలో ఎక్కువ కేసులు పరిష్కరించిన జడ్జి డా.జస్టిస్ కె.మన్మధరావు

## - రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్



జస్టిస్ మన్మధరావు వీడ్కోలు సభలో రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ తదితరులు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** అనతి కాలంలోనే అత్యధికంగా 1100 కేసులకు పైబడి పరిష్కరించిన జడ్జి డా.జస్టిస్ కె.మన్మధరావు అని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందజేస్తున్న డా.జస్టిస్ కె.మన్మధరావు కర్ణాటక హైకోర్టుకు బదిలీపై వెళుతున్న సందర్భంగా శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు సేవలను కొనియాడారు. 2021 డిశంబరు 8 న హైకోర్టు జడ్జిగా భాద్యతలు చేపట్టిన వీరికి న్యాయ శాస్త్రము, న్యాయ వృత్తిపై ఎంతో పట్టు, అనుభం ఉండటమే కాకుండా మంచి కృషి, పట్టుదల, అంకితభావంతో న్యాయ వ్యవస్థకు గణనీయమైన సేవలు అందజేశారని ప్రశంసించారు. స్నేహశీలి, మర్యాదస్థుడు మరియు కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉన్న వీరు పరిపాలనా పరంగా, పలు కమిటీల్లో సభ్యులుగా కూడా మంచి సేవలను అందజేశారన్నారు. 2014 లో డా.బి.ఆర్.అంబేద్కర్ జ్ఞాన విజ్ఞాన రత్న అవార్డును పొందిన వీరు న్యాయవ్యస్థలోని అన్ని విభాగాల్లో చట్టపరమైన చతురతలో నైపుణ్యాన్ని ప్రదర్శించారని ప్రశంసించారు. కర్ణాటక హైకోర్టుకు బదిలీపై వెళుతున్న వీరు అంకితభావం సేవలు అందజేస్తూ కర్ణాటక హైకోర్టు ప్రతిష్టను మరింత ఇనుమడింపజేస్తారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కర్ణాటకా హైకోర్టు కు బదిలీపై వెళుతున్న డా. జస్టిస్ కె.మన్మధరావు మాట్లాడుతూ అందరి సహకారంతో ఎన్నో సంవత్సరాలుగా నిజాయితీ, క్రమశిక్షణ మరియు బలమైన కర్తవ్య భావనతో న్యాయ వ్యస్థకు గణనీయమైన సేవలు అందజేయడం జరుగుచున్నదన్నారు. న్యాయ మూర్తి పదవి గౌరవాన్ని, ప్రతిష్టను ఇనుమడించే విధంగా కేవలము 727 రోజుల్లోనే 11,972 కేసులను పరిష్కరించి వాజ్యదారులకు సంతృప్తికరమైన సేవలను అందజేయడం జరిగిందన్నారు. న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించిన వారిని ఎవ్వరినీ నిరుత్సాహపర్చకుండా ఎన్నో గంటల పాటు వారి వేదనలను ఆలకిస్తూ సంతృప్తికర స్థాయిలో వారికి తగిన న్యాయాన్ని అందజేయడం జరిగిందన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో ఇక డోలీ మోతలు ఉండవు

## గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, మంచి నీరు, రోడ్లను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని గిరిజన సంక్షేమం,మహిళా శిశు సంక్షేమశాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. రాష్ట్రంలోని 9 ఐటీడీఏ పీవోలు, ఇతర లైన్ డిపార్ట్ మెంట్ల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని మంత్రి శుక్రవారం విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ జూన్ లో స్కూల్స్ ప్రారంభించే నాటికి అన్ని స్కూల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అందుకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రూ. 156 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. 4,000 పై చిలుకు గిరిజన గ్రామాల్లోని ప్రజలకు త్రాగు నీరు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని ఇప్పటికే దాదాపు మెజారిటీ గ్రామాల్లో త్రాగు నీరు అందించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, త్రాగు నీరు, సాగు నీరు, రోడ్లు ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అందుకనుగుణంగా చర్యలు తీసుకోవడంతోపాటు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకున్న చర్యలను ఈ సమీక్షా సమావేశంలో పరిశీలించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాల్లో కూడా ఐసీడీఎస్ కార్యక్రమాలను అనుసంధానం చేస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు చేపట్టామన్నారు. 2,000 అంగన్ వాడీ కేంద్రాలు, 1268 మినీ అంగన్ వాడీ కేంద్రాలు గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్నాయన్నారు. వీటి ద్వారా గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. పూరి గుడిసెల్లో ఉన్న వారికి పక్కా ఇళ్లు కట్టించాలి అని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. గ్రామాల్లో 3 సెంట్లు, మున్సిపాల్టీల్లో 2 సెంట్ల స్థలం ఇచ్చి అందులో పక్కా ఇళ్ల నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



ఆప్కో వస్త్రాలను పరిశీలిస్తున్న చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా

# గణనీయ లాభార్జన దిశగా ఆప్కో

## -చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా

**విజయవాడ, మే 9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ఆప్కో కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (చేనేత జౌళి ) ఆర్‌పి సిసోడియా అధ్యక్షతన ఆప్కో , లేపాక్షి సంస్థల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెండు సంస్థల ప్రస్తుత పనితీరు, అభివృద్ధి అవకాశాలపై సమగ్రంగా చర్చించారు. మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ సంస్థల కార్యకలాపాల ప్రస్తుత స్థితిగతులు, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఆప్కో, లేపాక్షి సంస్థలు నష్టాల నుంచి లాభదాయక మార్గంలోకి వెళ్లేలా సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్ని ఉత్పత్తులను ఒకే షోరూఫ్‌లో అందుబాటులో ఉంచే విధంగా షోరూం సమాఖ్య పద్ధతిలో అభివృద్ధి చేయాలని సూచించారు. తద్వారా బ్రాండ్ గుర్తింపు పెరగడమే కాక, వినియోగదారులకు సమగ్ర కొనుగోలు అనుభూతి కలుగుతుందని పేర్కొన్నారు. మార్కెటింగ్ ఆధునీకరణ క్రమంలో, ప్రత్యేక మొబైల్ యాప్ అభివృద్ధి చేయడం, వాట్సాప్ ద్వారా మార్కెటింగ్ చేయడం వంటి డిజిటల్ పద్ధతులపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ మార్గాల్లో యూత్, నూతన వినియోగదారులను చేరుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ఇతర ఆదాయ మార్గాల అన్వేషణలో భాగంగా షోరూంల్లో ప్రైవేట్ ప్రకటనల కోసం స్థలాన్ని అద్దెకు ఇచ్చి అదనపు ఆదాయం పొందేలా చేయాలని సూచించారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కెఆర్ శ్రీరామ్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉద్రిక్తతల సమయంలో తిరుమల ఆలయంపై విమానాలు

**తిరుమల, మే 9ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఉద్రిక్తత పరిస్థితుల నేపధ్యంలో గత రెండురోజులుగా తిరుమల శ్రీవారి ఆలయంపై విమానాలు వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది. ఓ వైపు నోఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని ఆలయ అర్చకులు, భక్తులు కోరుతున్నా అటు కేంద్రం ఇటు రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండటం, ఇప్పుడు పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో ఆలయంపై విమానాలు వెళ్లడం పెద్దగా ఆందోళనకరంగా మారింది. శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నాం వరకు మూడు విమానాలు వెళ్లడంతో భక్తులు మరింత ఆందోళన రేకెత్తిస్తున్నారు.దీనిపై టిటిడి ఆలయ అధికారులు, విజిలెన్స్ వెంటనే పరిస్థితులు చక్కదిద్దాలని భక్తులు కోరుతున్నారు.సాధారణంగా వెళ్ళే విమానాలా లేక మరే విమానాలు అయినా ప్రయాణిస్తున్నాయా అనే అనుమానాలు భక్తుల్లో నెలకొంది.

## ప్రజలు సంతోషంగా ఉండాలి : బండ్లగణేష్



**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు అన్ని విధాలా అభివృద్ధిచెందేలా పథకాలు అమలుచేస్తున్నారని ఎంఎల్‌సి సోమువీర్రాజు తెలిపారు. తిరుమలలో భక్తులకు సౌకర్యాలు మెరుగపడ్డాయని, గతంలో కంటే స్వామివారి దర్శనం కూడా సంతోషంగా చేసుకునేలా టిటిడి అధికారులు చూస్తున్నారన్నారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అలాగే సినీనిర్మాత బండ్ల గణేష్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

# సైనికులకు, దేశ నాయకత్వానికీ దైవ బలం తోడవ్వాలని షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో జనసేన పూజలు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపరేషన్ సిందూర్.పాకిస్థాన్ మీద చేస్తున్న ధర్మ యుద్ధానికి ప్రతి ఒక్కరి నైతిక మద్దతు అవసరమనీ, శత్రు మూకలపై పోరాడుతున్న సైన్యానికి, దేశానికి నాయకత్వం వహిస్తున్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకు దైవ బలం, ఆశీస్సులు ఉండేలా భగవంతుణ్ణి ప్రార్థించాలని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. శత్రు సేనలను కట్టడి చేసి, దేశాన్ని కాపాడే గొప్ప శక్తిసామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మన త్రివిధ దళాలకు మెండుగా ఉన్నాయి... వారి కోసం దేశమంతా ప్రార్థించే సమయమిది అన్నారు. జనసేన పార్టీ పక్షాన మంగళవారం ఉదయం షష్ట షణ్ముఖ క్షేత్రాలైన తిరుత్తణి, తిరుచెందూరు, పళని, తిరుపరం కుండ్రమ్, స్వామిమలై, పలముదిరచోళై క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు చేయించాలని పవన్ కల్యాణ్ గారు నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రతి క్షేత్రానికి ఒక శాసన సభ్యుడు, జన సైనికులను పంపించి పూజలు చేయిస్తారు. అదే విధంగా కర్ణాటకలోని కుక్కే, ఘాటీ సుబ్రహ్మణ్య క్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ లోని మోపిదేవి, బిక్కవోలులోని సుబ్రహ్మణ్య ఆలయాలు, ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయం, పిఠాపురం శ్రీ పురుహూతిక దేవి ఆలయాల్లో పూజలు చేయించాలని శ్రీ పవన్ కల్యాణ్ తెలిపారు.

# పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

## రాష్ట్ర ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లిశ్రీనివాస్

**కొత్తవలస ( విజయనగరం జిల్లా ) మే 9 ( ప్రభాతవార్త ):** ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా జిల్లాకు మొదటివిడతలో మంజూరైన నాలుగు పార్కుల్లో, మొట్టమొదటి పార్కుకు బలిఘట్టంలో శుక్రవారం శంకుస్థాపన చేశారు. సుమారు 57 ఎకరాల విస్తీర్ణంలో, దాదాపు రూ.7కోట్ల వ్యయంతో ఈ పార్కును అభివృద్ధి చేయనున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం ఒకవైపు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే అభివృద్ధిపై దృష్టి పెట్టిందని అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తోందని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచం భారతదేశంవైపు చూస్తోందని, దేశంలో ఏర్పాటయ్యే పరిశ్రమలను రాష్ట్రంలో ఏర్పాటు చేయించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. పరిశ్రమలను స్థాపించేవారికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయనున్నామని, దీనిలో భాగంగా మొదటివిడత 50 పార్కులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాకు మొదటి దశలోనే నాలుగు పార్కులను మంజూరు చేశారని, వీటిని ఎస్.కోట, గజపతినగరం, బొబ్బిలి, నెల్లిమర్ల నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమలను పెట్టేవారికి ఈ పార్కుల్లో అన్ని వసతులతో కూడిన స్థలాలను కేటాయిస్తామని, వివిధ పథకాల క్రింద 25 శాతం నుంచి 45 శాతం వరకు సబ్సిడీ, విద్యుత్ ఛార్జీల్లో, పన్నుల్లో రాయితీ, బ్యాంకులనుంచి రుణాలు తదితర ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలిపారు. యువత, మహిళా సంఘాలు పరిశ్రమలను స్థాపించేందుకు ముందుకు రావాలని కోరారు. వీటివల్ల తాము ఉపాధి పొందడమే కాకుండా, మరికొంతమందికి ఉపాధి కల్పించినవారు అవుతారని మంత్రి పేర్కొన్నారు. బలిఘట్టంలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కులో సుమారు రూ.96 కోట్ల పెట్టుబడితో 76 చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటయ్యే అవకాశం ఉందని, 1500 మందికి ప్రత్యక్షంగా, 500 మందికి పరోక్షంగా ఉపాధి లభించే అవకాశం ఉందని చెప్పారు. ఎస్.కోట ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ, మొదటి దశలోనే తమ నియోజకవర్గానికి ఎంఎస్ఎంఈ పార్కును మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి, మంత్రి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

2014లోనే ఇక్కడ ఈ పార్కును ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారని, అది ఇన్నాళ్లకు కార్యరూపం దాలుస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.

# దేశ ప్రతిష్టను కాపాడుతున్న సైనికులకు సెల్యూట్

## కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్

**తిరుపతి,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** భారత్-పాకిస్థాన్ యుద్ధవాతావరణంతో భారత దేశ ప్రతిష్టను కాపాడుతున్న సైనికులకు తలవంచి సెల్యూట్ చేస్తున్నామని కాంగ్రెస్ మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున సైనికులకు పూర్తిమద్దతు తెలియజేస్తున్నామన్నారు. గత సంవత్సర కాలంలో టిటిడి పరిపాలన భవనం ఒద్ద కాంగ్రెస్ పార్టీ 30సార్లు ఆందోళన చేపట్టిందన్నారు. టిటిడిలో పనిచేసే అర్చకులకు, ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కోరామని, అలిపిరినుండి పేరూరు వరకు ఉన్న 400 ఎకరాల్లో ఐదేసి సెంట్లు ఇవ్వాలన్నారు. తిరుమల కొండకు సిఎం చంద్రబాబు అనేక దఫాలుగా వచ్చారని, అయినా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. టిటిడిలో ఎన్ఎంఆర్‌లను రెగ్యులర్‌చేయాలన్నారు.

# దేవుని చెంత ఉచిత వివాహాలకు కల్యాణవేదిక ముస్తాబు

**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలకొండపై ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఆయన చెంత పేద,మధ్యతరగతి వర్గాల యువతీయువకులు ఉచితంగా కల్యాణాలు చేసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ఇందుకోసం తిరుమలలోనే పాపవినాశనమ్ మార్గంలో అత్యాధునిక సౌకర్యాలతో కల్యాణవేదికను నిర్మించి అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ఇందుకు తెలుగురాష్ట్రాలనుండేగాక దేశం నలుమూలల నుండి కూడా యువతీయువకుల కుటుంబాలు ఆన్‌లైన్‌లోనే వారివారికి ఇష్టమైన తేదీల్లో బుక్‌చేసుకునేలా అవకాశం ఉంది. తిరుమలలో టిటిడి నిర్వహిస్తున్న ఉచిత వివాహాలకు నూతన వధూవరుల నుండి విశేష స్పందన లభిస్తోంది. 2016 ఏప్రిల్ 25నుండి 2025 మేనెల 1వరకు 26,214 వివాహాలు అయ్యాయి. ఇందులో పురోహితుడు,మంగళవాయిద్యంతోబాటు పెళ్ళిసమయంలో పసుపు,కుంకుమ,కంకణంను టిటిడి ఉచితంగా అందిస్తుంది.

# భారతసైన్యం గెలుపుకోసం దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు

## - దుర్గమ్మ ఆలయానికి నూతన ఇఓగా వికె శీనా నాయక్



కలెక్టర్ లక్ష్మీషాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, మే 9, ప్రభాతవార్త** భారతదేశ రక్షణకోసం అహరహం శ్రమిస్తూ తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న భరతమాత ముద్దుబిడ్డలైన భారతసైన్యం మరింత శక్తిమంతమవ్వాలని, వారంతా క్షేమంగా జరిగే పోరులో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ శుక్రవారం దుర్గమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. దేశం క్షేమంగా వుండాలని, దేశపౌరులంతా సంతోష సౌభాగ్యాలతో వర్ధిల్లాలని దుర్గమ్మవారిని వేడుకున్నామన్నారు. దుర్గమ్మవారి ఆలయానికి నూతన ఇఓగా వికె శీనా నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కుటుంబంతో సహా దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నూతన ఇఓకు వేదపండితులు వేదాశీర్వచనాలందించారు. అనంతరం నూతన ఇఓ దేవస్థానంలోని పలు విభాగాలను పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై భక్తులకందిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇఓ ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీషాను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన టి మహేశ్వర సింగ్ రు.1లక్ష 21వేలను విరాళంగా ఇఓ వికె శీనా నాయక్‌కు అందించారు. దాతకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## జీవ వైవిధ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు తీసుకుంటున్నాం: నీలాయపాలెం విజరుకుమార్

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** జీవ వైవిధ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఛైర్మన్ నీలాయపాలెం విజరుకుమార్, మెంబర్ కార్యదర్శి పి రామకృష్ణ తెలిపారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని ఈ నెల 22న విజయవాడలో నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రకృతితో సామరస్యం - స్థిరమైన అభివృద్ధి అనే అంశంలో అవార్డులు, బహుమానాలు అందిస్తున్నామని తెలిపారు. జీవవైవిధ్యంపై కృషి చేస్తున్న, ఎంపిక చేసిన వ్యక్తులకు వ్యక్తిగత విభాగంలో అవార్డులు అందిస్తామని చెప్పారు. ఈ అంశంపైనే విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, ఛాయాచిత్రాల పోటీలు కూడా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ నెల 22న జరిగే కార్యక్రమంలో స్టాళ్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు.

# ఈదురుగాలులతో తిరుపతిలో నేలకొరిగిన భారీ చెట్లు, విద్యుత్ స్తంభాలు

**తిరుపతి,మే 9 ప్రభాతవార్తప్రతినిధి:** ఎండాకాలంలో వాతావరణంలో మార్పులతో గత వారంలో కేవలం అరగంటసమయం భారీ ఈదురుగాలులు,వర్షానికే తిరుపతి నగరం హడలిపోయింది.ఎక్కడబడితే అక్కడ భారీ చెట్లు నేలకొరిగి విద్యుత్‌స్తంభాలు కూలిపోయాయి. 24గంటలు పైగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణచేయలేని దుస్థితి నెలకొంది. అలాంటిది వరుసగా నాలుగైదు రోజులు భారీ వర్షాలు కురిస్తే తిరుపతిలో వరదనీరు ప్రవహించలేని పరిస్థితి ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త.ప్లాస్టిక్ కవర్లతో ప్రధాన మురికికాలువలు పేరుకుపోవడం, కాలనీల్లో మురికినీటి కాల్వలు చాలావరకు వెడల్పులేకపోవడం వంటి ప్రధాన సమస్యలు నేటికీ ఎదురవుతున్నాయి. తిరుపతిపుణ్యక్షేత్రానికి వరదనీటితో ముప్పు తప్పదనే ఆందోళన సీనియర్ సిటిజన్లు, పర్యావరణ శాస్త్రవేత్తల్లో వ్యక్తమవుతోంది. ఆధ్యాత్మిక నగరంగా విరాజిల్లుతున్న తిరుపతికి వరదముప్పు పొంచి వుందా!? భారీగా వరదలు వచ్చి ఊహించనిరీతిలో వర్షాలు కురిస్తే వరదనీరు ప్రవహించడానికి సరైన కాలువలు లేక ఆక్రమణలకు గురయ్యాయి. నగరంలో చాలావరకు కాలనీలు మురికికాల్వలు ఆక్రమణలకు గురవడం, కాల్వలపైనే అపార్టుమెంట్లు నిర్మించేయడం, చెరువులు,గుంటల ప్రాంతాల్లో కాలనీలు ఏర్పడి భవనాలు వెలిశాయి.

దీంతో వరదనీరు బయటకు వెళ్ళలేని పరిస్థితి ఉంది. రెండేళ్ళ క్రిందట తిరుపతినగరంలో కురిసిన భారీ వర్షాలకు పాత రేణిగుంటరోడ్డు, తిరుచానూరురోడ్డు, లక్ష్మీపురంకూడలి ప్రాంతాల్లో ప్రధాన రోడ్లు మినీచెరువులుగా దర్శనమిస్తాయి.

# ఉగ్రవాదం అంతానికి సిపిఎం సహకారం

## - తిరుపతిలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి బేబీ

**తిరుపతి,మే 9 ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ సరిహద్దుల్లో పాక్ కవ్వింపులతో భారత్ సైన్యం ధీటుగా బదులివ్వాలని, అమాయకుల ప్రాణనష్టం ఆస్తినష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శి ఎంఎ బేబి సూచించారు. దేశ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తగ్గించి సాధారణ జనజీవన పరిస్థితి పునరుద్ధరణకు,శాంతి కోసం కేంద్రప్రభుత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం అంతానికి సిపిఎం కేంద్రానికి సహకరిస్తుందని తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుపతిలోని సిపిఎం కార్యాలయంలో ఆయన మీడియాప్రతినిదుల సమావేశంలో మాట్లాడారు. తీవ్రవాదుల అణచివేత కార్యక్రమం విజయవంతం కావడంతో దేశసరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు తగ్గించాలన్నారు. తీవ్రవాదం అంతానికి, ఫెహల్గాం హంతకులను అప్పజెప్పడానికి పాకిస్థాన్‌పై వివిధ వేదికల రకాల ఒత్తిడి తీసుకురావాలన్నారు. కులగణన కేవలం బీహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం ప్రకటించిందన్న భావన ప్రజల్లో ఉందని తెలిపారు. కేంద్రం కులగణన చేపట్టేందుకు అవసరమైన మార్గదర్శకాలు ఇప్పటివరకు ప్రకటించకపోవడం దీనిని బలపరుస్తోందని అన్నారు.కులగణన సమగ్ర సామాజికసర్వేగా చేపట్టాలని, అందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో సిపిఎం దీనిపై చర్చ లేవనెత్తుతుందన్నారు.రానున్న రోజుల్లో కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి, పశ్చిమబెంగాల్ ,అస్సాం రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాము కేంద్ర కమిటీ సమావేశంలో చర్చించి ఎన్నికల ఎత్తుగడలను రూపొందిస్తామని బేబి వివరించారు.

# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష , రూ.3లక్షల జరిమానా

## - తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఎడిజె కోర్టు న్యాయమూర్తి

**తిరుపతి కార్పొరేషన్, మే 9 ప్రభాతవార్త** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 3లక్షల జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 56/2018 కేసులో ఒక ముద్దాయి అరెస్టయ్యాడు. ఇతను తమిళనాడుకు చెందిన విజయకుమార్ కాగా, ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ నాగపట్ల ఈస్ట్ బీటు, తిరుపతి డివిజన్‌లో పట్టుబడ్డాడు. ఈ కేసు విచారణ పూర్తి చేసుకోవడంతో గత నెల 22వ తేదీన న్యాయమూర్తి శిక్ష ఖరారు చేయగా, ఇతను కోర్టుకు హాజరు కాలేదు. దీంతో అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ)ను జారీ చేశారు. పోలీసులు ఇతనిని పట్టుకుని, శుక్రవారం న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. న్యాయమూర్తి స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 3లక్షల జరిమానాను ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడమే కాకుండా, అడవిలోకి అక్రమ ప్రవేశం చేసిన నేరస్తులకు కూడా ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు అధికారులు తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

## తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం పట్ల మాజీ సిఎం వైయస్ జగన్ దిగ్భ్రాంతి

**విజయవాడ మే 9 ప్రభాతవార్త ప్రతినిధి:** జమ్ముకాశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం పట్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.మురళీనాయక్ వీరమరణంపై. దేశభద్రతలో తన ప్రాణాలను ఘణంగా పెట్టి వీరమరణం పొందిన మురళీనాయక్ త్యాగాన్ని మరువలేం. మురళీనాయక్ కుటుంబీలకు ప్రగాఢ సానుభూతి అంటూ జగన్ తన "ఎక్స్" ఖాతాలో పోస్టు చేసారు. జమ్ముకాశీర్మర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం చెందడంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మురళీనాయక్ కుటుంబానికి ఆయన సంతాపం ప్రకటించారు.

శోకతప్తులైన వారి కుటుంబీకులకు వైయస్ జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేశభద్రతలో తన ప్రాణాలను పణంగా పెట్టి వీరమరణం పొందిన మురళీనాయక్ త్యాగాన్ని మరువలేమన్నారు.

# ఎనిమిది పాక్ క్షిపణులు కూల్చివేత



## దాయాది దాడియత్నాలను తిప్పికొట్టిన భారత్

**న్యూఢిల్లీ, మే 9:** భారత్ చేతిలో పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు ఎదురైంది. ఉగ్రశిబిరాలపై దాడులకు ప్రతిగా డ్రోన్లు, క్షిపణులు, యుద్ధవిమానాలతో దాడికి పాక్ చేసిన ప్రయత్నాన్ని భారత బలగాలు తిప్పికొట్టాయి. విమానాశ్రయం, సైనిక కేంద్రాలే లక్ష్యంగా ప్రయోగించిన డ్రోన్లు, ఆరు యుద్ధవిమానాలను భారత సైన్యం నేలమట్టం చేసింది. పాక్ ప్రయోగించిన 8 క్షిపణులను నేలకూల్చింది. ఒక పాక్ పైలెట్‌ను పట్టుకుంది. భారత్‌వైపు ఎలాంటి నష్టం జరగలేదని రక్షణశాఖ ప్రకటించింది. గురువారం రాత్రి క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లు, యుద్ధ విమానాలతో భారత్‌లో సరిహద్దు రాష్ట్రాలైన జమ్ముకశ్మీర్, రాజస్థాన్, పంజాబ్‌లో దాడులు చేసేందుకు విఫలయత్నం చేసింది. జమ్ము విమానాశ్రయంతో పాటు సరిహద్దుల్లోని పలు సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. దాదాపు 35నిమిషాల పాటు పాక్ చేసిన దాడులను భారత్ బలగాలు అత్యంత సమర్థంగా తిప్పికొట్టింది. జమ్ము, ఉధంపూర్, అఖ్నూర్, పూంఛ్,రాజస్థాన్‌లోని జైసల్మేర్, పోఖ్రాన్, పంజాబ్‌లోని పఠాన్‌కోట్, జలంధర్ లక్ష్యంగా పాక్ డ్రోన్లు ప్రయోగించింది. సత్వారా, సాంబా, ఆర్ఎస్ పురాల్లో క్షిపణి దాడులకు పాకిస్థాన్ ప్రయత్నించింది. జమ్ము విమానాశ్రయం సహా పలు కీలక ప్రాంతాలవైపు డ్రోన్లు వచ్చాయి. ఆ సమయంలో ఆయా ప్రాంతాల్లో భారీ ఎతున సైరన్లు మోగాయి. వెంటనే ప్రజలంతా తమ ఇళ్లలోకి వెళ్లిపోయారు. దుకాణాలను మూసివేశారు. భారత గగనతల రక్షణ వ్యవస్థ డ్రోన్లు,క్షిపణులనుకూల్చేసింది. పోఖ్రాన్ ఆర్మీ స్టేషన్‌పై డ్రోన్ల దాడికి పాక్ యత్నించగా భారత్ అడ్డుకుంది. జలంధర్‌లో పాక్ డ్రోన్లను భారత రక్షణ వ్యవస్థ సమర్థంగా అడ్డుకుంది. ఉధంపూర్ లో పాకిస్థాన్ డ్రోన్లను భారత వైమానిక దళం అడ్డుకున్నప్పుడు పేలుళ్లు వినిపించాయి. జైసల్మేర్‌లోనూ భారత వైమానిక దళం డ్రోన్లను అడ్డుకుంది. ఆ సమయంలో స్థానికులకు పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఆకాశంలో ప్రకాశంవంతమైన కాంతి కనిపించినట్లు చెప్పారు. పాకిస్థాన్‌కు చెందిన ఒక ఎఫ్16, రెండు జేఎఫ్17 సహా 6 యుద్ధ విమానాలను భారత సైన్యం కూల్చేసింది. ఎఫ్16 పైలెట్ మన సైన్యానికి చిక్కాడు. అఖ్నూర్‌లో ఎస్400 రక్షణ వ్యవస్థ ఎఫ్16 విమానాన్ని కూల్చేసింది. జమ్ము యూనివర్సిటీకి సమీపంలో 2 పాక్ డ్రోన్లను భారత్ ధ్వంసంచేసింది. జమ్మూలో పలు సైనిక కేంద్రాలున్నాయి. విమానాశ్రయం వద్ద భారీ శబ్దాలు వినిపించాయని స్థానికులు తెలిపారు. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులను భారత్ అడ్డుకుని కూల్చివేయడం వల్లే పేలుళ్లు వినబడి ఉండొచ్చని సమాచారం. పాక్ దాడులు చేసిన సమయంలో రాజస్థాన్‌లోని బికనీర్,పంజాబ్‌లోని జలంధర్‌లో బ్లాక్ అవుట్ విధించారు. కిస్త్వార్, అఖ్నూర్, సాంబా, జమ్ము, అమృత్‌సర్, జలంధర్ లలోనూ బ్లాక్ అవుట్ అమలు చేశారు. శ్రీనగర్, రాజౌరిలోనూ అదే పరిస్థితి నెలకొంది. ఆ ప్రాంతాల్లో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరాను నిలిపేశారు. పాక్ దాడులకు భారత్ అంతే తీవ్రంగా స్పందించింది. భీకరమైన ఎదురుదాడులకు దిగింది. పాక్‌లోని మరో రెండు వైమానిక రక్షణ వ్యవస్థలను కూల్చివేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సర్గోధా, ఫైసలాబాద్ లోని రక్షణ వ్యవస్థలను కూల్చినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పాకిస్థాన్ వాయు రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసినట్లు భారత సైనిక వర్గాలు కూడా వివరించాయి. పాక్ పంజాబ్ ప్రావిన్సులోని గగనతల ముందస్తు హెచ్చరిక వ్యవస్థ అవాక్స్‌ను భారత్ ధ్వంసం చేసింది. లాహోర్‌లో గురువారం పేలుళ్లు వినిపించాయి. వాల్టన్ ఎయిర్‌పోర్టు సమీపంలోని గోపాల్ నగర్, నసీరాబాద్ ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీ శబ్దాలు వినిపించడం వల్ల సైరన్ల మోత మోగింది. భయాందోళనలకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పొగ కమ్ముకున్న దృశ్యాలు కనిపించాయి. సియాల్‌కోట్, లాహోర్ విమానాశ్రయాల్లో విమానాలను రద్దుచేశారు. ఈ పేలుళ్లు వినిపించిన ప్రాంతాల పక్కనే పాక్ ఆర్మీ కంటోన్మెంట్ ఉంది. 5 నుంచి 6 అడుగుల డ్రోన్ కూలిపోవడం కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని స్థానిక అధికారులు వెల్లడించారు. కరాచీలోనూ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. జమ్ము, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లను పాక్ డ్రోన్లు, క్షిపణులు లక్ష్యంగా చేసుకున్నాయని రక్షణశాఖ ప్రకటించింది. వెంటనే వాటిని నిర్వీర్యం చేశామని తెలిపింది. ఈ దాడుల్లో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని రక్షణశాఖ అధికార ప్రతినిధి గురువారం రాత్రి తెలిపింది. దేశ సార్వభౌమత్వం, ప్రజల భద్రత పరిరక్షణకు పూర్తి సిద్ధంగా ఉన్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. మరోవైపు దాడి చేసి భంగపడిన పాకిస్థాన్ సరిహద్దుల్లోని భారత సైనిక కేంద్రాలను పేల్చేశామని అసత్యాలు వల్లెవేసింది. పాకిస్థాన్ సమాచారశాఖ మంత్రి అత్తావుల్లా తరార్ మీడియా సంస్థలకు ఈ విషయం తెలిపారు. 40 నుంచి 50 మంది భారత సైనికులు చనిపో యారని వివరించారు. ఆయన వ్యాఖ్యలను భారత్ ఖండించింది. అన్ని డ్రోన్లను అడ్డుకున్నామని స్పష్టంచేసింది. ఎలాంటి నష్టం జరగలేదని వివరించింది.



### టెరిటోరియల్ ఆర్మీని కూడా

# రంగంలోకి దించండి

## ఆర్మీ చీఫ్‌కు విశేష అధికారాలు

**న్యూఢిల్లీ, మే 9:** పాకిస్థాన్ పన్నాగాలకు చెక్ పెట్టేందుకు భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్ర ప్రభుత్వం మరిన్ని అధికారులను కట్టబెట్టింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపించడంతో దాయాది దేశం మరో కుతంత్రానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాక్ ఎత్తులను చిత్తు చేసేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. టెరిటోరియల్ ఆర్మీలోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు ఆర్మీ చీఫ్‌కు అధికారం కల్పించింది కేంద్రం. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించింది. ఇప్పటి వరకు టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది పలు సందర్భాల్లో యుద్ధాల్లో పాల్గొన్నారు. 1962, 1965, 1971ల్లో జరిగిన యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సేవ కార్యక్రమాలు చేశారు. ఇటీవల కేరళలో వరదలు వచ్చిన సేవలు అందించిన మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్ కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారే. ధోనీ, సచిన్, అనురాగ్, ఆ జాబితాలో మోహన్ లాల్‌తోపాటు టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, భారత మాజీ దిగ్గజం కపిల్ దేవ్, బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్, అథ్లెట్ అభినవ్ బింద్రా సహా పలువురు సెలబ్రిటీలు టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. అయితే కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు క్యాంటీన్, మెడికల్,ఎల్‌టీ అలవెన్సులు అందిస్తుంది కేంద్ర ప్రభుత్వం. టెరిటోరియల్ ఆర్మీ గురించి ఒక్క చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్ అనిచెప్పవచ్చు. ఇందులోని వారికి అధి కారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఉం టుంది. వారంతా బయట తమ పనులు చేసు కుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. ప్రస్తుతం దాదాపు 50వేలమంది వరకు అలా ఉన్నట్లు సమాచారం.ఈ ఆర్మీ అధికారుల్లో పలువురు శౌర్య, విశిష్ట పురస్కారాలను అందుకున్నారు.



# మా పిఎం పిరికివాడు..

## భారత్‌తో ఎలా పోరాడగలం?: పాకిస్థాన్ ఎంపి షాహిద్ అహ్మద్

**ఇస్లామాబాద్, మే 9:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన భారత్ పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దాయాది దేశం.. భారత్‌పై దాడులకు విఫలయత్నం చేస్తోంది. పాక్ దాడులను భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. గగనతల రక్షణ వ్యవస్థలనూ ధ్వంసం చేశాయి. ఈ పరిణామాలతో పలువురు పాక్ ప్రజలు, రాజకీయ నాయకులు అక్కడి ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పాక్‌కు చెందిన తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ ఎంపి షాహిద్ అహ్మద్ ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ తమ ప్రధాని పిరికివాడని, భారత ప్రధాని నరేంద్రమోడీ పేరు పలకడానికి కూడా ఆయన భయపడుతున్నారని అన్నారు. టిప్పు సుల్తాన్ చెప్పిన కోట్‌ను ప్రస్తావిస్తూ సింహాల సైన్యాన్ని నక్క నడిపిస్తే, అవి యుద్ధంలో పోరాడలేక ఓడిపోతాయని అన్నారు. అదేవి ధంగా సరిహద్దుల్లో ఉన్న తమ సైనికులు ధైర్యంగా భారత్‌తో పోరాడాలనుకున్నా దేశ ప్రధానికే ధైర్యం లేనప్పుడు వాళ్లు ముందడుగు ఎలా వేయగలరని ప్రశ్నించారు. భారత్ దాడి చేసినప్పటి నుంచి ఆ దేశానికి వ్యతిరేకంగా పాక్ ప్రధాని ఒక్క ప్రకటన కూడా చేయలేదని ఎంపి షాహిద్ అహ్మద్ దుయ్యబట్టారు. ఇటువంటి పరిస్థితుల్లో సరిహద్దులో నిలబడి ఉన్న పాకిస్థాన్ సైనికులకు ప్రభుత్వం ఏం ఆదేశాలు ఇస్తుందని నిలదీశారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవా దంపై పోరు తలపెట్టిన భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు పాకిస్థాన్ గురువారం రాత్రి దాడులకు దిగింది. అందులో భాగంగా జమ్మూ కశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్‌లను ప్రయోగించింది. అయితే, భారత సైన్యం వాటిని సమర్థంగా తిప్పికొట్టింది. ఉధంపూర్, సాంబా, జమ్మూ,అఖ్నూర్, నగ్రోటా, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో పాక్ దాడి చేసిన 50 డ్రోన్లను భారత ఆర్మీ కూల్చేసింది.



# మేం జోక్యం చేసుకోం

## భారత్-పాక్ ఉద్రిక్తతలపై యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్

**వాషింగ్టన్, మే 9:** భారత్-పాకిస్థాన్ మధ్య జరుగుతున్న సైనిక ఘర్షణలో తాము జోక్యం చేసుకోబోమని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తేల్చి చెప్పారు. ఫాక్స్ న్యూస్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'రెండు అణుశక్తి దేశాలు ఘర్షణ పడుతూ భారీ సంక్షోభం వైపు రావడంపై మేము ఆందోళన చెందుతున్నాం. వీలైనంత తొందరగా పరిస్థితులు శాంతించాలని కోరుకుం టున్నాం. పాకిస్థాన్‌పై భారత్‌కు కొన్ని ఫిర్యాదు లున్నాయి. న్యూఢిల్లీ చర్యలకు పాక్ స్పంది స్తోంది. పరిస్థితులు తగ్గుముఖం పట్టేలా చేయాలని మేము వీరిని ప్రోత్సహించగలం. కానీ, యుద్ధంలో మాత్రం తలదూర్చం. అది మా పని కాదు. అమెరికాతో దానికి ఏమాత్రం సంబంధం లేదు' అని వాన్స్ వెల్లడించారు.
'భారత్, పాక్ ఆయుధాలు వదిలేయాలని అమెరికా చెప్పదు. కానీ, దీనికి ఉన్న ఏకైక మార్గం చర్చల ద్వారా సమస్యలను పరిష్కరిం చుకోవడం. అది ప్రాంతీయ సంక్షోభానికి దారితీయకుండా చూసుకోవడం' అని వాన్స్ అన్నారు. గురువారం రాత్రి భారత్-పాక్ మధ్య ఘర్షణ పతాక స్థాయికి చేరింది. దీంతో పొరుగు దేశంలో నుంచి భారత్‌పైకి వచ్చిన దాదాపు 50 డ్రోన్లను సైన్యం కూల్చివేసింది.
మరోవైపు భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతలపై అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి టామీ బ్రూస్ స్పందించారు. 'ప్రస్తుత ఉద్రిక్తతలు మరింత పెరగకూడదన్నారు. ఇరు దేశాల మధ్య ఈ పరిస్థితి కొన్ని దశాబ్దాలుగా ఉంది. ఉగ్రదాడి తర్వాత మనం చూస్తున్నది ఆశ్చర్యమేమీ కాదు. కాకపోతే ఇవి మరింత పెరగకూడదు. చర్చలు జరగడానికి కమ్యూనికేషన్లు చాలా ముఖ్యం. అంతేకానీ, నిశ్శబ్దంగా ఉండకూడదు. అమెరికా ఇప్పటికే గత రెండురోజుల నుంచి ఇరు దేశాల్లో వివిధ స్థాయి నాయకులతో మాట్లాడుతోంది. ఇక పాకి స్థాన్ పహల్గాం దాడిపై స్వతంత్ర దర్యాప్తును కోరుతోంది. మేము ఉగ్ర కుట్రదారులను చట్టం ఎదుటకు తెచ్చి శిక్షించాలని కోరుతున్నాం' అని బ్రూస్ వెల్లడించారు.

# భారత్‌పై పాక్ సైబర్ దాడులు

## డాన్స్ ఆఫ్‌ది హిల్లరీ కొత్త వైరస్‌తో ప్రయోగం



**న్యూఢిల్లీ, మే 9:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం రోజు అర్ధరాత్రి పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై క్షిపణి దాడులు చేసింది. ఈ ఘటనలో 100 మంది ఉగ్రవాదులు హతమవ్వగా ఆ దేశం సైతం భారత్‌పై ప్రతీకార చర్యలకు దిగింది. ఓవైపు ఎల్‌ఓసీ వెంట కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే దాడులకు పాల్పడుతోంది. అలాగే భారత్‌ను ఎలాగైనా దెబ్బ కొట్టాలనే ఉద్దేశంతో సరికొత్త సోషల్ వైరస్‌ను వ్యాప్తి చేస్తోంది. ముఖ్యంగా డ్యాన్స్ ఆఫ్ ద హిల్లరీ అనే వైరస్‌ను భారత ప్రజలపైకి ప్రయోగిస్తోంది. అయితే ఇదొక సైబర్ దాడి కాగా.. ఇది ఎక్కడ కనిపించినా దీన్ని క్లిక్ చేయొద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు తీసుకుంటోంది. ఓవైపు దౌత్యపరంగా దాయాది దేశానికి చుక్కలు చూపిస్తూనే మరోవైపు మెరుపు దాడులు చేసింది. ఉగ్రస్థావరాలే లక్ష్యంగా క్షిపణి దాడులు చేయగా ఆ దేశం సైతం ప్రతిచర్యలకు పాల్పడుతుంది. ఎల్‌ఓసీ వెంట కాల్పులు జరుపుతూ, క్షిపణి దాడులు చేస్తూ దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తుండగా భారత్ ఆర్మీ సైతం వాటికి దీటుగా బదులిస్తోంది. మరోవైపు సరికొత్త సోషల్ వైరస్‌ను వ్యాప్తి చేస్తూ భారత ప్రజలకు చుక్కలు చూపించేందుకు ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా డ్యాన్స్ ఆఫ్ ద హిల్లరీ అనే వైరస్‌ను తాజాగా పాక్ భారత ప్రజలపైకి ప్రయోగిస్తోంది. అయితే ఇదొక సైబర్ దాడి కాగా ఇది ఎక్కడ కనిపించినా దీన్ని క్లిక్ చేయొద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ దాయాది దేశం సైబర్ దాడికి ప్రయత్నిస్తోందని చెబుతున్నాయి. ముఖ్యంగా డ్యాన్స్ ఆఫ్ ద హిల్లరీ అనే వైరస్‌ను వ్యాప్తి చేస్తున్నట్లు వివరించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఈమెయిల్, టెలిగ్రామ్ వంటి యాప్లలో ఇది వ్యాప్తి అవుతుండగా దీనికి సంబంధించిన లింక్ ఎక్కడ కనిపించినా దాన్ని క్లిక్ చేయొద్దని వివరిస్తు న్నాయి. దీనిపై క్లిక్ చేస్తే ఫోన్, ల్యాప్‌టాప్ లలో ఉన్న డేటా సహా బ్యాంకు వివరాలు వంటివి కూడా హ్యాక్‌కు గురవుతాయని పేర్కొం టున్నాయి. రహస్య సమాచారాన్ని దొంగిలిం చడానికి, డిజిటల్ పరికరాలను దెబ్బ తీయడం కోసం ఈ వైరస్ రూపొందించారు. పాకిస్థాన్‌కు చెందిన సైబర్ నేరగాళ్లు తయారు చేసిన ఈ వైరస్ హానికరమైన మాల్వేర్ అని తెలుస్తోంది. ఫోన్లలో ఏవైనా ఫైల్స్ ఓపెన్ చేయడానికి వినియోగదారులు ప్రయత్నిస్తుంటే ఈ వీడియో, లింక్ కనిపిస్తుంది. పొరపాటున దీన్ని క్లిక్ చేశారంటే క్షణాల్లోనే వైరస్‌ను మీ ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌లో ఇన్‌స్టాల్ చేస్తుంది. ఆపై హ్యాకర్లకు మీ ఫోన్‌పై పూర్తి నియంత్రణను అందజేస్తుంది. ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌లో ఈ వైరస్ ఇన్‌స్టాల్ అయిందంటే బ్యాంకింగ్ పాస్‌వర్డులు, వ్యక్తిగత సమాచారన్ని హ్యాకర్లకు అందజేస్తుంది. రహస్యమైన ఫైళ్లను కూడా యాక్సెస్ చేసి లీక్ చేయగల్గుతుంది. అలాగే మీ పరికారలను స్లో చేయడం, క్రాష్ చేయడం వంటివి కూడా చేస్తుంది. ఫోన్లు, కంప్యూటర్లు వేటిలో అయినా సరే ఈ వైరస్ ఇన్‌స్టాల్ అయితే హ్యాకర్లు ఏమైనా చేయగల్గుతారు. మీ పరికరాలను మీ ఆధీనంలోంచి సులువుగా వారి ఆధీనంలోకి తీసుకుంటారు. యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఛండీఘర్, జమ్ములో సైరన్ల మోత

### తీవ్ర స్థాయికి చేరిన ఉద్రిక్తత

**చండీఘర్, మే 9:** భారత్‌పాక్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. సరిహద్దు జిల్లాలపై పాక్ వైపు నుంచి ముప్పు పొంచి ఉండటం వల్ల అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే చండీగఢ్‌లో వైమానికదళం శుక్రవారం సైరన్లు మోగించి హెచ్చరిక జారీ చేసింది. దాడులు జరిగి అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. బాల్కనీల్లోకి కూడా రావొద్దని స్పష్టం చేసింది. అటు జమ్ములోనూ శుక్రవారం ఉదయం సైరన్లు మోగాయి. ఈ తెల్లవారుజామున 4.15 గంటల ప్రాంతంలో పేలుడు శబ్దాలు వినిపించినట్లు సమాచారం. దీంతో ఆ నగరాన్ని బ్లాక్‌అవుట్ చేశారు. సరిహద్దు జిల్లాల్లో పాకిస్థాన్ నుంచి వస్తోన్న డ్రోన్లను భారత బలగాలు సమర్థంగా



కూల్చేస్తున్నాయి. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఓ హోటల్ ప్రాంగణంలో పాక్ డ్రోన్ శకలాలు లభ్యమయ్యాయి. అధికారులు ఆ శకలాలను పరిశీలిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల ప్రాంతంలో ఈ దాడి జరిగింది. బీఎస్ఎఫ్ క్యాంప్‌ను లక్ష్యంగా చేసుకొని డ్రోన్‌ను పంపగా, భద్రతా బలగాలు కూల్చేశాయి. మరో వైపు దేశవ్యాప్తంగా జరగాల్సిన సీఏ పరీక్షలు వాయిదా పడ్డాయి. భారత్‌పాక్ నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో పరీక్షల వాయిదా నిర్ణయం తీసుకున్నట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ప్రకటించింది. మే 9 నుంచి 14 వరకు జరగాల్సిన సీఏ ఇంటర్మీడియట్, ఫైనల్, పోస్ట్ క్వాలిఫికేషన్ పరీక్షలు వాయిదా పడ్డాయని, ఈ షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. దీనికి సంబంధించిన సమాచారం కోసం పరీక్షకు నమోదు చేసుకున్న అభ్యర్థులు ఐసిఏఐ వెబ్‌సైట్‌లో అధికారిక నోటీసును తనిఖీ చేసుకో వాలని సూచించింది. మునుపటి షెడ్యూల్ ప్రకారం దితి పరీక్షలు మే 2నుంచి 14 వరకు జరగాల్సి ఉంది. గ్రూప్ 1 అభ్యర్థులకు సిఏ ఇంటర్ పరీక్ష మే 3, 5, 7 తేదీల్లో, గ్రూప్ 2 పరీక్షలు మే 9, 11, 14 తేదీల్లో జరగాల్సి ఉంది. గ్రూప్ 1తుది పరీక్ష మే 2, 4,6 తేదీల్లో నిర్వహించగా, గ్రూప్ 2పరీక్ష మే 8,10,13 తేదీలలో జరగాలి.

# కీలక భద్రతా సమావేశాలు జరిపిన అమిత్ షా

**న్యూఢిల్లీ, మే 9:** ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా , డైరెక్టర్ జనరల్ ఆఫ్ బిఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సిఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ జరిగింది. చొరబాటు ఘటనలు చోటుచేసుకుంటున్న తరు



ణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మనదేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బిఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవా దులు చేసిన ప్రయత్నాలను బిఎస్ ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవా దులను మట్టుపెట్టినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.

# ఎన్ఇపి అమలు కోసం ఏరాష్ట్రాన్ని బలవంతపెట్టలేం..

## తమిళ వ్యక్తి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం

**న్యూఢిల్లీ, మే 9:** జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 అమలుచేయాలని ఏ రాష్ట్రాన్ని బలవంతం చేయలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎన్ఈపీని అమలు చేసేలా తమిళనాడు రాష్ట్రానికి ఆదేశాలు ఇవ్వాలంటూ జీఎస్ మణి దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత ధర్మాసనం శుక్రవారం కొట్టివేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం ఏ రాష్ట్రాన్ని కూడా ఎన్ఈపీని స్వీకరించాలని సుప్రీంకోర్టు కచ్చితంగా చెప్పలేదని జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం వివరించింది. రాష్ట్రాలు జాతీయ విద్యా విధానం 2020ని స్వీకరించాలా, వద్దా అనేది సంకటమైన సమస్య. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ద్వారా సుప్రీంకోర్టు పౌరుల హక్కులను పరిరక్షించడానికి ఆదేశాలు జారీ చేయవచ్చు. జాతీయ విద్యా విధానం 2020 వంటి విధానాన్ని స్వీకరించమని నేరుగా చెప్పలేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, జాతీయ విద్యా విధానానికి సంబంధించి రాష్ట్రం తీసుకునే ఏదైనా చర్య ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తే కోర్టు తప్పకుండా జోక్యం చేసుకుంటుందని వెల్లడించింది. అయితే, జాతీయ విద్యా విధానానికి సంబంధించి రాష్ట్రం తీసుకునే ఏదైనా చర్య ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తే కోర్టు తప్పకుండా జోక్యం చేసుకుంటుందని వెల్లడించింది. ఈ సందర్భంగా పిటిషనర్‌ను ఉద్దేశించి ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మీరు ఎవరు? జాతీయ విద్యా విధానంతో మీకు సంబంధం ఏమిటి? ఈ విషయంలో ఎందుకు ఆసక్తి చూపుతున్నారని కోర్టు పిటిషనర్‌ను అడిగింది. తాను తమిళనాడుకు చెందినవాడినని, ఇప్పుడు దిల్లీలో ఉంటున్నట్లు పిటిషనర్ కోర్టుకు తెలిపారు. తమిళనాడు పాఠశాలల్లో హిందీ బోధించకపోవడం వల్ల హిందీని సులభంగా నేర్చుకోలేకపోతున్నానని ఆయన అన్నారు. పిటిషనర్ తమిళనాడుకు చెందినవాడు కావొచ్చని, అయినప్పటికీ అతను దిల్లీలో



నివసిస్తున్నారని, ఇక్కడ హిందీ నేర్చు కోవచ్చని జస్టిస్ పార్దివాలా అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్రం తీసుకునే ఏదైనా చర్య ఎన్ఈపీకి వ్యతిరేకంగా ఉంటే, కోర్టు జోక్యం చేసుకోవచ్చని కోర్టు చెప్పంది. అయితే ఈ పిటీషన్ లో అలాంటిదేమీ కనిపించలేదని వివరించింది. రాష్ట్రంలో ఎన్ఈపీని అమలు చేయబోమని ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెప్పారు. త్రిభాషా సూత్రం ప్రకారం హిందీని రుద్దే ప్రయత్నమని ఆయన అన్నారు.

# రుణాల కోసం పాకిస్థాన్ వెంపర్లాట

## 'ఎక్స్' ఖాతా హ్యాక్ అంటూ బుకాయింపు

**ఇస్లామాబాద్, మే 9:** భారత ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఎఫెక్ట్ పాకిస్థాన్‌పై తీవ్రంగానే పడింది. దీంతో పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. భారత్‌పై దుర్మార్గపు దాడులకు పాల్పడుతూ ఆర్థికంగా మరింత కిందికి దిగ జారిపోయింది. వాటి నుంచి బయటపడేందుకు అంతర్జాతీయ సంస్థల నుంచి రుణాల కోసం వెంపర్లాడుతోంది. తమకు ఆర్థిక సాయం చేయాలని సోషల్ మీడియా వేదికగా పోస్టుపెట్టింది. ఇందులో భారత్‌పై అక్కసు వెళ్లగక్కడంతో నెట్టింట విపరీతంగా విమర్శలు ఎదుర్కొంది. దీంతో తాము రుణాల కోసం ఏ పోస్టు చేయలేదని తమ 'ఎక్స్' ఖాతా హ్యాక్ అయిందని ప్రకటించడం గమనార్హం. దానిని సమర్థించుకొనేందుకు 'ఫ్యాక్ట్ చెక్' చేసినట్లు ఆ దేశ సమాచార శాఖ ఓ పోస్టు చేసింది. **పాకిస్థాన్‌కు రుణాలు ఇవ్వొద్దు: భారత్** పాకిస్థాన్‌కు అంతర్జాతీయ సంస్థల నుంచి ఎలాంటి రుణాలు రాకుం డా అడ్డుకొనేందుకు భారత్ తీవ్రంగా ప్రయ త్నిస్తోందని కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే భారత్ విధానం ఏమిటో విదేశాంగ కార్యదర్శి విక్రంమిస్రీ స్పష్టతఇచ్చారు. అంతర్జాతీయ మాని టరీఫండ్ (ఐఎంఎఫ్)తో భేటీ కానున్న నేప థ్యంలో పాక్‌'పోస్టులు' ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# మహిళా అధికారుల స్థైర్యాన్ని దెబ్బతీయకండి

## కేంద్రానికి సుప్రీం బెంచ్ చురకలు

**న్యూఢిల్లీ, మే 9:** స్వల్పసేవా కమిషన్ కింద ఎంపికయిన మహిళా ఆర్మీ అధికారులకు శాశ్వత కమిషన్ నిరాకరించడంపై దాఖలయిన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించింది. వారి స్థైర్యాన్ని దెబ్బతీయవద్దంటూ భారత్ పాక్ ఉద్రిక్త పరిస్థితులను పరోక్షంగా ప్రస్తావించింది. ప్రస్తుతానికి సర్వీసునుంచి విడుదలచేయొద్దని కేంద్రాన్ని ఆదేశించింది. వారు చాలా తెలివైన అధికారులని, మీరు వారి సేవలనువేరేచోట ఉపయోగించుకోవచ్చని, ఇది కోర్టుచుట్టూ తిరగాల్సి న సమయం కాదని, దేశానికి సేవచేయడానికి వారికంటూ మంచి స్థానం ఉందని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. విచారణలో కేంద్రం మీడియాకు తెలిపిన ఇద్దరు మహిళా అధికారుల్లో ఒకరైన కల్నల్ సోఫియా ఖురేషిగురించి ప్రస్తావించారు. ఇదే విషయంలో సోఫియా గతంలోసుప్రీంకోర్టును ఆశ్రయించారని ఇపుడు ఆమె దేశాన్ని గర్వపడేలాచేస్తున్నారన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్నకోర్టు తదుపరి విచారణవరకూ పిటిషన్లు వేసిన అధికారులను విడుదలచేయవద్దని ఆదేశాలు జారీచేసింది. ఆర్మీలో తమకూ శాశ్వత కమిషన్ అవకాశం కల్పిం చాలని మహిళా సైనిక అధికారులు కొన్నేళ్లపాటు న్యాయపోరాటంచేసారు. ఆ సందర్భంగాకల్నల్‌సోఫియా విజయపరంపర సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. ఆమె



తరపున అడిషనల్ సొలిసిటర్‌జనరల్‌ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. వారిని షార్ట్ సర్వీస్ నుంచి విడుదల చేయడానికి సంబంధించి ఎలాంటి స్టే ఉత్తర్వులు ఇవ్వవద్దని కోర్టును కోరారు. భారత సైన్యానికి యువ అధికారులు అవసరమని, ప్రతి ఏటా 250 మందిసిబ్బందికి మాత్రమే శాశ్వతకమిషన్ మంజూరు చేస్తున్నారన్నారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది ఆపరేషన్ సింధూర్‌గురించి సేవలను చూపుతూ మహిళలు ఆర్మీలో శాశ్వతకమిషన్‌కు అర్హులేనంటూ 2020 ఫిబ్రవరి 17న ఇచ్చిన తీర్పులో స్పష్టంచేసింది. అప్పటివరకూ ఆర్మీలో మహిళా అధికారుల సేవలనుషార్ట్‌సర్వీస్‌కమిషన్‌కే పరిమితంచేసారు. మహిళల శారీరక స్వభావాన్ని సామాజిక జీవన వాతావరణాన్ని సాకుగాచూపిస్తూ వారికి శాశ్వత కమిషన్ నిరాకరిస్తున్నారు. ఈ వాదనలను సమర్థించలేమని తాజాగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

# మురళీ నాయక్ వీర మరణం

# దేశం ఎన్నటికీ మరువదు

## వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్

**విశాఖపట్నం, మే 9, ప్రభాత వార్త :**

దేశ భద్రతలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన మురళీనాయక్ త్యాగాన్ని భారత దేశ ప్రజానీకం ఎన్నటికి మరువదని వీఎంఆర్డీయే చైర్మన్ ఎం.వీ. ప్రణవ్ గోపాల్ అన్నారు. దేశభద్రతలో తన ప్రాణాలను పణంగా పెట్టి వీరమరణం పొందిన మురళీనాయక్ త్యాగం దేశానికే గర్వ కారణమని అన్నారు. సత్య సాయి జిల్లా కు చెందిన యువకుడు మరణం ఈ దేశానికే తీరని లోటని, జవాన్ మురళి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నానని అన్నారు.

## మురళీ నాయక్ వీర మరణం బాధాకరం

**విశాఖపట్నం, మే 9, ప్రభాత వార్త :**

జమ్మూ కాశ్మీర్‌లోని ఇండియా-పాకిస్తాన్ యుద్ధభూమిలో సత్యసాయి జిల్లా పెనుకొండకు చెందిన మన తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం తీవ్ర బాధాకరమని వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు ఆవేదన వ్యక్తం చేశారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగం దేశానికే ఎంతో గర్వ కారణమని అన్నారు. ఆ కుటుంబానికి అయన లేని లోటు తీర్చలేనిదని, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నామని అన్నారు.

# విశాఖ విమానాశ్రయంలో

# అడుగడుగునా తనిఖీలు



**గోపాలపట్నం, మే 9, ప్రభాతవార్త:**

భారత్, పాకిస్థాన్ల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్న సందర్భంగా స్థానిక విశాఖ విమానాశ్రయంలో భద్రత ప్రమాణాలు దృష్ట్యా అడుగడుగున తనిఖీలు చేపడుతున్నారు. విమానాశ్రయ ఆవరణలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అలాగే ప్రయాణికులతో పాటు వచ్చే విజిటర్స్ ని కూడా మెటల్ డిటెక్టర్ సాయంతో తనిఖీ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో సిఐఎస్ఎఫ్ బృందాలు పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నేవీకి చెందిన విశాఖ విమానాశ్రయాన్ని మరింత కట్టుదిట్టమైన భద్రత చర్యలతో అనుక్షణం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నారు.

**మూడు గంటల ముందే:**

ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో దేశీయ ప్రయాణికులు విమాన ప్రయాణ సమయానికి మూడు గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని విమానయాన వర్గాలు ఆదేశాలు జారీ చేశారు. గతంలో మాదిరిగా ఉదాసీనంగా వస్తే కుదరదని కచ్చితంగా మూడు గంటల ముందే రావాల్సి ఉంటుందన్న ఆదేశాల నేపథ్యంలో ప్రయాణికులు కూడా ఈ మేరకు విమానాశ్రయాన్ని చేరుకుంటున్నారు.

# వీరుడా.... నీకు సెల్యూట్

**నర్సీపట్నం, మే 9, ప్రభాత వార్త :**

సైనికుడు మురళి నాయక్ మృతి విషాదకరమని, దేశ ప్రజల రక్షణ కోసం అశువులు బాసిన ఆ వీరునికి సెల్యూట్ అని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ శాసనసభ నియోజకవర్గంలోని గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్, జమ్మూకాశ్మీర్‌లో పాకిస్థాన్ సైన్యం జరిపిన బాంబు దాడిలో వీరమరణం పొందారని, దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ మృతి అత్యంత విషాదకరమని, ఆయన త్యాగం చిరస్థాయిగా గుర్తింపు పొందుతుందన్నారు. అమరవీరుడిగా నిలిచిన మురళి నాయక్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి సైనికుడి త్యాగం, దేశ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలుస్తుందని ఆయన అన్నారు.

# గతంలో యువతకు

# ఉద్యోగ అవకాశాలు లేవు

### మంత్రి లోకేష్ కృషి వలన యువతకు ఉపాధి

### దేశ రక్షణ కోసం మన సైనికులు విరోచితంగా పోరాడుతున్నారు

### హెూం మంత్రి అనిత

**పెందుర్తి, మే 9, ప్రభాత వార్త :**

మంత్రి లోకేష్ కృషి వలన రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పెందుర్తి నియోజకవర్గంలోని పి.యం.శ్రీ గవర్నమెంట్ హై స్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మేగా జాబ్ మేళా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదురైనట్టు గుర్తుచేశారు. ప్రస్తుతం ఎన్డియే ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాలను నిర్వహిస్తోందని తెలిపారు. రైతుల త్యాగాల వల్లే రాష్ట్రంలో కంపెనీలు స్థాపించబడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఐటీ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. రాబోయే ఏడాది కాలంలో పది వేల ఉద్యోగాలు విశాఖలో రావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంలో పహల్గామ్ ఘటనపై స్పందిస్తూ, ఎన్డియే ప్రభుత్వం తీవ్రంగా బాధపడిందని, భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ద్వారా గట్టి ప్రతిస్పందన ఇస్తోందని చెప్పారు. దేశ సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. జాబ్ మేళా సందర్భంగా పదోతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. చివరగా మంత్రి అనిత “నరేంద్ర మోదీ చేస్తున్న కృషికి మద్దతుగా వందేమాతరం” నినాదాలతో తన ప్రసంగాన్ని ముగించారు.

# విశాఖలో హై అలెర్ట్..!

## పోలీస్ నాఖాబందీ.. విస్తృతంగా తనిఖీలు



(7వ పేజీ నుంచి తరువాయి)

డా.శంఖబ్రత బాగ్చి, ఆదేశాల మేరకు గురువారం రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకూ నగరంలోని అన్ని ముఖ్యమైన కూడళ్ల వద్ద నాఖా బంధి , వాహన తనిఖీలు నిర్వహించారు.. నగర పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీలు నిర్వహించారు.,గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మద్యం సేవించి వాహనం నడపడం,నిర్లక్ష్యంగా డ్రైవింగ్,అధిక లోడ్ ఉన్న వాహనాలు, వాహన రికార్డుల పరిశీలన, ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు కట్టడికి, ముమ్మర తనిఖీలను చేపట్టారు.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, లాడ్జిలు , ఇతర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, లాడ్జిలతో పాటుగా 42 ముఖ్య కూడళ్లలో జరిపిన తనిఖీలలో 1942 వాహనాలను సోదాలు చేశారు. ఈ తనిఖీలలో సరైన రికార్డులు లేని 5 వాహనాలను సీజ్ చేశారు., 31 హెల్మెట్లు లేని ద్విచక్రవాహనదారులపై, 9 డ్రంక్ అండ్ డ్రైవ్ లపై, ఇతర 4 మోటార్ వెహికల్ కేసులు నమోదు చేశారు.

# రౌడీల దాష్టీకం



(7వ పేజీ నుంచి తరువాయి)



కొంత స్థలాన్ని కొనుగోలు చేసి ఆ స్థలంలో ఓ గదిని నిర్మించుకున్నారు. ఆస్థలానికి సమీపంలోనే మరో వ్యక్తి కూడా భూమి కొనుగోలు చేసి గెస్ట్ హౌస్ నిర్మించారు. రెండు భవనాల వద్ద చెరో వాచ్మెన్ కాపలాగా ఉన్నారు. శుక్రవారం తెల్లవారుజామున రెండు లారీలు,ఒక పొక్లైనర్, ఐదు కార్లలో వచ్చి వాచ్మన్లను వాహనాల్లో తీసుకుపోయారు. సరఫరాను నిలిపి వేయించి, సీసీ విద్యుత్ కెమెరాల్ని పీకేసి, గెస్ట్ హౌస్ తో పాటు అక్కడి కూడా కూలదోయించేశారు. వారొచ్చిన వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేవని, వాటి స్థానంలో తెల్ల కాగితాలు అంటించి ఉన్నాయనివాచ్మన్లు శివ, బెండయ్య చెబుతున్నారు.ఫోన్లు లాక్కున్న దుండగులు వాచ్మన్ల వద్ద ఉన్న ఫోన్లను దుండగులు లాక్కుని, వారినితమ కార్లలో ఎక్కించుకుని తెల్లారేదాకా తిప్పారని వాచ్మన్లు తెలియజేశారు. దీంతో తాము పోలీసులకు ఫిర్యాదు చేసామని బాధితులు తెలిపారు.. దీనిపై పీఎంపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

## విజయవంతంగా మూడో రోజు ముగిసిన

# టీడీపీ శిక్షణ తరగతులు

(7వ పేజీ నుంచి తరువాయి)

మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ నాయకులు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి నేతలను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారం కోసమో ఆర్థిక లాభాలకోసమో రాజకీయాల్లోకి ఎవరూ రాకూడదని, రాజకీయ నాయకుడు అంటే ప్రజలకు సేవకుడై ఉండాలి. ప్రజల సేవే పరమాత్మ సేవగా భావించి రాజకీయాల్లో రాణించే వ్యక్తులే ప్రజల హృదయాలను గెలుచుకొని శాశ్వతంగా రాజకీయాల్లో మనగలరని అన్నారు. ప్రజలే దేవుళ్ల ప్రజా స్వామ్యమే దేవాలయం అనే నినాదంతో పుట్టిన పార్టీ టీడీపీ. ప్రజలు కూడు గుడ్డ నీడకోసం అల్లాడకూదని.. నాడు అన్న ఎన్టీఆర్ మహెూన్నతమైన ఆశయంతో ముందు సాగి.. పేదల ఉన్నతికి, వారి ప్రగతికి ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టారు. కర్షకులు, కార్మికులకు అక్కచెల్లెమ్మలకు పెద్ద పీట వేస్తూ.. విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. మహిళలకు ఆస్తిలో సగభాగంతో పాటు.. 33శాతం రిజర్వేషన్ కల్పించి సమాజంలో స్త్రీలకు సరైన గుర్తింపును ఇచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని, అన్నగారి ఆశయాలను కొనసాగిస్తూ నవనిర్మాణ సమాజానికి పెద్దపీట వేస్తూ.. నాడే విజన్ 2020 తో ఐటీ విప్లవాన్ని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తీసుకు వచ్చి హైదరాబాద్ ను ఐటీకి మేటిగా చంద్రబాబు నాయుడు నిలిపారని అన్నారు. నేడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 30 లక్షలకు పైగా రైతులు బిడ్డలు సాఫ్ట్ వేర్ లై హైదరాబాద్ లో ఉద్యోగాలు చేస్తున్నారంటే అది చంద్రబాబు నాయుడు ముందు చూపు అని, నేడు ప్రపంచాన్ని ఐటీ శాసిస్తుందని, రాబోయే రోజుల్లో ఏఐ ఏలుతుందని అన్నారు. ముందు చూపు లేని నాయకుడు.. మంచి సమాజం నిర్మిద్దామన్న ఆలోచనలు లేని నాయకులు వారి స్వాలాభాలకోసం ఆలోచిస్తే.. చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమానికి.. ప్రగతి కోసం ప్రతినిత్యం పరితపిస్తారని, దీనికి ఉదాహరణే విజన్ ఏ 2047 స్వర్ణాంధ్ర అన్నారు. ఉగ్రమూకల కంటే భయంకరమైన ఫేక్ నాయకులు నాడు బాబాయిని గొడ్డలి వేటుకు బలిచేసి.. అబద్దాలను ప్రచారం చేసి అధికారం చేపట్టారని, రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని అన్నారు. దోచుకో దాచుకో తినుకో సూత్రాలతో దుష్ట చతుష్టయాలు రాష్ట్రంపై పడి.. ప్రకృతి వనరులతో పాటు ప్రజలను ఇష్టానుసారంగా దోచుకున్నారని, ప్రశ్నించిన ప్రజల పీకలు కోశారని అన్నారు. అందుకే వారికి 11సీట్లు ఇచ్చి కర్రుతో కాల్చి వాతపెట్టిన ఫేక్ నేతల బుద్ధి మారడంలేదు. అబద్దాలను ప్రచారం చేయడం ఆపడం లేదు. అబద్దాలను నమ్ముకున్న నాయకులు ఎప్పుడైన అధ:పాతాళంలో పడిపోవాల్సిందేనని అన్నారు. ఇప్పటికే ఆర్థిక నేరగాల్లు ఒక్కొక్కరు కటకటాల్లోకి ప్రయాణం కడుతున్నారు. రాష్ట్రాన్ని నిలువుగా దోచున్న నేతలను ఉరితీసినా పాపంలేదు. చైనా లాంటి దేశంలో ఆర్థిక నేరగాళ్లకు ఉరిశిక్షలు వేస్తున్నారు. మన దేశంలో కూడా అటువంటి శిక్షలు అమలు చేస్తేనే దోపిడీ దారులు ఊపిరాడక చస్తారని అన్నారు. పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి, చంద్రబాబు నాయుడు ఆశయాలను కొనసాగిస్తూ.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి.. భావితరాల భవిష్యత్ కోసం, ప్రగతిశీల సమాజం కోసం, నవ నిర్మాణ సమాజం కోసం టీడీపీ శ్రేణులు కంకణబద్ధులై పనిచేయాలని అన్నారు. దుర్మార్గం, దౌర్జన్యాలను ఎండగడుతూ.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను తిప్పి కొడుతూ.. ఉద్వేగబరితమైన పోస్టులతో కాకుండా.. నైతికంగానే దుష్ట నేతలకు బుద్ధివచ్చేలా సమాధానాలు చెబుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొంటూ ప్రజా రంజక పాలనకు ప్రతిఒక్కరం కలిసిగట్టుగా పనిచేద్దాం. ప్రజలకు ఆదర్శంగా నిలుద్దామని అన్నారు.

## గణబాబుకు ఘనంగా

# శుభాకాంక్షలు

(7వ పేజీ నుంచి తరువాయి)

చేసుకుంది. శుక్రవారం ఉదయం నుంచి నియోజకవర్గంలో పాటు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కూటమి పార్టీ నేతలు గణబాబుని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నగర మేయర్ పీల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బి రమణ, ఎస్ రాజశేఖర్ తదితరులతో పాటు వివిధ వార్డుల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ శ్రేణులు హాజరై పుష్పగుచ్ఛాలను, పూలదండలను అందించి శాలువాలతో సత్కరించారు. సింహాచల దేవస్థానం పురోహితులు వేదమంత్రాలతో గణబాబుని ఆశీర్వదించారు. పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ కేకులను గణబాబు కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. గోపాలపట్నం పెట్రోల్ బంక్ వర్తక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ముప్పై పడకల ఆసుపత్రిలో రోగులకు ఆహారం పంపిణీ చేశారు. స్థానిక నేతలు ఆంధ్ర రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్నాడ రమణారావు, జిల్లా గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ, మల్ల సతీష్, అయితంశెట్టి కోటేశ్వరరావు, అయితంశెట్టి శెట్టి గోపి, పలివెల రాము, ముక్కా రఘు తదితరులు గణబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

## విశాఖలో వాటర్ స్పోర్ట్స్‌కు

# పూర్వవైభవం

### శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు




**విశాఖపట్టణం, మే 9, ప్రభాత వార్త :**

గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విశాఖ రుషికొండ ప్రాంతంలో నిర్వీర్యమైన వాటర్ స్పోర్ట్స్ కు పూర్వవైభవం చేకూరుస్తున్నామని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. రుషికొండలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కెనాయింగ్ అండ్ కయాకింగ్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపును శుక్రవారం ఆయన ప్రారంభించారు. తొలుత వాటర్ స్పోర్ట్స్ నిర్వహిస్తున్న డీఎస్ఏ ల్యాండ్ ఔపరిశీలన అనంతరం కయాకింగ్ క్రీడాకారులతో కలిసి బోట్ రేసింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ విశాఖ వేదికగా వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధి చేయాలని 2002లోనే అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు భావించారని, తక్షణమే ఆచరణలో పెట్టడంతోపాటు 2019 వరకూ సమర్థవంతంగా వాటర్ స్పోర్ట్స్ నిర్వహించామన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కారణంగా వాటర్ స్పోర్ట్స్ నిర్వీర్యమైందన్నారు. డీఎస్ఏ పరిధిలోని వాటర్ స్పోర్ట్స్ నిర్వహణకు కేటాయించిన స్థలాన్ని సైతం సైకో జగన్ కబ్జా చేసి ఆక్రమణలకు పాల్పడటం దారుణమన్నారు. కూటమి రాకతో వాటర్ స్పోర్ట్స్ కు పూర్వవైభవం చేకూరుస్తున్నామని, శాప్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టాక వాటర్ స్పోర్ట్స్ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే రుషికొండలోని డీఎస్ఏ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో విశాఖలో వాటర్ స్పోర్ట్స్ ను అభివృద్ధి చేస్తున్నామని, అతి త్వరలోనే అత్యుత్తమ క్రీడావసతులు కల్పిస్తున్నామన్నారు. డీఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును సద్వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా వాటర్ స్పోర్ట్స్ లో విశాఖ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులు రాణించాలని సూచించారు. వాటర్ స్పోర్ట్స్ కేవలం క్రీడ మాత్రమే కాదని, ఆపత్కాలంలో ప్రాణాలను కాపాడే బాధ్యతాయుతమైన గొప్ప వరమన్నారు. అలాగే కెనాయింగ్ అండ్ కయాకింగ్ లో ఉన్న 11 క్రీడలను విశాఖలో నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వాటర్ స్పోర్ట్స్ లో రాణించే క్రీడాకారులకు భద్రతా దళాల్లోనూ మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. రానున్న రోజుల్లో వాటర్ స్పోర్ట్స్ పేరు చెబితే విశాఖపట్టణమే గుర్తొచ్చేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్డిఓ జూన్, కెనాయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ బలరామ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే...

## నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిందే

### జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాద్

**పెందుర్తి, మే 9, ప్రభాత వార్త :**

పుష్కలంగా ఉన్న ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే... యువత తప్పకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రధానంగా సాఫ్ట్ స్కిల్స్ పై దృష్టి సారించాలని, బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని హితవు పలికారు. యూట్యూబ్ లు, ఇన్ స్టాలు చూసి ఎంటర్ ప్రెన్యూర్లం అయిపోతాం.. కంపెనీలు స్థాపిస్తామని ఉవ్విల్లూరుతున్న చాలా మంది విజయ సాధనలో విఫలమవుతున్నారని, దానంతటికీ కారణం నైపుణ్యాలు లేకపోవటమేనని గుర్తు చేశారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు సారథ్యంలో పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ సాధనలో యువత చొరవ చూపాలని, నైపుణ్యాలను పెంపొందించుకోవటంలో ప్రధానంగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు ప్రతి ఇంటి నుంచీ ఒక ఎంటర్ ప్రెన్యూర్ తయారు కావాలని, పేదరికం లేని సమాజం స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రస్తుతం ఉద్యోగాలకు కొదవ లేదని, నైపుణ్యాలు ఉంటే ఉద్యోగాలు యువత సొంతమని కలెక్టర్ అన్నారు. కంపెనీల అవసరాలకు తగిన విధంగా యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవాశ్యకత ఉందని పేర్కొన్నారు. స్కిల్ ఉంటే ఏ కంపెనీ కూడా మిమ్మల్ని వదులుకోదని యువతను ఉద్దేశించి అన్నారు. పెందుర్తి పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా జాబ్ మేళాలో 2,825 ఉద్యోగ ఖాళీలతో 44 కంపెనీలు ముందుకు వచ్చాయని వివరించారు. నిరుద్యోగ యువత సౌకర్యార్థం జిల్లాలో మరిన్ని ఉద్యోగ మేళాలు నిర్వహిస్తామని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే పట్టుబట్టి అధిక కంపెనీలు భాగస్వామ్యం అయ్యేలా కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి చాముండేశ్వరరావు, ఉపాధి కల్పనా అధికారి సుబ్బిరెడ్డి, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.



# ఏపీ నుంచి కొత్త విమాన సర్వీసులు

**విశాఖపట్నం, మే 9, ప్రభాత వార్త :**
ఏపీ ప్రజలకు నిజంగా ఇది శుభవార్త. ఏపీ నుంచి త్వరలో కొత్త విమాన సర్వీసులు ప్రారంభం కానున్నట్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన సర్వీసుల విస్తరణ ద్వారా రాష్ట్రమంతటా కనెక్టివిటీని పెంచేందుకు కొత్త విమానాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విశాఖ - అబూదాబి మధ్య జూన్ 13 నుంచి, విశాఖ - భువనేశ్వర్ సర్వీసు జూన్ 12 నుంచి, విశాఖ - బెంగుళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్ప్రెస్ సర్వీసులు జూన్ 2 నుంచి ప్రారంభం అవుతాయని ఆయన తెలిపారు.


విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 10 మే 2025



# రౌడీల దాష్టీకం

**బీచ్ రోడ్,రామానాయుడు స్టూడియో సమీపంలో అర్ధరాత్రి విధ్వంసం**

**వాచ్మెన్ లను కిడ్నాప్ చేసి భూ ఆక్రమణకు ప్రయత్నం**

**పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు**



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**
ప్రశాంత విశాఖ నగరంలో రౌడీలు దాష్టీకం ప్రదర్శించారు.. అర్ధరాత్రి ఓ ప్రైవేట్ ల్యాండ్ లో దుశ్చర్యకు పాల్పడ్డారు.. గెస్ట్ హౌస్, కాంపౌండ్ వాల్ కూల్చివేసి..కరెంట్ వైర్లు కత్తిరించి, సీసీ కెమెరాల ధ్వంసం చేశారు.. ఈ సంఘటన నేపథ్యంలో విశాఖలోని శాంతిభద్రతల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.. వివరాల్లోకి వెళ్తే రామానాయుడు స్టూడియో సమీపంలోని పిట్టా రాజేష్ అనే వ్యక్తి

తరువాయి 6లో..

# విశాఖలో.. హై అలెర్ట్..!

## పోలీస్ నాఖాబందీ.. విస్తృతంగా తనిఖీలు

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**
పాకిస్థాన్‌తో యుద్ధం నేపథ్యంలో నగర పోలీసులు అప్రమత్తమయ్యారు.నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత ఆదేశక మేరకు నగర వ్యాప్తంగా పోలీసులు శుక్రవారం రాత్రి నాకాబంది నిర్వహించారు.. విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. రికార్డులతోపాటు వాహనంలో ఉన్నవారి వివరాలను పరిశీలించారు. ముఖ్యంగా విశాఖలోని సముద్ర తీర ప్రాంతాలన్నీ పోలీసులు తమ ఆధీనంలో తీసుకొని తనిఖీలు నిర్వహించారు..



**రైల్వే స్టేషన్,ఆర్టిసి కాంప్లెక్స్ ను జల్లెడ పడుతున్న పోలీసులు**

యుద్ధం నేపథ్యంలో ముమ్మరంగా నగరంలో పోలీసుల తనిఖీలు నిర్వహించారు. రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్ తో పాటు పలు ప్రాంతాలను పోలీసులు జల్లెడ పట్టారు. ప్రయాణికుల బ్యాగుల తనిఖీ, ఎక్కడికి వెళ్తున్నారు అనే వివరాల పై ఆరా తీశారు. ఈ తరుణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అప్రమత్తం చేస్తున్నట్టు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. విశాఖ నగరంలోని అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు తిరుగుతున్నట్టు గుర్తించినట్టయితే తమకు సమాచారం అందించాలని ప్రజలకు పోలీసులు కోరారు. అలాగే గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడంలో భాగంగా వాహనాలను కూడా తనిఖీలు చేశారు. కొరియర్ కేంద్రాలలో వస్తువులు ఎగుమతి, దిగుమతి వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. ప్రతి వస్తువును క్షుణ్ణంగా పరిశీలించి డెలివరీ కు పంపించాలని కొరియర్ యాజమాన్యంకు సూచించారు. హోటల్, లాడ్జీ గదుల్లో బస చేస్తున్న వారి వివరాలు, వారి ఆధార్‌కార్డులు కూడా తనిఖీలు చేశారు. కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే తమకు సమాచారం అందించాలంటూ హోటల్, లాడ్జీల సిబ్బందిని పోలీసులు ఆదేశించారు.



**42 ముఖ్య కూడళ్లలో తనిఖీలు**

నగర పోలీసు కమీషనర్

తరువాయి 6లో..

## విశాఖ విమానాశ్రయంలో అడుగడుగునా తనిఖీలు



- వార్త 6లో..

## వీరుడా.. నీకు సెల్యూట్



- వార్త 6లో..



## గతంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేవు

**మంత్రి లోకేష్ కృషి వలన యువతకు ఉపాధి**

**దేశ రక్షణ కోసం మన సైనికులు వీరోచితంగా పోరాడుతున్నారు**

**హోం మంత్రి అనిత**

6 లో..

# విజయవంతంగా మూడో రోజు ముగిసిన టీడీపీ శిక్షణ తరగతులు



**దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా**

**విశాఖపట్నం, మే 9, ప్రభాత వార్త :**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనాయకులు నారా లోకేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ కార్యక్రమం మూడో రోజు విజయంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,

తరువాయి 6లో..



## అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే... నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిందే

**జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాద్**

6 లో..

## గణబాబుకు ఘనంగా శుభాకాంక్షలు

**పోటెత్తిన అభిమానులు, పార్టీ శ్రేణులు**



**గోపాలపట్నం, మే 9, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వ విప్, విశాఖపట్నం నియోజకవర్గ శాసన సభ్యుడు పి జి వి ఆర్. నాయుడు (గణబాబు) జన్మదినం సందర్భంగా గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో పండగ వాతావరణం చోటు

తరువాయి 6లో..

## మురళీ నాయక్ వీర మరణం దేశం ఎన్నటికీ మరువదు

**వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్**



6 లో..



## మురళీ నాయక్ వీర మరణం బాధాకరం

6 లో..

# దేశీయ విత్తనాలతో పండే పంటలే ఆరోగ్యకరం

**దేశీయ విత్తనాల పునరుత్పత్తికి సహకరించండి - మన పొట్ట చెత్త బుట్ట కాదు**

**మన ఆరోగ్యం మన చేతుల్లోనే - జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం**



**విశాఖపట్నం, మే 9, ప్రభాతవార్త**

దేశీయ విత్తనాలతో పండె పంటలే ఆరోగ్యకరం అని గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం విశాఖపట్నం, ద్వారకా నగర్ లోని పౌర గ్రంధాలయం లో వరికంకుల గుత్తులు తోరణాలు తయారు చేయడం మీద శిక్షణ , విత్తనాల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూరగాయలు , ఆకుకూరల విత్తనాలు 130 రకాలు ప్రదర్శన లో ఏర్పాటు చేసామన్నారు. దేశీయ విత్తనాల సేకరణ, పునరుత్పత్తికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మన పొట్ట చెత్త బుట్ట కాదని ఆరోగ్య కరమైన ఆహారం భుజించాలి అని కోరారు.దేశంలో 10 వేల సంవత్సరాల క్రితం నుంచి విత్తనాలు దాచుకుంటూ వస్తున్న వారి వద్దకు వెళ్ళి ఈ దేశియ విత్తనాలు సేకరించడం జరుగుతుంది అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది అన్నారు.

ఈ కార్యక్రమంలో బయొడైవర్సిటీ బోర్డు రీజనల్ ఎగ్జిక్యూటివ్ జానకీ రావు, జివిఎంసి ఎస్ ఆర్ యు ప్రతినిధులు దివ్య, ప్రమీల, మంగరాజు, ఎవిఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అర్చన, ఎస్ ఎఫ్ ఎస్ విద్యా సంస్థ అధ్యాపకులు శివ లక్ష్మి, వనమాలి సిటిజి అడ్మిన్ మళ్ళ సరిత, వనమాలి ఇన్చార్జి లు ఆత్మాంబిక , రేఖ, ఉష, మినియేచర్స్ ఇన్చార్జి రమాదేవి, గ్రీన్ వాలంటీర్లు జె రాజేశ్వరి ఐ కృష్ణ కుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు.

# చదువుతో పాటు యువత క్రీడల్లో దృష్టి సారించాలి

**13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత**



**ఆరిలోవ మే 9 ప్రభాతవార్త**

చదువుతో పాటు యువత క్రీడల్లో దృష్టి సారించాలని 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత అన్నారు. ఈ మేరకు స్థానిక 13వ వార్డు ఆరిలో ఆఖరి బస్ స్టాప్ వద్ద టైక్వాడ్ సమ్మర్ క్లాసులలో ఆమె చేతులు మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 5వ తేదీ నుండి 31 వరకు వేసవి శిక్షణ శిబిరాలు జరుగుతాయని, ఈ శిబిరాల్లో క్రీడలతో పాటు పిల్లలు నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేలా శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో కూడా దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఆలీ, సానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు, పార్టీ నాయకులు ట్రావెల్స్ రాజు,అప్పారావు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

**50వ వార్డులో గెడ్డ శుభ్రత పనులు**

# పరిశీలించిన సనపల వరప్రసాద్





**మాధవధార :మే 09 ప్రభాతవార్త**

జీవీఎంసీ 50వ వార్డు వంశీ నగర్ లో గతవారం కురిసిన వర్షాలకి గెడ్డ పొంగిపొర్లింది.గత వారం రోజులుగా గెడ్డ పొంగి పొర్లడంతో ప్లాస్టిక్ వ్యర్థాలు గెడ్డలో నిలిచిపోయి ఆ దుర్గంధంతో చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. గెడ్డ ఎగువ ప్రాంతం నుంచి ప్రజలు గెడ్డలో చెత్త వేయడం వల్ల వంశీ నగర్ వద్ద చెత్త పెరిగిపోయి మురికి నీరు ప్రవాహం ఆగిపోయింది.ఈ విషయంపై 50వ టిడిపి అధ్యక్షులు,విశాఖ పార్లమెంటరీ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ స్పందించి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, అధికారుల దృష్టికి ఆయన తీసుకువెళ్లారు. ఈ ఘటనపై ఇప్పటికే పలుమార్లు అధికారులు పర్యటనలు చేసి సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికి గెడ్డ శుభ్రం కాకపోవడంతో రాజమండ్రి నుంచి ప్రత్యేక బృందాలు శుక్రవారం గెడ్డ ప్రాంతానికి చేరుకున్నాయి. ప్రత్యేక బృందాలు గెడ్డలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ విషయంపై 50వ టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్ గెడ్డ శుభ్రత పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వార్డు ప్రజలు చెత్తా,చెదారం గెడ్డలో వేయొద్దని, పారిశుధ్య కార్మికులకు అందజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జోన్ 5 ఏఎంహెచ్వో సునీల్,ఎస్ఎస్ జనార్దన్,సానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్,ఏఈ సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్ రఘు,జివిఎంసి సిబ్బంది ఉన్నారు.

**మత్స్యపరిశ్రమ**

# అభివృద్ధికి సహకరించాలి

**మంత్రి అచ్చంనాయుడుకు మరపడవల సంఘం వినతి**



**విశాఖపట్నం, మే 9.ప్రభాతవార్త**

విశాఖపట్నంలోని ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి కె.అచ్చంనాయుడును శుక్రవారం విజయవాడలో కలిసి మత్స్యపరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు.మత్స్యకారుల సేవలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల జీవన భృతిని అన్సీజన్ ప్రారంభంలోనే ఇచ్చినందుకుగాను మర్యాదపూర్వకంగా మంత్రిని శాలువా, జ్ఞాపికతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ సిఫారసు చేసిన పత్రాలను మంత్రికి అందజేసారు.వంశీకృష్ణ శ్రీనివాస్ సిఫార్సు చేసిన పత్రంలో పెండింగ్లో ఉన్న ఆయిల్ సబ్సిడీ మొత్తం చెల్లింపు,కాలిన, మునిగిన బోట్ల యజమానులకు నష్టపరిహారం,డీజిల్ ఆయిల్ సబ్సిడీ లీటర్ కు ప్రస్తుతం ఉన్న తొమ్మిది రూపాయల నుండి 15 రూపాయల వరకు పెంచాలన్నారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి అన్నింటినీ దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. ఫిషింగ్ హార్బర్లో జరుగుతున్న అభివృద్ధి,మత్స్య పరిశ్రమ, మత్స్యకారులకు అవసరమగు సదుపాయాలు కల్పించాలని అసోసియేషన్ కోరింది. ఈ వారంలో ఫిషింగ్ హార్బర్ సందర్శించి కూటమి ప్రభుత్వం తరఫున అన్ని వసతులు కల్పించి మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తామని మంత్రి పేర్కొన్నారు. మంత్రిని కలిసిన బృందములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మర పడవల సంఘం అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు, గౌరవ అధ్యక్షులు పి సి అప్పారావు, ప్రధాన కార్యదర్శి సురపతి నర్సింగరావు, కార్యదర్శి మున్నం బాలాజీ,ఆర్గనైజింగ్ కార్యదర్శి గనగల రాజేష్ తదితరులు ఉన్నారు.

**వైభవంగా అనంతుని ఆలయ సంప్రోక్షణ,**

# శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు

**భారత సైన్యానికి శక్తినివ్వాలని అనంతునికి గంటా పూజలు.**

**అనంతుని నామంతో మారుమోగిన పద్మనాభం.**









**పద్మనాభం, మే 9,ప్రభాతవార్త:**

పద్మనాభం పుణ్యక్షేత్రంలో కొండపై వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయ సంప్రోక్షణ, శిఖర ప్రతిష్ఠా మహోత్సవాలను శుక్రవారం ఆలయ ఈ ఓ నానాజీబాబు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం అనంతరం అర్చకబృందం ముహూర్తం ప్రకారం ఆలయ శిఖరంపై కలశంను ప్రతిష్ఠించారు.అనంతరం ఆలయ గర్భగుడిలో వేంద మంత్రాలతో సంప్రోక్షణ చేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అరవై లక్షల రూపాయలతో పునఃనిర్మించిన ఆలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గంటాతో పాటు కంకణదారులైన గుప్త,పద్దు, దంపతులకు స్వామివారి మొదటి దర్శనం కల్పించారు. అలాగే మాజీ వుడా చైరపర్సన్ అక్కరమాని విజయనిర్మల,వెంకటరావు ,భక్తులు స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ పద్మనాభుని క్షేత్రాన్ని దివ్యక్షేత్రంగా తీర్చిదిద్దితారని,అలాగే మెట్లమార్గంను అభివృద్ధి చేస్తారని అన్నారు.ఐదుకోట్లతో నిర్మించిన ఘాట్ రోడ్డును ఆయన ప్రారంభించారు.కొండ దిగువ నుండి ఎంపీపీ రాంబాబు ఏర్పాటు చేసిన మినీవ్యాన్లు ద్వారా భక్తులను కొండపైకి తరలించారు.అనంతుని నామంతో పద్మనాభం క్షేత్రం మారుమోగింది. అయితే ఆలయ ప్రతిష్ఠ జరిగినపుడు ఆలయ శిఖరంపై అనంతుని వాహనమైన గరుడుపక్షి కూడా ప్రదక్షిణలు చేసింది.అలాగే తాలాడ పద్దు భక్తులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, టీడీపీ అధ్యక్షుడు రమణ, ఎంపీటీసీ లక్ష్మీనాయుడు, నాయకులు దాము, ఎర్రినాయుడు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ మండలిలో సర్వసభ్య సమావేశం



**గాజువాక,మే 09,ప్రభాతవార్త:**

సిపిఐ పశ్చిమ నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం మల్కాపురం గ్రామ మండలిలో శుక్రవారం జరిగింది. సిహెచ్ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత న జరిగిన ఈసమావేశంలో శనివారం జరగబోయే విశాఖ జిల్లా 25వ మహాసభకు ప్రదర్శనగా కంచరపాలెం మెట్టు నుంచి ఐటిఐ జంక్షన్ వరకు జరుగుతుందని, ఈ ప్రదర్శనకు సభ్యులందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. పట్టణాల్లో రెండు సెంట్లు పల్లెల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ టీడ్కో ఇల్లులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పశ్చిమ నియోజకవర్గం నూతన కార్యదర్శి గా కాంద్రేగుల సత్యాంజనేయ, పశ్చిమ నియోజకవర్గం సహాయ కార్యదర్శి గా గుడాల రాంబాబును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతిన రాము,విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ,జోనల్ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపద్మనాభస్వామిని దర్శించుకున్న**

**వైసీపీ ఇన్‌ఛార్జి మజ్జి చిన్నశ్రీను, విశాఖ అధ్యక్షుడు కె కె.రాజు**



**పద్మనాభం,మే 8,ప్రభాతవార్త:**

పద్మనాభ పుణ్యక్షేత్రంలో శుక్రవారం జరిగిన అనంతపద్మనాభస్వామి ఆలయ సంప్రోక్షణ, శిఖర ప్రతిష్ఠా మహోత్సవాలకు హాజరైన భీమిలి వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్నశ్రీను, విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడు కె.కె.రాజు స్వామివారిని దర్శించుకొని విశేష పూజలు చేసారు. అలాగే పాకిస్థాన్ కి భారతకు మద్య జరుగుతున్న యద్దం విజయవంతం కావడానికి భారత సైన్యానికి అనంతమైన శక్తిని ఇవ్వాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు.వైసీపీ ప్రభుత్వంలో ఆలయం, ఘాట్ రోడ్డు అభివృద్ధికి కోట్లాది రూపాయలు విడుదల చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు, భీమిలి మండల వైసీపీ అధ్యక్షుడు గాడు శ్రీను , సన్యాసినాయుడు, చైతన్య,అప్పారావు, గోవింద, పాల్గొన్నారు.

# గంటా చేతుల మీదుగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవం...

**భీమునిపట్నం మే 9 ప్రభాతవార్త :**



భీమునిపట్నం మండలం మజ్జివలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీలాపు. సూర్యనారాయణ ఆధ్వర్యంలో భీమిలి రూరల్ మండలంలో 16 పంచాయతీలకు సంబంధించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి మండలం పరిధిలోగల 16 గ్రామ సచివాలయాలలో బీసీ కార్పొరేషన్ ద్వారా ఆన్ లైన్లో నమోదు చేసుకున్న మహిళలు అందరికీ కూడా మజ్జివలస కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత కుట్టుమిషన్ శిక్షణ టైలరింగ్ కేంద్రం ద్వారా శిక్షణ ఇచ్చి, వారికి ఉచితంగా కుట్టుమిషన్లను ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందనీ, కావున గ్రామాల్లో ఉన్న మహిళందరూ కూడా వారి యొక్క పేర్లను నమోదు చేసుకొని ఉచిత కుట్టు మిషన్ టైలరింగ్ నేర్చుకొని తద్వారా మహిళలు లబ్ది పొందగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గాడు.వెంకటప్పుడు, ఎంపీడీవో హనుమంతరావు, పంచాయతీ విస్తరణ అధికారి రమేష్ నాయుడు, రెవెన్యూ అధికారులు,బిసి కార్పొరేషన్ అధికారులు, మండల అధికారులు మాజీ జెడ్పిటిసి సరగడ. అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గుడ్డాల.ఎల్లయ్య, గాడు. తాతినాయుడు, మజ్జి వెంకటరావు, మజ్జివలస కూటమి సభ్యులు,సర్పంచ్ టి.ఆదిలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు గ్రామ ప్రజలు, సచివాలయం సిబ్బంది అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు


**కెనరా బ్యాంక్ Canara Bank**

ప్రాంతీయ కార్యాలయం : విశాఖపట్నం-1 #9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
చటపర్తి బంగారమ్మ, భర్త : సి హెచ్. వి. రాజు, డి.నెం.29-46-1, SBI కాలనీ, ఎదురుగా, న్యాయమూర్తి కోర్టు, దాబాగార్డెన్స్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, మహారాణిపేట బ్రాంచ్ నుండి చటపర్తి బంగారమ్మ పొందిన ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ప్రస్తుత తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు (అదనపు ఛార్జీలతో కలిపి) |
|---|---|---|---|
| Housing Finance A/c. No. 6209619000014 | 08-03-2017 తేదీన రూ.22,50,000/- | రూ.15,94,215.17 | 9.1% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 31-12-2024 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.15,94,215.17/- (అక్షరాల పదిహేను లక్షల తొంభై నాలుగు వేల రెండు వందల పదిహేను రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా యొక్క పరిధి, మధురవాడ యొక్క రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, బక్కన్నపాలెం గ్రామం యొక్క సర్వే నెం.27 భాగం ప్రకారం మొత్తం విస్తీర్ణం 311 చ॥గ॥లలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 38.87 చ॥గ॥లు లేదా 32.50 చ॥మీ॥లు స్థలం నందు లే-అవుట్‌లోని ప్లాట్ నెం.18 తో ఉన్న "రోషిణి రెసిడెన్సీ" నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో 1050 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) స్లాబ్ లెవెల్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.101 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో కలదు. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.17, **దక్షిణం:** ప్లాట్ నెం.1, **పడమర :** సిద్ధార్థనగర్ లేఅవుట్, **ఉత్తరం:** 30 అ॥ వెడల్పు రోడ్డు. **గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.101 యొక్క హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** కామన్ కారిడార్. టైటిల్ హోల్డర్ పేరు: చటపర్తి బంగారమ్మ.

తేది: 07.05.2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

RACPC-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**స్వాధీనత ప్రకటన**

(రూల్-8(1) ప్రకారం) (చర/స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. రావుగుంట దొరై స్వామి ప్రభాకర్,** తండ్రి : ఆర్. దొరైస్వామి, డి.నెం.39-11-12/1/1, మొదటి అంతస్తు, మురళీ నగర్, విశాఖపట్నం - 530007. **వేరొక చిరునామా: రావుగుంట దొరై స్వామి ప్రభాకర్,** తండ్రి : ఆర్. దొరై స్వామి, ఫ్లాట్ నెం.502, 4వ అంతస్తు, సత్యం ఎక్సోటికా, తారకరామ నగర్, పిల్లకోమటివానిపాలెం, మధురవాడ, విశాఖపట్నం - 530048. **2. శ్రీమతి శ్రీ లక్ష్మీ గంగా భవాని రావుగుంట,** భర్త: రావుగుంట దొరైస్వామి ప్రభాకర్, డి.నెం.39-11-12/1/1, మొదటి అంతస్తు, మురళీ నగర్, విశాఖపట్నం - 530007. **వేరొక చిరునామా: శ్రీమతి శ్రీ లక్ష్మీ గంగా భవాని రావుగుంట,** భర్త : రావుగుంట దొరైస్వామి ప్రభాకర్, ఫ్లాట్ నెం.502, 4వ అంతస్తు, సత్యం ఎక్సోటికా, తారకరామ నగర్, పిల్లకోమటివానిపాలెం, మధురవాడ, విశాఖపట్నం - 530048. **(HL - 40143908726, SURAKSHA - 40143982938)** వారు **తేది. 27-02-2025** నాటికి **రూ.36,41,647/-** (అక్షరాల ముప్పై ఆరు లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.28-02-2025** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.28-02-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు(లు) సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 05-05-2025న స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.27-02-2025** నాటికి **రూ.36,41,647/-** (అక్షరాల ముప్పై ఆరు లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.28-02-2025** నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, మధురవాడ గ్రామం, పిల్లకోమటివాని పాలెం ఏరియా, సర్వే నెం.315/1పి లోని 581.80 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 59.34 చ॥గ॥లు లేదా 49.608 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "సత్యం ఎక్సోటికా" అను పేరు గల అపార్ట్‌మెంట్ నాల్గవ అంతస్తు నందు 1535 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) (కార్పెట్ ఏరియా 1228 చ॥అ॥లు) బిల్టప్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.502 (ఈస్ట్ ఫేసింగ్) యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4005/2022, తేది.16.05.2022 ప్రకారం 1. శ్రీ రావుగుంట దొరై స్వామి ప్రభాకర్, తండ్రి : ఆర్. దొరైస్వామి, 2. శ్రీమతి శ్రీ లక్ష్మీ గంగా భవాని రావుగుంట, భర్త : రావుగుంట దొరైస్వామి ప్రభాకర్ గార్ల పేరున కలదు. **మొత్తం స్థలమునకు హద్దులు: తూర్పు :** ప్రతిపాదిత 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** 6'6" అ॥ల గోర్జ, **పడమర :** ప్రతిపాదిత 30 అ॥ల వెడల్పు రోడ్డు (ప్రస్తుతం 15' రోడ్డు), **ఉత్తరం:** శ్రీమతి యవ్వారి యోజన గాంధీ గారికి చెందిన స్థలం. **నాల్గవ అంతస్తు (ఈస్ట్ ఫేసింగ్) లోని ఫ్లాట్ నెం.502కు హద్దులు: తూర్పు :** కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై.

తేది : 05-05-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1 బ్రాంచ్


# చిల్లపేటలో బోరింగ్ మరమ్మతులు



**భీమునిపట్నం మే 9 ప్రభాత వార్త :**

చిల్లపేట 2వ వార్డు లో త్రాగునీటికి బోరింగ్ పనిచేయక స్థానికులు ఇబ్బంది పడుతున్నారని తెలిసి వారికి ఇబ్బంది లేకుండా ఉండాలని జనసేన నాయకులు నీలపు. శంకర్ రెడ్డి తానే దగర ఉండి బోరింగ్ మరమ్మతులను చేయించారు. ఈ సందర్భంగా నీలపు.శంకర్ రెడ్డి మాట్లాడతూ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు,జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్ ల సహకారంతో బోరింగ్ మరమ్మతుల సమస్య పరిస్కారమైందని, ప్రజలు ఈ ఎండ కాలంలో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే, స్థానికులకు ఎటువంటి ఇబ్బందివచ్చినా తాను ముందుంటానని ఈసందర్భంగా ఆయన తెలియచేసారు.

# పేదలకు చీరలు పంపిణీ



**గాజువాక,మే 09 ప్రభాతవార్త:**

పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్,పశ్చిమ నియిజకవర్గం ఎమ్మెల్యే గణబాబు జన్మదినం సందర్భంగా వార్డు టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో వృద్దులకు చీరలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో బూత్ కన్వినర్లు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# గిరిజన యువత అభివృద్ధికి కూటమి కృషి..

- ప్రణాళికాబద్ధంగా అల్లూరి జిల్లాలో క్రీడల అభివృద్ధి..
- గిరిజన యువత క్రీడల్లో రాణించడమే ధ్యేయం..
- క్రీడాసదుపాయాల కల్పనకు శాప్ చర్యలు..
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

**అరకులోయ, మే 9, (ప్రభాతవార్త)**

గిరిజన యువత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రణాళికాబద్ధంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో క్రీడల అభివృద్ధికి స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తుందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లోని యువతీ, యువకులను క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో అరకు నియోజకవర్గంలోని డుంబ్రిగుడ మండలం అంజోడ గ్రామంలో ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు కేటాయించిన 26.34 ఎకరాల స్థలంతోపాటు అరకులోని ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్‌ను అరకు నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి సివేరి దన్నుదొర, అల్లూరి జిల్లా డీఎస్డీఓ ఏ.జగన్మోహన్‌రావు, అరకు ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ పీఎస్ఎన్.మూర్తితో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారితో ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ కేటాయించిన స్థలం స్థితిగతులు, పూర్వాపరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల నుంచి క్రీడాకారులను తయారుచేయడమే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబునాయుడు ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ కు కేటాయించిన స్థలాన్ని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురిచేసిందన్నారు. దాని కారణంగా ఐదేళ్లుగా క్రీడాకారులకు



ఉపయోగపడాల్సిన భూమి నిరుపయోగంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో క్రీడలకు పూర్వ వైభవం చేకూరుతుందని, శాప్ చైర్మన్‌గా ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లానన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం తక్షణమే దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమర్పించడంతోపాటు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ఆర్థిక వనరులపై అధ్యయనం చేయాలన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సహకారంతో స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపడతామ న్నారు. అల్లూరి జిల్లాలోని యువత ఏ క్రీడకు ప్రాధాన్యతనిస్తున్నారో ఆ క్రీడలకు సంబంధించిన అత్యుత్తమ క్రీడావసతులను కల్పించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ముందుచూపుతోనే క్రీడల అభివృద్ధికి సైతం పీ4 విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పీ4 విధానం ద్వారా గిరిజన ప్రాంతాల్లో అత్యుత్తమ క్రీడాసదుపాయాలు కల్పించేందుకు స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తుందని వివరించారు. కాగా గిరిజన ప్రాంతమైన అల్లూరి జిల్లాలో క్రీడలను, క్రీడాకారులను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అరకు నియోజకవర్గానికి విచ్చేసిన శాప్ చైర్మన్‌కు పలువురు క్రీడాకారులు, తెలుగుయువత, టీడీపీ నాయకులు, గిరిజన నాయకులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. గిరిజన యువకులు క్రీడల్లో రాణిస్తున్నప్పటికీ సరైన క్రీడాసదుపాయాలు లేవని, ఏ శాప్ చైర్మన్ కూడా ఎన్నడూ ఆలోచించలేదని పలువురు క్రీడాకారులు వాపోయారు. దానికి భిన్నంగా క్రీడల అభివృద్ధికి గిరిజన ప్రాంతంలో పర్యటించిన తొలి శాప్ చైర్మన్ రవినాయుడన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కొట్టగుల్లి అప్పారావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు శెట్టి బాబూరావు, ఎస్పీ రెహ్మాన్, టీడీపీ నాయకులు కామేశ్వరరావు, దయానిధి, తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదం అంతం కావాలి: సర్పంచ్ పాండు రంగస్వామి

**ముంచంగిపుట్టు, మే 9, (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ధారేల గ్రామా పంచాయితీ కేంద్రంలో కాశ్మీర్ ప్రాంతాలో పెహెల్గం ప్రాంతం లో భారత టూరిస్టులను పాకిస్థాన్ ఉగ్రవాదులు చంపడాన్ని వ్యతిరేకిస్తు పాకిస్తాన్‌కు భారత్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత ఆర్మీ విజయ కేతనం ఎగిరెయ్యాలని కోరుతూ శుక్రవారం దారేల గ్రామంలో సర్పంచ్ పాండురంగస్వామీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను చేతబట్టి జై భారత్ జై ఇండియన్ ఆర్మీ, భారత్ మాతకి జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు, సర్పంచ్ పాండురంగస్వామీ మాట్లాడుతు పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత ఆర్మీ వీరోచిత పోరాటం చేస్తుందని భారత దేశంలో పుట్టడం ఎంతో అదృష్టం అని విభిన్న మతాలు, విభిన్న కులాలు భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్నా భారతదేశంపై పాకిస్తాన్ ఉగ్రదాడి చెయ్యడం ఒక పిరికి పంద చర్య అని భారత ఆర్మీ పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అంతం చేస్తుందని మానవత్వం లేని నర రాక్షసులు పాకిస్తాన్ ఉగ్రవాదులనీ భారత ఆర్మీకి ప్రజల, భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ ఉంటుందని ఉగ్రవాదం నశిస్తుందని ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగస్వామీ అన్నారు. ఈ కార్యక్రమంలో లో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టంట్ సామల. గిరీష్ దొర, వెల్ఫేర్ అసిస్టంట్ గణపతి, హార్టికల్చర్ అసిస్టంట్ చందు, టీడీపి నాయకులు కిల్లో. లైకోన్, సిహెచ్. గోపాలం పిల్లలు, పెద్దలు, గ్రామస్థులు తదితరలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**ముంచంగిపుట్టు, మే 9, (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ధారేల గ్రామా పంచాయితీ పరిధిలో గల మురళిపుట్ రంగిలిసింగీ గ్రామాలకు నూతనంగా పీఎం జాన్మాన్ నిధులతో కోటి ఏభై వేల రూపాయలు తో సుమారు 1.5 కిలో మీటర్ల బీటీ రోడ్డు మంజూరు అయ్యిందని ఈ కూటమి ప్రభుత్వంలో గ్రామల అభివృద్ధికి కూటమి ప్రభుత్వము ఎంతో కృషి చేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి బాట పడుతుందని, గ్రామాల అభివృదే ధ్యేయంగా పెట్టుకొని గ్రామాలలో నూతనంగా బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు మంజూరు చేయిస్తున్నారని అయన ఈ సందర్భంగా తెలియజేశారు. సర్పంచ్ పాంగి పాండురంగస్వామీ మాట్లాడుతు గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరులో ఉన్నా రోడ్లన్ని సైతం కాన్సిల్ చేయించిందని ఈ ప్రభుత్వంలో గ్రామల అభివృద్ధి ఎప్పుడు ముందు ఉంటుందనీ అయన తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టంట్ గిరీష్ దొర, మురళీ పుట్టు, రంగేలీసింగి గ్రామస్తులు, టీడీపి నాయకులు లైకోన్, గోపాలం, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## భారత జవాన్ వీర మరణంపై దిగ్భ్రాంతి

**- బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు**

**పాడేరు, మే 9, (ప్రభాతవార్త)**



ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందనీ బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు పేర్కొన్నారు, శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డంతాండ పంచాయతీ కల్లి తాండా గ్రామానికి చెందిన జవాన్ మురళి నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించాలని ఉమా మహేశ్వర రావు కోరారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు.మురళి నాయక్ అసమాన ధైర్య సాహసాలు దేశం మరిచిపోదన్నారు.

## భువనేశ్వరిని కలిసిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,మే9, (ప్రభాతవార్త)**



విశాఖపట్నం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరినీ విమానశ్రయంలో టిడిపి అరకు పార్లమెంటు అధ్యక్షులు మాజీ మంత్రి రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ యోగక్షేమాలను అడిగి తెలుసు కుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నమ్మకంతో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని నమ్మకాన్ని వమ్ము చేయకుండా గిరిజనుల ఆర్థిక అభివృద్ధికీ కృషి చేయాలనీ అలాగే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమంపై ప్రజల్లో తీసుకువెళ్లాలని చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధితోపాటు అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీదేనని అలాగే గిరిజన ప్రాంత సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లే విధంగా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని చైర్మన్ శ్రావణ్‌కుమార్‌కు నారా భువనేశ్వరి సూచించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దారుఢ్యానికి దోహదం చేస్తాయి

**- గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసరావు**

**చింతపల్లి, మే 9, (ప్రభాతవార్త)**



క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని బిజెపి నాయకుడు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుళ్ళ శ్రీనివాసరావు, అల్లూరి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు గొర్లె సోమేష్ లు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న యూనిటీ కప్ చింతపల్లి సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శుక్రవారం హోరాహోరీగా జరిగిన చింతపల్లి 40 ప్రోస్, బంధ వీధి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో చింతపల్లి 40 ప్రోస్ జట్టు విజేతగా నిలిచింది. జట్టు విజయానికి పదవ ఓవర్ ఆఖరు బంతి కి ఒక్క రన్ చేస్తే విజయం వరిస్తుందన్న ఉత్కంఠ భరిత వాతావరణం లో 40 ప్రోస్ కెప్టెన్ చల్లంగి నరేష్ చాకచక్యంగా ఆడి రన్ చేయడంతో విజయం 40 ప్రోస్ క్రీడాకారులను వరించింది. జట్టు విజయంలో బౌలింగ్ లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడు తేజను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తేజ కు కదుళ్ల శ్రీనివాసరావు, గొర్లి సోమేశ్ ల చేతుల మీదుగా మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు.

## జిల్లాలో రాగల ఐదు రోజులు తేలికపాటి వర్షాలు

**- వ్యవసాయ పరిశోధన స్థానం ఏడిఆర్ అప్పలస్వామి**

**చింతపల్లి, మే 9, (ప్రభాతవార్త)**




జిల్లాలో రాగల ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్, వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. శుక్రవారం శాస్త్రవేత్తలు రాగల ఐదు రోజుల వాతావరణ సమాచారాన్ని ప్రకటించారు. చింతపల్లి, పాడేరు, అరకు, రంపచోడ వరం డివిజన్ పరిధిలో కనిష్ఠంగా 1.5మిల్లీమీటర్లు నుంచి గరిష్ఠంగా ఎనిమిది మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదవుతుందన్నారు. గాలిలో తేమ 6883శాతం ఉంటుందన్నారు.

## మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 55 వినతులు

**పాడేరు, మే 9, (ప్రభాతవార్త)**

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 55 వినతులు అందాయి. సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ కె. చిరంజీవి నాగ వెంకట సాహిత్, డి ఆర్ ఓ కె. పద్మలత, ఎస్ సి ఎం వి ఎస్. లోకేశ్వరరావు సంయుక్తంగా వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 55 ఫిర్యాదులను స్వీకరించారు.జి.మాడుగుల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వి. కొండల రావు మెయిన్ రోడ్డు నుండి గ్రామానికి సిసి రోడ్డు నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. హుకుంపేట మండలం కొంతిలి గ్రామస్తురాలు వర్తన లింగమ్మ తమ ఉమ్మడి భూమిని పేర్కొన్నారు. పాడేరు మండలం పంపకం చేయాలని వినతి పత్రంలో వనుగుపల్లి పంచాయతీ కరకపుట్టు గ్రామస్తుడు ముడువ రాంబాబు భూపట్టాలో ఇంటి పేరు తప్పుగా నమోదైందని ఇంటిపేరు సవరించాలని ఫిర్యాదు చేసారు. హుకుంపేట మండలం కేంద్రానికి చెందిన పాడి బాలన్న అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని కోరారు. పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ బొడంగి పాడు గ్రామానికి చెందిన వంతాల లక్ష్మయ్య, గొల్లోరి శ్రీను, కొర్ర సత్యారావు,



తదితరులు తమ గ్రామనికి విద్యుత్తు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహర్ కుమార్, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, పాడేరు తాహశీల్దార్ వి. త్రినాధరావు నాయుడు, ఐసిడి ఎస్ పిడి పి. సూర్యలక్ష్మి, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనవిద్యావిధానంతో గందరగోళం

**- పాడేరులో ఎపీటిఎఫ్ ధర్నా**

**పాడేరు, మే 9, (ప్రభాతవార్త)**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎ పీ టి ఎఫ్)రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా ప్రభుత్వ పాఠశాలల మనుగడకు, పలు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ధర్నా నిర్వహించారు.117 జి. ఓ రద్దు చేసి నూతన



విద్యావిధానం పేరుతో రకరకాల పాఠశాలలు ఏర్పాటు చేసి గందరగోళం చేస్తున్నారన్నారు. అలాగే ఎక్కువగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారుదీని మూలంగా ప్రభుత్వ బడులలో చదువు తున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేస్తున్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎపీటిఎఫ్ అధ్యక్షులు రావుల జగన్ మోహన రావు అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర.ధనుర్జయ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు రావలసిన హార్దిక బకాయిలను వెంటనే చెల్లించాలని అయన కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎ.శ్యాంసుందరం మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలంటే కేవలం పోరాటాలు ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతీ ప్రాథమిక పాఠశాలలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని యూపీ పాఠశాలలో కనీసం 4 స్కూలు అసిస్టెంట్ పోస్టులు ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా సబ్ కమిటీ సభ్యులు డీ.సన్యాసిరావు, వి. రామారావు, బట్టి చిన్నారావు ఎస్. శాంతకుమారి పాల్గొని విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పట్ల మాట్లాడటం జరిగింది అలానే వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడేరు మండలం అధ్యక్షులు కె.పోతురాజు హుకుంపేట మండలం అధ్యక్షా ప్రధాన కార్యదర్శులు ఎం. సత్యారావు,జి. కన్నారావు, అనంతగిరి, అరకు, దుంబ్రిగూడ తదితర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్బి మంజునాథ్, ఎ. అద్దు,జి.ఈశ్వరావు బొబ్బిలి,ఎం.. కొండబాబు,జి. రమ్యప్రియ, వి. స్వప్న ,రత్నకుమారి, పార్వతీ,రాజేశ్వరి ఇతర ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు

## పోలవరం నిర్వాసితులు భూమి కోసం సభ





**రాజవొమ్మంగి, మే 8, (ప్రభాతవార్త)**

పోలవరం నిర్వాసితులు భూమి కోసం రాజవొమ్మంగి తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు ఏ. సత్యనారాయణ అధ్యక్షతన ఆరు పంచాయితీల ప్రజాప్రతినిధులు, ఆదివాసీ నేతలు, రైతులు, పెద్దలుతో సభను నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ కలెక్టర్ వీరాంజనేయులు మాట్లాడుతూ పోలవరం ముంపులో నష్టపోయిన వారికి భూమి, నివాస సౌకర్యంలో భాగంగా ప్రభుత్వ నిర్ణయ ధర ఎకరం భూమి రూ. 7.50 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి అమ్మడానికి ముందుకు వచ్చే వారు సెటిల్మెంట్ పట్టాలు ఉండాలన్నారు. గిరిజన, గిరిజనేతరులు నుండి భూములు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. భూమి ధర రూ. 20 లక్ష దాటి ఇస్తే చాలా మంది భూములు అమ్మడానికి ముందుకు వస్తారని పలువురు డిప్యూటీ కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వీరాంజనేయులు, తహసీల్దారు ఏ. సత్యనారాయణ, ఆర్. ఐ చెల్లయ్యమ్మ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, సర్పంచులు కొంగర మురళీ కృష్ణ, చీడి శివ, ఆగూరి సుబ్బలక్ష్మి, ఎంపిటిసిలు నల్లా సత్యనారాయణ, అవుగడ్డ నిర్మలాదేవి, ఆదివాసీ నేతలు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, గంపా నాగరాజు, వజ్రపు అప్పారావు, టిడిపి నాయకులు దంతులూరి శివరామచంద్రరాజు, గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్‌లు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు భూసేకరణపై పోలీసులకు ఫిర్యాదు

**రాజవొమ్మంగి, మే 9, (ప్రభాతవార్త)**

రాజవొమ్మంగి తహసిల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం డిప్యూటీ కలెక్టర్ వీరాంజనేయులు అధ్యక్షతన పోలవరం నిర్వాసితుల కొరకు భూములను సేకరించే ప్రయత్నంలో సభ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సభలో



పలు అభ్యంతరాలతో బాటు సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు ఆదివాసీ నేతలు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గిరిజన ప్రాంతంలో 1/70 యాక్ట్ ప్రకారం గిరిజనేతరులు నుండి భూములను అమ్మడం, కొనడం కానీ చేయకూడని పక్షంలో ప్రభుత్వం వారు ఏ విధముగా భూములను కొంటారన్నారు. ఇప్పటికీ 1/70 ప్రకారం కేసులబారిన పడి కోర్టుల చుట్టూ తిరుగుతున్న గిరిజనేతరుల పొలాలను ప్రభుత్వం వారు ఎలా కొనుగోలు చేస్తారన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు అన్నదమ్ములవలే జీవిస్తున్నామని అటువంటి సమయంలో ప్రభుత్వంవారు మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మేము మా పొలాలు అమ్మబోమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పీసా కమిటీ అధ్యక్షులు తాము సూరిబాబు, గిరిజన సంఘాల నాయకులు వంతు బాలకృష్ణ, గంపా నాగరాజు, బీరబోయిన రామకృష్ణ, కలింకోట శ్రీనివాసు, వజ్రపు అప్పారావు, గిరిజనులు పాల్గొన్నారు.

## సీతారాములు విగ్రహాలు ఊరేగింపు

**రాజవొమ్మంగి, మే 8, (ప్రభాతవార్త)**

చికిలింత పంచాయితీ వెంకటనగరం గ్రామంలో 10 తేదీన ప్రతిష్ట చేయనున్న శ్రీ దశరథ రాముల వారి విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమం శుక్రవారం జడ్డంగి, రేవటిపాలెం, దొనెలపాలెంగ్రామాల్లో జరిగింది. ఆదివారం ఉదయం 8.22 ని. సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని రెడ్డి శ్రీను, కె. అబ్బాయిరెడ్డి, కాళ్ళ రాజబాబు తెలిపారు. విగ్రహప్రతిష్ట అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు అన్నారు.భక్తులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నారు.



## మండలంలో విస్తృత తనిఖీలు

**డుంబ్రిగుడ, రూరల్, మే 9, (ప్రభాతవార్త):**



అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని జైపూర్ జంక్షన్ ప్రధాన కూడలి వద్ద అరకు పాడేరు ప్రధాన రహదారికి ఇరువైపు లున్న కల్వర్టును స్థానిక ఎస్సై పాపి నాయుడు ఆధ్వర్యంలో బీడీ బృందం, డాగ్ స్క్వాడ్ తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పాపినాయుడు మాట్లాడుతూ మండలంలోని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది టీడీపీ బృందం, డాగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.

## పాడేరు జాతరకు పటిష్టమైన బందోబస్తు

**పాడేరు, మే 9, (ప్రభాతవార్త)**



ఈనెల 11, 12, 13 వ తేదీల్లో జరగనున్న పాడేరు శ్రీశ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర సందర్భముగా అల్లూరిసీతారా మరాజు జిల్లా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసినట్టు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. జాతరలోభద్రత చర్యలులో భాగంగా డ్రోన్‌లు, సి సి కామెరాలు, శక్తి టీం లు, డాగ్ స్క్వాడ్ లతో బందో బస్తూ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఉత్సవాలు మూడు రోజులలో భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ ఈ క్రింద విధంగా ట్రాఫిక్ మళ్లింపులు చేస్తున్నామన్నారు. అరుకు, హుకుంపేట, పెదబయలు, ముంచింగుపుట్టు నుండి చోడవరం వైపు వెళ్ల వాహనములు ఆడారిమెట్ట మీదుగా సన్యాసమ్మ పాలెం మీదు గా వంతాడపల్లి చెక్పోస్ట్ మీదుగా వాహనాలు వెళ్లాలని ఎస్పీ సూచించారు. చోడవరం,వైజాగ్, అనకాపల్లి నుంచి పాడేరు వచ్చే వాహనాలు అరకు గానీ హుకుంపేట గాని ముంచంగిపుట్టు, పెదబయలు వెళ్ళవలసిన వాళ్ళు పాడేరు ఎంపీడీవో ఆఫీస్ ప్రక్క నుండి డిగ్రీ కాలేజ్, సినిమా హాల్ సెంటర్ మీదుగా పాడేరు కాంప్లెక్స్ వైపు వెళ్ళనున్నారని అలాగే జి.మాడుగుల నుండి అరుకు వైపు వెళ్ళవలసిన వాళ్ల సెయింట్ ఆన్స్ జంక్షన్ దగ్గర కుడివైపు తీసుకుని నక్కల పుట్టు మీదుగా ఎంపీడీవో ఆఫీస్ ప్రక్క నుండి డిగ్రీ కాలేజ్, సినిమా హాల్ సెంటర్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వైపు వెళ్ళ వలసి ఉందన్నారు. అరకు నుండి జి.మాడు గుల వైపు వెళ్ళవలసిన వారు ఆడారి మెట్ట మీదు గా సన్యాసమ్మపాలెం మీదుగా వంతాడపల్లి చెక్పోస్ట్ ప్రక్కనుండి నక్కలపుట్టు మీదుగా లగిసపల్లి నుండి సెయింట్ ఆన్స్ కు వచ్చి జి.మాడుగుల వైపు వెళ్ళవలసి ఉంటుందని ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు.పాడేరు వైపు వచ్చే పెద్ద వాహనాలకు ఉత్సవాలు ముడు రోజులు పాడేరు ఘాట్ రోడ్లోకి గాని, పాడేరు టౌన్‌లోకి గాని అనుమతించబడవని ఈ విష యాన్ని వాహనయజమానులు గమనించి సహకరించాలని ఎస్పీ అమిత్ బర్దర్ సూచించారు.




చెరువు గర్భంలో అక్రమంగా క్వారీ నుంచి రాయి తరలింపు కోసం ఏర్పాటు చేసుకున్న

# రహదారిని తొలగింపు చర్యలు చేపట్టిన తహసీల్దార్ ఎస్ నాగమ్మ

**రోలుగుంట, మే 9, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన రైతుల పోలాలకు 57/2 సర్వే నెంబరులోగల చెరువు నుంచి సాగునీరు అందుతుంది. అయితే గతేడాది రాజమండ్రికి చెందిన వ్యక్తి సమీపంలో గల కొండ ప్రాంతంలో క్వారీ నిర్వహణకు అనుమతి పొంది, మఇక్కడ నుంచి రాతిని తరలించడానికి మార్గం లేక పొలాలుకు సాగునీరు అందించే పై సర్వే నెంబరులో గల బూపతి చెరువు గర్భంలో రహదారీ ఏర్పాటు చేసుకొని యదేచ్ఛగా వాహనాలల్లో రాయి లోడు చేసుకొని ఇక్కడ నుంచి బారీ బండరాళ్లను రాంబెల్లి మండలంలో ఏర్పాటు చేస్తున్న నేవల్ ప్రత్యామ్నాయ బేస్ నిర్మాణ పనులకు తరలిస్తున్నారు. దీంతో ఇక్కడ రైతుల తమ భూములకు జరుగుతున్న నష్టాన్ని నిర్వాహకుడికి పలు దపాలు ఇక్కడ చెరువును అక్రమించి రోడ్డు వేయడం తగదని అడ్డగించినా ఫలితం లేదు. దీంతో రైతులు,రాజకీయ పార్టీ ప్రతినిదులు జిల్లా కలెక్టర్, నర్సీపట్నం ఆర్డీవో తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్డీవో రమణ ఈ ప్రాంతాన్ని గత వారం తహసీల్దార్ నాగమ్మతో కలిసి సందర్శించి వాస్తవాల పై విచారణ చేశారు. ఈ మేరకు ఇక్కడ చెరువును ఆక్రమించి ఏర్పాటు చేసిన రహదారిని తొలగించి, క్వారీ నిర్వణలో నిబంధనలు పాటించాలని నోటీస్‌లు జారీ చేశారు. దీనిలో భాగంగా శుక్రవారం మండల సర్వేయర్ నాయుడు, ఆర్,రామ్మూర్తి, వీర్వో శ్రీనివాస్ తో కలసి క్వారీ వద్దకు వెళ్లారు. చెరువు గర్భాన్ని ఆక్రమించి మెటల్, రాతిబుగ్గితో ఏర్పాటు చేసుకున్న రోడ్డును ప్రొక్లీనర్తో తొలగించి ట్రెంచ్లు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ 12





నిబంధనలకు లోబడే క్వారీ నిర్వహణ ఉండాలని లేకుంటే శాఖాపర మైనఖి చర్యలు తప్పవని, హెచ్చరించారు. రోడ్డును తొలగించి, ట్రెంచ్లు వేయించడం పై తహసీల్దార్ చేపట్టిన చర్యల పై చెరువు ఆయకట్టు రైతులు స్పందిస్తూ ఎమ్మార్వో గారు మీరు ఈరోజు వచ్చి అధికారికంగా వచ్చి ఈ పని తలపెట్టడం మాకు ఆనందంగా ఉంది ఈ క్వారీ మొదలుపెట్టి సుమారు నాలుగు నెలలు అవుతున్న క్వారీ యాజమాన్యం చేసే ఆగడాలకు మేము ఎంతో నష్టపోయాము. అలాగే ఎన్నో రాత్రులు నిద్ర లేకుండా గడిపిన రోజులు కూడా ఉన్నాయి. ఎందుకంటే ఈ చెరువు కింద రైతులందరూ మేము చెరువులో నీరు ఉండటం లేదని వారి యజమానికి వెల్లడించిన పట్టించుకోకపోగా మేము క్వారీ లారీలను అడ్డుకుంటే మమ్మల్ని రౌడీలతో మాపై దౌర్జన్యం చేసి మమ్మల్ని కొట్టించిన ఆ దెబ్బలను కూడా భరించి వాళ్ళని ఎదుర్కో లేకపోయినా అలాగే స్పందనలో ఫిర్యాదు చేసిన మైనింగ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎవరో స్పందించలేదు. ఇది ఒక వైపు నష్టం జరుగుతున్న మరొకవైపు మా రాజన్న పేట గ్రామంలో ఈ క్వారీ మొదలైన అప్పటి నుంచి క్వారీలో బ్లాస్టింగ్ టైములో వచ్చిన వైబ్రేషన్‌కి సుమారు 30 మంది జనాభా చనిపోయి ఉంటారని ఇంతకు మునుపు ఇలా ఉండేది కాదని మైనింగ్ అధికారులకు విన్నవించుకున్న తూతూ మంత్రంగా వచ్చి క్వారీ యాజమాన్యం చెప్పిన మాటలతోనే మైనింగ్ అధికారులు పట్టించుకోలేదు. ఇక మేము చేసేది ఏమీ లేక కోర్టుకు ఫిర్యాదు చేసాము అంటూ తమ గోడును తాసిల్దార్‌కు వెల్లడించుకున్నారు. ఇకనుంచైనా తమరు మాకు న్యాయం చేయాలని తాసిల్దార్‌కు విన్నవించుకున్నారు. దీనిపై స్పందిస్తూ తాసిల్దార్ ఎస్ నాగమ్మ మీనంటనే ఉంటానని రైతులకు భరోసా ఇచ్చారు.

## మంచినీరు అందించండి..

**- హోం మంత్రి "అనిత"కు వినతి**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రెండు సంవత్సరాల నుంచి రైల్వే బ్రిడ్జి పనులు చేపట్టడం కారణంగా గ్రామానికి మంచినీరు వచ్చే పైపులైన్లు తొలగించిన నేపథ్యంలో మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి మండలంలోని పెద్ద బోధిగలం సర్పంచ్ ఎస్ .మునిషా బేగం తీసుకువెళ్లారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిసిన ఆమె కోటవురట్ల మండలం రామచంద్రపురం గొట్టివాడ ప్రాంతం నుంచి త్రాగునీరు వచ్చేదని, అటువంటిది అండర్ బ్రిడ్జి పనులు చేయడం వలన ఆ పైప్ లైన్ లో తొలగించడం కారణంగా అప్పల పాయకరావుపేట, బోదిగల్లం, చిన్న బోధిగల్లం, రామకృష్ణాపురం గ్రామాలకు నీటి సౌకర్యం నిలిచిపోయిందని వివరించారు. ఈ నీటి వసతి లేదు మరోపక్క నేలబావుల్లో నీరు తాగేందుకు మూడు కిలోమీటర్లు వెళ్లి తీసుకొస్తున్న నీటిపారుదల శాఖ అధికారులు ఆ నీరు త్రాగవద్దని సూచిస్తున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.తక్షణమే మంచినీళ్ల సౌకర్యం కల్పించాలని కోరగా స్పందించిన మంత్రి అనిత అటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతోని ఇటు రైల్వే అధికారులతో మాట్లాడారు. మంచినీటి సౌకర్యా నికి కృషిచేస్తానని హామీఇచ్చారు.మంత్రి స్పందించిన తీరుపట్ల సర్పంచి సంతృప్తి వ్యక్తం చేశారు.

## వెబ్‌సైట్‌లో పరీక్షల ఫలితాలు

**- డిఇఓ అప్పారావు నాయుడు**

**అనకాపల్లి, మే 9, ప్రభాతవార్త**

మార్చి 2025 ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షల ఫలితాలు షార్ట్ మెమోలు పాఠశాల విద్యాశాఖ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నట్లు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి జి. అప్పారావు నాయుడు తెలిపారు. మార్చి 2025 ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలు 17.03.2025 నుండి 01.04.2025 వరకు జరిగాయని, ఫలితాలు 23.04.2025న ప్రకటించబడ్డా యని, షార్ట్ మెమోలు (సబ్జెక్టుల వారీగా మార్కుల మెమోరాండం) 08.05.2025 నుండి వెబ్సైట్లో అందుబాటులో కలవని తెలిపారు.



పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల లాగిన్ ఆధారాలను ఉపయోగించి "సబ్జెక్టుల వారీగా మెమోరాండం"ని డౌన్లోడ్ చేసుకుని మరియు సంతకం చేసిన కాపీలను వారి సంబంధిత పాఠశాలల విద్యార్థులకు అందజేయవలనని, మెమోలలో ప్రదానోపాధ్యాయుడు లేదా తల్లిదండ్రులు గుర్తించిన ఏవైనా సవరణలను ఒరిజినల్ పాస్ సర్టిఫికెట్లలో సవరణలు చేయడానికి ప్రభుత్వ పరీక్షల సంచాలకులు, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్, దృష్టికి తీసుకురావాలని తెలియజేయడమైనదన్నారు. కావున ఏవైనా సవరణలు ఉంటే అవసరమైన పత్రాలను అందించాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచిస్తూ, సవరణలకు అడ్మిషన్ రిజిస్టర్కు సరిగ్గా జతచేయబడిన పాఠశాల రికార్డుల రుజువు మరియు ప్రధానోపాధ్యాయుడు ధృవీకరించిన షార్ట్ మెమో (సబ్జెక్ట్ వారీగా మార్కుల మెమోరాండం) కాపీ అందజేయాలని తెలిపారు. అందరి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పైన తెలిపిన ఆధారాల పత్రాలతో 25.05.2025 లోపు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్ పంపవలసియున్నదని తెలియజేసారు.

# తుని నియోజకవర్గం పరిశీలకులుగా బుద్ధ

**అనకాపల్లి, మే 9, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాల ప్రకారం తుని నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు నియమితులయ్యారు. శుక్రవారం తుని నియోజకవర్గ శాసన సభ్యురాలు శాసనసభ విప్ చావలి దివ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పాల్గొన్నారు. సమావేశంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన అనంతరం నాగ జగదీష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి నుండి మండలం మున్సిపాలిటీ నియోజకవర్గ క్లస్టర్ కమిటీలు, యూనిట్ బూత్ కమిటీలకు ఈరోజు పార్టీలో ప్రముఖమైన పాత్ర ఉందని అన్నారు. ఈ కమిటీల కాలపరిమితి 20252027 వరకు సభ్యులు పనిచేయవలసి ఉంటుందని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచితమైన స్థానం ఉంటుందని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం ఉంటుందని, కొంతమందికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించడానికి శాసన సభ్యురాలు సిఫార్సులు మేరకు పదవులు రానున్నాయని అన్నారు. వైసిపి కారణంగా ఆర్థిక పరిస్థితి దివాలా తీసిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కృషి ఫలితంగా రాష్ట్రానికి పరిశ్రమలతో పాటు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, నిరుద్యోగ సమస్య నిర్మూలనకు యువతకు 20 లక్షలు ఉద్యోగాలు కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి ఫలితంగా 65 వేల కోట్లు రాజధాని నిర్మాణ పనులు అత్యంత వేగంగా




జరుగుతున్నాయని తల్లికి వందనం జూన్ మొదటి వారంలో ఎంతమంది పిల్లలు ఉన్నా 15000 చొప్పున చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, మే నెలలో అన్నదాత సుఖీభవ ప్రతి రైతుకు 20,000 భూమి ఉన్న ప్రతి వ్యక్తికి డైరెక్ట్‌గా వారు ఖాతాలకు వేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థిక వేత్త శాసనసభ మాజీ స్పీకర్ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు సూచనలు సలహాలతో తుని నియోజకవర్గంలో అత్యంత వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, శాసన సభ్యురాలు దివ్య యాక్టివ్‌గా రాజకీయాల్లో నియోజవర్గ అభివృద్ధి పై ప్రత్యేకమైన దృష్టి పెట్టారని వారి తండ్రి రామకృష్ణుడు అనుభవంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. వైసిపి జగన్ రెడ్డి దుష్ప్రచారాలను కార్యకర్తలు నాయకులు ఎప్పటికప్పుడు పత్రికల్లో సోషల్ మీడియాలో తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులకు నాగ జగదీష్ పిలుపునిచ్చారు.

# ఆత్మీయ సమావేశంలో ఇంటర్ విద్యార్థులకు సత్కారం

**చోడవరం, మే 9, ప్రభాతవార్త**

చోడవరం ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యం లో శుక్రవారం ఆర్క్ ఈడి డిఎస్ ప్రసాద్ అధ్యక్షతన ఆర్క్ సెంట్రల్ ఆఫీస్ లో చోడవరం ప్రముఖ సాహితీ వేత్త ప్రసన్న భారతి గౌరవ అధ్యక్షులు కురసా నరసింహ నాయుడు (కవి) ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు..సాహిత్యం పై చర్చా గోష్టి,



పద్యాలు, తెలుగు భాష, సాహిత్యం నేటి యువతరంకి అందించే ప్రయత్నం, మంచి సమాజం కోసం ప్రజల్లో చైతన్యం లాంటి విషయాలు పై చర్చించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో అనకాపల్లి జిల్లా లోనే ప్రథమ ద్వతీయ శ్రేణి స్థానాలు పొందిన చోడవరం శ్రీవిజ్ఞాన్ కాలేజ్ విద్యార్థులను ..బెహరా కాలేజ్ ప్రిన్సిపుల్ డాక్టర్ శ్రీధర్ పట్నాయక్, గణేష్ .. కవి ..పెద్దలు చేతుల మీదుగా సన్మానించి...ఇద్దరు విద్యార్థినీలకు చెరో వెయ్యి రూపాయిలుఅందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని సమూలంగా పెకలించే లక్ష్యంతో పాకిస్థాన్ పే అటాక్స్ చేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకు వెళ్తున్న ప్రభుత్వానికి.. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉగ్రవాదాన్ని అంతంచేయాలి అన్న ఆశయంతో అత్యంత ధైర్య సాహసాలతో యుద్ధం చేస్తున్న సైన్యానికి ముఖ్యంగా మహిళా సైన్యాధికారులుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ.. గట్టి నినాదాలతో తీర్మానించారు.త్వరలో విజయోత్సవ ర్యాలీ ని నిర్వహించాలనీ,ఈ లోగా ప్రతి సైనికుని కుటుంబాన్ని కలిసి మనో ధైర్యాన్ని నింపాలి అని సంఘీభావాన్ని తెలపాలని నిర్ణయించారు.ఈ కార్య క్రమం లో గోతిరెడ్డి రాంబాబు, రొంగలి రాంబాబు,తెలుగు పండితులు కొండల రావు,ప్రేమ సమాజం ప్రసాద రాజు,గుడిమెట్ల వీ సత్యన్నారాయణ తెలుగు టీచర్, ఆర్ఎస్ ఎన్ టీచర్, వర ప్రసాద్ లెక్చరర్,సింగర్ విశ్వనాథం,గోవింద్ మాస్టారు, డఫెన్స్ మోహన్ రాజ్, దుర్గ, వజ్జల ప్రకాశ రావు,చోడవరం శ్రీ విజ్ఞాన్ కాలేజీ డైరెక్టర్ దామోదర్, లక్కవరం సత్యన్నారాయణ టీచర్,జాతీయ స్థాయి ఆర్ట్ కళాకారులు బిశెట్టి సూర్యనారాయణ, గుడిమెట్ల సత్యన్నారాయణ ప్రోత్సహిస్తున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజయ్యపేట గ్రామ టిడిపి శాఖ అధ్యక్షుడిగా "గంగరాజు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని రాజయ్యపేట గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి పిక్కి గంగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ శాఖ కమిటీ పాలక వర్గం సమావేశం శుక్రవారం టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆదేశాల మేరకు నిర్వహించారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితమ్మ ఆదేశాల మేరకు నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వం నూతన కమిటీ ఎంపిక జరిగింది. ఈ మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు గా పిక్కి గంగరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మీరు తో పాటు గ్రామ ఉపాధ్యక్షులు పిక్కి నూకరాజు, గ్రామ ప్రధాన కార్యదర్శి సిరిపల్లి అప్పలరాజు, గ్రామ కార్యనిర్వహక కార్యదర్శి ముడి సోమేశ్, దైలపల్లి శ్రీను, పిక్కి లక్ష్మణ్, గ్రామ కార్యదర్శి చేపల రామకృష్ణ, యజ్జల లోవరాజు, పిక్కి జగ్గ, కోశాధికారిగా చోడిపల్లి అప్పలరాజు, బూత్ కన్వీనర్ మైలపల్లి ప్రసాద్, బొంది దార్లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పిక్కి రాంబాబు, పిక్కి కోటి, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, పూజారి పిక్కి దేముడు, మడదా రాంబాబు, వాసిపల్లి శివాజీ, మాజీ ఉప సర్పంచ్ సిరిపిల్ల అప్పలరాజు, పిక్కినూకరాజు, కారే తాతాజీ, చో డిపల్లి అప్పలరాజు, మైలపల్లి ప్రసాద్, యజ్జల లోవరాజు, ఎరిపల్లి బంగారి, ముత్యాలు, లక్ష్మణ్, రమణ, చడిపల్లి కోదండరావు, దార్ల, నానీలు



తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఐఐసీ భూములను పరిశీలించిన ఆర్డిఓ" రమణ"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని ఏపీఐఐసీ సేకరించిన భూముల్లో ఏ విధమైన పరిశ్రమలు రాబోతున్నాయి ప్రస్తుతం బల్క్ డ్రగ్స్ కు



సంబంధించి జరుగుతున్న రహదారి పనులను ఆర్డిఓ వివి రమణ పరిశీలించారు. ఇప్పటికే సంబంధించి జరుగుతున్న లే ఔట్ పనులు పరిశ్రమలకు అవసరమైన రహదారులు పరిశీలించిన బల్బ్ డ్రగ్స్ ప్రతినిధి రమేష్ తో మాట్లాడారు. సేకరించిన



భూములు వివరాలను సర్వేర్ పొడగట్ల సత్తిబాబు ఆర్డీవోకు వివరించారు.

## నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పచ్చదనం పరిశుభ్రత.. ముందుకొచ్చిన హెటిరో..

**నక్కపల్లి, ప్రభాతవార్త**

నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల రెండో వారంలో హెటీరో ఆధ్వర్యంలో నిర్వహించే పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు చైర్మన్ రాజ్యసభ సభ్యులు ,డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి సూచనల మేరకు ఆస్పత్రి అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే ప్రతినెల ఈ కార్యక్రమాన్ని







నిర్వహిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఆసుపత్రి ఉద్యోగులు సంస్థ సిబ్బంది కలసి ఆస్పత్రి చుట్టుపక్కల ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని చైర్మన్ డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్నారని, అందుకు సంస్థ సహకారం అందిస్తుందని హెట్టిరో ప్రతినిధులు ఎస్. కుల్లయ్య రెడ్డి, ఎం. సుబ్బారెడ్డి ,ఎన్. రాజారెడ్డి, ఎంఎన్ వి సత్యనారాయణరెడ్డి, తదితరులు అన్నారు. సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హెచ్ఆర్ టీం సభ్యులతోపాటు సి ఎస్ ఆర్ ప్రతినిధి శ్రీనివాస్ ఉన్నారు.

## మండల అభివృద్ధిపై చర్చించిన ప్రత్యేక అధికారి

**నక్కపల్లి, ప్రభాతవార్త**

విజన్ 2047 కార్యక్రమం భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఏ పిడి సచిదేవి, మండల స్పెషల్ ఆఫీసర్ బి ప్రసాద్ లు చర్చించారు. ఒక ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేశారు.



విజన్ 2047 ప్రణాళికల విషయమై ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు ఈశ్వరరావు, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, ఏపీవో భాగ్యలక్ష్మి జేఈ అరుగుల నాగభూషణం, ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావులతో పాటు సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, పలువురు కార్యదర్శులు ఉన్నారు.

## శుద్ధి కేంద్రానికి చెత్త తరలింపు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంగా భాగంగా నక్కపల్లి చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రం నుంచి నిల్వ ఉన్న తడి పొడి చెత్తను జిల్లా కేంద్రంలోఉన్న శుద్ధి కేంద్రానికి శుక్రవారం తరలించారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈఓఆర్డి మజ్జి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వీసం రాజు ,కార్యదర్శి మూర్తి ల సమక్షంలో ఈ చెత్తను ప్రత్యేక వాహనంలో తరలించేందుకు ఏర్పాటు చేశారు.



## విద్యార్థులకు డ్రాయింగ్‌లో శిక్షణ

**అనకాపల్లి, మే 9, ప్రభాతవార్త**



అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ జవహర్ కమ్యూనిటీ హాల్ గవర్ల అనకాపల్లిలో వేసవి విజ్ఞాన శిబిరంలో మూడో రోజు కార్యక్రమంలో భాగంగా ప్రముఖ క్రాఫ్ట్, డ్రాయింగ్ టీచర్ కొముండూరి జ్యోతిర్మయి పిల్లలకు డ్రాయింగ్ వేయడంలోని మెలకువలను నేర్పించి వారిచే డ్రాయింగ్ వేయించారు. డ్రాయింగ్ చేయడం వలన మనసుకు చాలా లాభాలు కలుగుతాయినీ. ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుందినీ, ఒత్తిడిని తగ్గిస్తుందినీ, సృజనాత్మకతను పెంచుతుంది మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను కూడా మెరుగుపరుస్తుందినీ అని ఈ సందర్భంగా జ్యోతిర్మయి అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ బి ఉమామహేశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు. ఆళ్ల మహేశ్వరరావు పెంటకోట వెంకట్రావుఆడారి రామలక్ష్మి పాల్గొన్నారు

## అమ్మవారిని దర్శించుకున్న ఓ భామ అయ్యో రామ చిత్ర దర్శకులు రామ్ గోద

**అనకాపల్లి, మే 9, ప్రభాతవార్త**

ఉత్తరాం ధ్రఇలవేలుపు శ్రీ నూకంబిక అమ్మవారిని చలనచిత్ర దర్శకులు రామ్ గొదల దర్శించుకున్నారు. ఆయన తెరకెక్కించిన సుహాస్ హీరో గా, మాళవిక హీరోయిన్ గా "ఓ బామ అయ్యో రామ" చిత్రం జూన్ నెలలో విడుదలవుతున్న సందర్భంలో అనకాపల్లి విచ్చేసి ముందుగా అమ్మవారి దర్శించుకొని మొక్కు



చెల్లించుకొని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖచిత్రం మూవీ డైరెక్టర్ గంగాధర్, శ్రీ బ్రాహ్మిత్, మరియు ఆలయ ధర్మకర్త పొలిమేర ఆనంద్, ఎస్ భానుచందర్ (అఖి), హేమంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంతో పనిచేయండి..పార్టీ బలోపేతానికి కృషిచేయండి

*- టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులు హర్షవర్ధన్*

**అరకలోయ మే 8 ప్రభాతవార్త**

అరకలోయ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ సంస్థ గత ఎన్నికల పరిశీలకులు హర్షవర్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర నేతృత్వంలో, పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఆధ్వర్యంలో అరకులోయ నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న హర్షవర్ధన్ మాట్లాడుతూ మండల కమిటీల ఏర్పాటుపై చర్చించారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కీలకమని, ప్రతి ఒక్కరు ఐకమత్యంగా పనిచేసే రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో టిడిపి విజయం సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అలాగే 2029 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అరకులోయ నియోజకవర్గం, పాడేరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరేలా ఎప్పటినుండే పని చేయాలని చెప్పారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. చిన్న చిన్న విభేదాలు ఉన్నా, వాటిని పక్కనపెట్టి పార్టీ శ్రేయస్సు కోసం, బలోపేతం కోసం ఐకమత్యంతో పని చేయాలన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు విసిగి చెంది ఉన్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు చేరవేయాలని చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక, మరియు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అరకులోయ నియోజకవర్గం పరిధిలోని ఇతర పార్టీలోకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు టిడిపిలోకి చేరారు, వారికి పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సమావేశంలో అరకులోయ నియోజకవర్గముకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు పనిభారం తగ్గించాలని సిఐటియు డిమాండ్

**అరకులోయ, మే 9, ప్రభాతవార్త**

అంగన్వాడీలకు పని భారం తక్షణమే తగ్గించాలని సిఐటియు డిమాండ్ చేసింది. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు అరకులోయ లో ఉద్యమ శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణా తరగతులను ఉద్దేశించి సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడారు. అంగన్వాడీలు 42 రోజులు సమ్మె చారిత్రాత్మకమైందని తెలిపారు. కూటమి ప్రభుత్వం తెలుగుదేశం అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్న అంగన్వాడీలకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయాలని



కుట్ర చేస్తున్నారని చెప్పారు. మరోపక్క అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడి వ్యవస్థ వలన శిశు మరణాలు తగ్గుతున్నాయని, గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటున్నారని ఇలాంటి వ్యవస్థను సమస్త గతం చేసి అంగన్వాడి ఉద్యోగులందరినీ భద్రతమైన చర్యలు చేపట్టాలని అందుకు రెగ్యులర్ చేయాలని చెబుతుంటే, మరోవైపు పాలకులు వ్యవస్థను ఏ రకంగా నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. మే 20 న దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని జరుగుతున్న సమ్మెను పెద్ద ఎత్తున అంగన్వాడీ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిస బతుకులు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రేఖ, జిల్లా అధ్యక్షులు కార్యదర్శి కే భాగ్యలక్ష్మి డి .నాగమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జాన్ని భగత్ రాం, జిల్లా సహాయ కార్యదర్శి యస్ బి పోతురాజు అరకు ప్రాజెక్ట్ నాయకులు లక్ష్మి, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు ఆస్పత్రిలోనే ప్రసవం పొందాలి

**- స్త్రీ వైద్యనిపుణులు వాసవి**

**చింతపల్లి, మే 9, ప్రభాతవార్త**

గర్భిణులు విధిగా ఆస్పత్రిలోనే ప్రసవం పొందాలని స్త్రీవైద్యనిపుణులు డాక్టర్ ఎస్.వాసవి అన్నారు. శుక్రవా రం స్థానిక ఏరియా ఆస్పత్రిలో ప్రధాన మంత్రి సురక్షిత మంత్రిత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 190మంది గర్భిణులకు స్త్రీ వైద్యనిపుణులు వైద్యపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్లు చేశారు. ఈసందర్భంగా స్త్రీ వైద్యనిపుణురాలు మాట్లాడుతూ గర్భిణులు తొమ్మిది నెలల్లో ఒక్కసారైన స్కానింగ్ చేయించుకోవా లన్నారు. స్కానింగ్ చేయించుకోవడం వల్ల ప్రమాదకరమైన ప్రసవాలను ముందుగా



గుర్తించవచ్చునన్నా రు. గర్భిణులు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటూ పోషకాహారం తీసుకోవాలన్నారు. పురిటి నొప్పులు ప్రారంభమైన తరువాత ఆస్పత్రికి తరలించడం కంటే గర్భిణులు ప్రసవ సమయానికి పది రోజులు ముందుగా చింతపల్లి గర్భిణుల వసతి గృహంలో చేరాలన్నారు. గర్భిణులకు వసతి గృహంలో పూర్తి స్థాయిలు సదుపాయాలు, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గర్భిణులు, సహాయకులకు భోజన సదుపా యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి గర్భిణీ వసతి గృహం సేవలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. గృహాల్లో ప్రసవం పొందడం తల్లి. బిడ్డ ఆరోగ్యానికి సురక్షితం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సూప రింటెండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంక పాల్గొన్నారు.

## జ్వరబాధితులు విధిగా రక్తపరీక్షలు చేయించుకోవాలి

**- మలేరియాకు ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్స - డీఎంవో తులసి**

**చింతపల్లి, మే 9, ప్రభాతవార్త**



గిరిజన గ్రామాల్లో జ్వరబాధితులు విధిగా రక్తపరీక్ష చేయించుకోవాలని జిల్లా మలేరియా అధికారి(డీఎంవో) తులసి అన్నారు. శుక్రవారం స్థానిక ఏరియా ఆస్పత్రిని ఆమె సందర్శించారు. వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్లో మలేరియా కేసుల రి జిస్టర్లను పరిశీలించారు. ఏరియా ఆస్పత్రికి వస్తున్న మలేరియా బాధితులు, అందుబాటులోనున్న చికిత్స పై సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంకతో చర్చించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎపిడమిక్ సీజన్ ప్రారంభం కావడంతో గ్రామాల్లో జ్వరాలు ప్రబలుతాయన్నారు. జ్వరం వచ్చిన వెంటనే బాధితులు రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. మలేరియా నిర్ధారణ పరీక్షలు చేసేందుకు ఆశ కార్యకర్త వద్ద కిట్లు అందుబాటులో ఉంచామన్నారు. మలేరియా నిర్ధారణ జరిగితే సకాలంలో ఆస్పత్రికి వచ్చి చికి త్స పొందాలన్నారు. మలేరియాను నిరక్ష్యం చేయరాదన్నారు. ప్రధానంగా ప్రజలు ఈసీజన్లో ప్రత్యేక జా గ్రత్తలు తీసుకోవడం వల్ల మలేరియాకు దూరంగా ఉండవచ్చునన్నారు. ప్రస్తుతం మలేరియా కేసులు న మోదైన గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంవో సత్యనారా యణ, ఏఏఎంవో నీలకంఠం, చింతపల్లి, సీలేరు సబ్యూనిట్ అధికారులు బుక్కా చిట్టిబాబు, ఆర్ కన్నబాబు, ఎంటీఎస్ యుగంధర్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టడం ద్వారా బాలికల భవిష్యత్తుకు బంగారు బాట వేయవచ్చు

**- తమ్మంగుల సర్పంచ్ లక్ష్మయ్య**

**చింతపల్లి, మే 9, ప్రభాతవార్త**



బాల్య వివాహాలను అరికట్టి బాలికలకు బంగారు భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా వాసవ్య మహిళా మండలి చేస్తున్న కృషి అభినందనీయమని తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య అన్నారు. బాల్యవివాహాలను అరికట్టడంలో భాగంగా ఐసిడిఎస్ నిర్వహిస్తున్న కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమంలో భాగంగా తమ్మంగుల పంచాయతీ లో వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు సాగిన చిట్టిబాబు, సాగిన మంగ కుమారి తలారి రాధ, సీనియర్ అంగన్వాడీ కార్యకర్త పెంటమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోర వికాసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు బాల్య వివాహాలను అరికట్టడం, బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం, యువతి యువకులకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇప్పించడం, బాల్య వివాహాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించడం, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఐసిడిఎస్, వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు అభినందనీయులు అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ముందుగా తమ పంచాయితీలో నిర్వహించడం తమకెంతో గర్వకారణం అన్నారు. మన్యంలో అవగాహన లోపం వలన అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, విద్యార్థి దశలో బాల బాలికలు బడి బయట ఉండడం వలన వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని, అదే విధంగా యువతి, యువకులు తమలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, బాల్య వివాహాల వలన భవిష్యత్తులో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాలను నిర్వహించడం వలన ఈ ప్రాంతంలో యువతి, యువకులు సన్మార్గాన్ని ఎంచుకోవడం వలన వారి భవిష్యత్తు బాగుపడడమే గాక మంచి సమాజ స్థాపనకు అది దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ కార్యకర్తలతో పాటు కిశోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలిచింది

**వి.ఆర్.పురం,మే 9,ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం, పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితులకు కొండంత అండగ నిలిచిందని, జెడ్.పి.టి.సి సభ్యులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ.రంగారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం రేఖపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నాయకులు సమావేశం అయ్యారు. సమావేశంలో జెడ్.పి.టి.సి రంగారెడ్డి పోలవరం నిర్వాసితుల విషయం పై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పోలవరం నిర్వాసితులు, సర్వేలు జరుగుతాయా లేదా ? తమకు ఆర్.అండ్.ఆర్ ప్యాకేజి వస్తుందా, రాదా ? అనే సందేహాలతో నిత్యం గందరగోళానికి గురయ్యారనన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే గత ఐదేళ్ల గందరగోళానికి తెరపడిందన్నారు. సర్వేలు,గ్రామ సభలు ముగింపు దశకు చేరుకున్నాయని, ఇక ప్యాకేజి,పునరావాస కల్పనే మిగిలిందన్నారు. ఆ ప్రక్రియ సైతం త్వరలో ఊపందుకోనుంద న్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యల విషయమై, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల.శిరీషదేవి ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్,చింతూరు ఐటిడిఎ పిఒ లతో మాట్లాడుతున్నారన్నారు. నియోజక వర్గ సమస్యలు, ముఖ్యంగా ముంపు మండలాల సమస్యలను ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్తున్నారని తెలిపారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం నిరాతరం కృషిచేస్తున్న ఎమ్మెల్యే శిరీషదేవి, మఠం.విజయ్ భాస్కర్ లకు మండల టిడిపి నాయకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జెడ్.పి.టి.సి సభ్యులు ముత్యాల. రామారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్, ఆ పార్టీ సీనియర్ నాయకులు బీరకా సూర్యప్రకాష్‌రావు, బొర్రా నరసింహారావు, ముత్యాల. చంద్రశేఖర్ రావు, మల్లికార్జునరావు, బి.ఆది, ఎం.శంకర్రావు, సత్యనారాయణ, వెంకన్న, ముత్యాలరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## చోడవరంలో ఘనంగా వెంకన్న కళ్యాణ మహోత్సవం

**చోడవరం, మే 9, ప్రభాతవార్త**



చోడవరం శ్రీ ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో శ్రీవారి ఉత్సవ కమిటీ చైర్మన్ వింజమూరి శంకర్ కమిటీ సభ్యులు, శ్రీవారి అక్షయపాత్ర అన్న సమారాధన సేవా సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 46వ వార్షిక కళ్యాణ ఉత్సవము గురువారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దంపతులతో పాటు అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి తిరువీధి ఉత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి. సత్యనారాయణ మూర్తి, శ్రీ కందర్ప రమణమూర్తి, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, తాడి పనసారెడ్డి, చావలి నూకరాజు అర్చకులు శ్రీమాన్ ఆరవెల్లి శేష రామ గోపాలాచార్యులు, గుంటూరు శాంతా రామాచార్యులు, గుంటూరు వాసు, మహిళా మండలి సభ్యులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు

## గృహ ప్రవేశాలకు ఇళ్ళు సిద్ధం కావాలి

**- ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు**

**రాజవొమ్మంగి, మే 9, ప్రభాతవార్త**



ప్రభుత్వ పథకంలో నిర్మాణదశల్లో ఉన్న గృహాలు జూన్ 12 తేదీ గృహ ప్రవేశ ప్రభుత్వ కార్యక్రమాలకు సిద్ధం చేయాలని ఎంపిడిఒ లోకుల యాదగిరేశ్వరరావు సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు సూచించారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో గృహనిర్మాణశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్తో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏ.ఇ వెంకటరాజు మాట్లాడుతూ మండలంలో 267 గృహాలకు 93 మాత్రమే పూర్తి అయ్యాయని అన్నారు. 174 గృహాలు వివిధదశల్లో ఉన్నాయని అన్నారు. ఈనెలాఖరుకు అన్ని గృహాలు పూర్తి కావడానికి ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ లబ్ధిదారులను చైతన్యపర్చా లన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ లోకుల యాదగిరేశ్వరరావు, హౌసింగ్ ఏ. ఇ వెంకటరాజు, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## కిశోర బాలికల సాధికారత మన అందరి బాధ్యత

**- కిషోర్ బాలికల రక్షణపై ప్రత్యేక దృష్టి అవసరం**

**- గొందూరు అంగన్వాడీ టీచర్ ఎస్ చిన్నారి**

**పాడేరు, మే 9, ప్రభాతవార్త**



వేసవి సెలవుల నేపథ్యంలో స్వగ్రామాలకు వచ్చి స్వేచ్ఛగా గడిపే కిషోర్ బాలికల రక్షణపై తల్లిదండ్రులు, సమాజం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని గొందూరు అంగన్వాడి టీచర్ ఎస్.చిన్నారి అన్నారు. శుక్రవారం పాడేరు సచివాలయం 2 లో కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, బాలికలు ఎక్కడికైనా బయటికి వెళ్లేటప్పుడు తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి కావాలని, వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదేనని ఆమె స్పష్టం చేశారు. బాలికలు విద్యా, ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు పూర్తి భాగస్వామ్యంతో వ్యవహరించాలని పిలు పునిచ్చారు. కిశోర బాలికల సాధికారత మనందరి బాధ్యత అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కె ఛాయాదేవి, కె వసంత కుమారి, కె గోవిందమ్మ, ఏ నేమ్ విజయలక్ష్మి, ఆశ జి సుశీల, లలిత,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు కుటుంబానికి యు.టి.ఎఫ్ రూ. 3 లక్షలు చెక్ అందజేత

**రాజవొమ్మంగి, మే 8, ప్రభాతవార్త**




లాగరాయి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు పూసం సత్యనారాయణదొర (బుజ్జి) గింజర్తి ఎంపీపీ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఫిబ్రవరి 14వ తేదీన మృతి చెందిన విషయం తెలిసిందే శుక్రవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో యుటిఎఫ్ మండలాధ్యక్షులు పివీ సుబ్బారావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా యుటిఎఫ్ నేతలు కుటుంబ సభ్యులకు రూ. 3 లక్షలు చెక్కులను అందజేశారు. ఇప్పటివరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 369 మంది సభ్యులకు గాను 6,47,88, 875 రూపాయలు ఈ చెక్కుతో కలిపి చెల్లించడం జరిగిందని తెలియజేయడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ అన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, జిల్లా సహాధ్యక్షులు మహేష్, జిల్లా కార్యదర్శులు ఆదిరెడ్డి, రమేష్ బాబు, యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ డైరెక్టర్ పైడిమిల్లి, రంపచోడవరం అధ్యక్షులు సనాతన బాబు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, కుటుంబ సంక్షేమం బి. శ్రీనుబాబు, యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు బి వెంకటలక్ష్మి, మండల కార్యవర్గ సభ్యులు సత్యవతి, పత్రికాకార్యదర్శి టిఎల్ఎన్ మూర్తి, పొట్టబోయిన రమణ, శ్రీనివాస్ దొర, సత్యనారాయణ, రామకృష్ణ, లక్ష్మణరావు, తిరుమలేష్, కోడూరు లోవరాజు, నాగమణి, లక్ష్మీ ప్రసన్న, ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి రాజబాబు, యుటిఎఫ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## శివాలయం నిర్మాణం కొరకు భూమి పూజ చేసిన హైకోర్టు అడ్వకేట్ శ్రావణ్ కుమార్ దంపతులు



పాచిపెంట మే 9, ప్రభాతవార్త

మండలంలో మాతుమూరు గ్రామానికి చెందిన( కీర్తి శేషులు) నైదాన త్రినాధ కుమారుడుహైకోర్టు అడ్వకేట్ అయిన నైదాన శ్రావణ కుమార్ దంపతులు గ్రామంలో శివాలయం నిర్మాణం కొరకు భూమి పూజ శుక్రవారం ప్రారంభించారు. పాచిపెంట గ్రామానికి చెందిన వేద పండి తులు అడ్డగూడూరు రాంబాబు పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధ లతో ఆలయ నిర్మాణం ఏ విధమైన ఆటంకం కలగకుండా నిర్మాణం పూర్తి అయ్యే విధంగా హైకోర్టు అడ్వకేట్ దంపతులు దేవదేవుని ప్రార్థించారు. ఆలయ నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అదే విధంగా గ్రామ సర్పంచ్ ప్రతినిధి బి ధనుంజయ్ రావు గ్రామ పెద్దలు హాజరయ్యారు.

## పాంచాలిలో ఇంటింటా ప్రకృతి వ్యవసాయ విస్తరణ

పాచిపెంట, మే 9, ప్రభాతవార్త



గ్రామంలో రైతులందరూ తమకున్న విస్తీర్ణంలో కనీసం 10% ఈ సంవత్సరం ప్రకృతి వ్యవసాయం చేయాలని సర్పంచ్ యుగంధర్ పిలుపునిచ్చారు. గ్రామంలో ఇంటింటికి నవధాన్యాలు సాగు కార్యక్రమంలో పాల్గొంటూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రకృతి వ్యవసాయ ప్రయోజనాలను రైతులకు వివరించారు. భూసారం పెంపొందించాలంటే నవధాన్యాల సాగుకు రైతులు ప్రాధాన్యం కల్పించాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. గ్రామంలో సిఆర్పి తిరుపతి నాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఈదిబిల్లి శ్రీను ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ప్రకృతి సేద్య సిబ్బంది గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## గిరిజనులకు చట్టాలపై అవగాహన



కురుపాం, మే 9, ప్రభాతవార్త

చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి.నారాయణరావు తెలిపారు. శుక్రవారం మండలంలో టేకర్ కండి, బళ్ళు కోట గిరి జన గ్రామాలలో పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మారు మూల ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు చట్టాలు తెలుసుకోవాలని ఆయన అన్నారు. నాటు సారా తయారుచేసిన విక్రయించిన కొనుగోలు చేసిన వారిపై కఠినంగా శిక్ష ఉంటుందని తెలిపారు. అలాగే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన, వాహనం నడిపేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు ఉండాలని లేని వారిపై చర్యలు తీసు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీలకు ఆరోగ్య తనిఖీలు



దత్తిరాజేరు, మే 9, ప్రభాతవార్త

ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కే కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 22 మంది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య తనిఖీలు రక్త పరీక్షలు చేపట్టడం జరిగిందని ప్రాథమిక వైద్యాధికారి కే రఘు తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మావతి గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరిస్థితిని వివరించారు. ఆరోగ్య విద్య ద్వారా గర్భిణీ స్త్రీలు తీసుకున్న ఆహారం గురించి మంచి పోషక విలువలు కలిగిన ఆకుకూరలు కాయగూరలు క్యారెక్టర్ ఐరన్ కంటెంట్ ఉండే ఆహార పదార్థాలు పాలు ప్రతిరోజు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. ఎస్ చింతలవలస సాయిరాం పద్మావతి గర్భిణీ స్త్రీలకు ఆశా కార్యకర్తలకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ దేవి గిరిబాబు బి మురళి సూపర్వైజర్ శ్రీనివాస్ లక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాన్యువల్ పద్ధతిలో ఉపాధ్యాయ బదిలీలకు ప్రభుత్వం సానుకూలం

### ఎంఎల్సి శ్రీనివాసులునాయుడు వెల్లడి



నెల్లిమర్ల, మే 9, ప్రభాతవార్త

ఉపాధ్యాయుల బదిలీలకు ఆన్లైన్ విధానంలో కాకుండా మాన్యువల్ పద్ధతిలోనే కౌన్సిలింగ్ నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సి గాదె శ్రీనివాసులు నాయుడు వెల్లడించారు. నెల్లిమర్లలో ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఉపాధ్యాయ బదిలీలను మాన్యువల్ పద్ధతుల్లో నిర్వహించాలని ఉపాధ్యాయులు చేస్తున్న అభ్యర్థనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వివరించారు. ఇందుకు ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసింది అన్నారు. పిఆర్టియు నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కె.ఎస్.జె మోహన్, ప్రధాన కార్యదర్శి కదలి సత్యసాయి గణేష్, మండల కమిటి ఉపాధ్యక్షుడు మద్దిల సన్యాసిరావు, జిల్లా ఉపాధ్యక్షుడు తాలాడ మహేష్ తదితరులు ఉన్నారు.

## కార్మికులకు తక్షణమే గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలి

### బీజేపీ నాయకులు శ్రీధర్, ప్రసాద్ డిమాండ్



నెల్లిమర్ల, మే 9, ప్రభాతవార్త

నెల్లిమర్ల జూట్ మిల్లు రిటైర్డ్ కార్మికులకు లేబర్ కోర్టు తీర్పును అనుసరించి తక్షణమే గ్రాట్యుటీ చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని బిజెపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ బూర్లె శ్రీధర్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యపై బిజెపి మండల కమిటి అధ్యక్షుడు మైపాడ ప్రసాద్‌తో కలిసి శుక్రవారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని డిప్యూటీ తహశీల్దార్ రవిశంకర్కు వినతి పత్రం సమర్పించారు. అలాగే తహసీల్దార్ బి.సుదర్శనరావుతో కూడా మాట్లాడి కార్మికుల సమస్యలను వివరించారు. బెజెపి మండల కమిటీ అధ్యకుడు మైపాడ ప్రసాద్ తో పాటు ప్రధాన కార్యదర్శి చందక గోవిందరావు పార్టీ నాయకులు దోమ నాగార్జున, వెలిచేటి రమేష్ బాబు, రిటైర్డ్ కార్మికులు పాల్గొనారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

గజపతినగరం, మే 9,ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఏ( పొలిటికల్ సైన్స్) బి.కాం (కంప్యూటర్స్) బి.యస్సీ - కంప్యూటర్స్ -మ్యాథ్స్, కెమిస్ట్రీ-ఫిజిక్స్, బోటనీ-జువాలాజీలలో మొదటి సంవత్సరం అడ్మిషన్లు మొదలైనట్లు పేర్కొన్నారు. మొదటి సంవత్సరం జాయిన్ అయ్యే విద్యార్థులు ఎటువంటి ఫీజు చెల్లించవసరంలేదని, పూర్తి ఉచితం అని తెలిపారు. సీట్లు పరిమితంగా ఉన్నాయని, నాణ్యమైన విద్య కోసము తమ కాలేజీలో చేరాలని కోరారు. అడ్మిషన్లు కోసము -9912362922, 95819 67709 ఈ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## హంతకుడిని పట్టుకున్నాం : సీఐ



శృంగవరపుకోట, మే 9,ప్రభాతవార్త

మండలంలోని చామలాపల్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన హత్య కేసు సంఘటనకు సంభందించి హంతకుడిని పట్టుకున్నామని సీఐ వీన్.మూర్తి శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలను సీఐ తెలిపారు. చామలాపల్లి గ్రామానికి చెందిన తొత్తడి ప్రసాద్ ను అదే గ్రామానికి చెందిన నడుపురి మురళి బుధవారం రాత్రి కత్తితో హతమార్చాడు. తరువాత మురళి సంఘటన స్థలం నుంచి పరారయ్యాడు.మృతుడు ప్రసాద్ కుటుంబం సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు హంతకుడు మురళీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు హంతకుడు మురళీ మోటారు సైకిల్ పై విశాఖపట్నం వైపు పరారవుతున్నట్లు తెలియడంతో మురళీని పోతనాపల్లి జంక్షన్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి హత్యకు ఉపయోగించిన కత్తిని అలాగే మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మురళీని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. వివాహేతర సంబంధం ఉందని కారణంగా ప్రసాద్‌ను మురళీ హత్య చేసి ఉండచ్చోని సమాచారం.

## తోటపల్లి పనులను ప్రారంభించిన కళా వెంకటరావు

గరివిడి మే,9 ప్రభాతవార్త



మండలంలోని దుమ్మెద గ్రామంలో తోటపల్లి పనులను చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావు ప్రారంభించారు. సుమారు ఆరు కోట్ల విలువైన పనులను ఆయన ప్రారంభించి రైతులకు సాగు నీరు అందించేందుకు మార్గం సుగమం చేశారు.గత కొంతకాలంగా తోటపల్లి కాలువ లో నీరు ప్రవహించేందుకు ఆటంకంగా నిలిచిన మొక్కలు,ఇతర మట్టిని భారీ వాహనాలు తో తొలగించే పనులను ఆయన భూమి పూజ తో శ్రీకారం చుట్టారు. రైతులకు సాగు నీరు పుష్కలంగా అందించేందుకు పనులు చేపట్టడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు.కాగా తోటపల్లి పనులను 40 కోట్ల వ్యయం తో పూర్తి చేయనున్నట్లు కిమిడి ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ3ఎంపిపి పైల బలరాం, టీడీపీ నాయకులు సారిపాక సురేష్,యజ్జిపురపు సత్యం, వెంపడాపు రమణమూర్తి, జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



## దబ్బగడ్డ డిశిర్లాం రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

మక్కువ మే 9 ప్రభాతవార్త

మండలంలోని దబ్బగడ్డ - డి.శిర్లాం, కొత్తవలస - డి.శిర్లాం గ్రామాల రహదారుల నిర్మాణానికి మోక్షం ఎప్పుడని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, ఓబిసి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీశంకర రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గోతులు ఏర్పడిన దబ్బగెడ్డ-డి.శిర్లాం రహదారిలో బైఠాయించి నిరసన తెలిపారు. లోవర కండి గ్రామ సమీపంలో నీటి ప్రవాహం అధికమయ్యి రోడ్డులో రాకపోకలు దాదాపు నిలిచిపోతాయన్నారు. తక్షణమే అక్కడ కల్వర్టు కట్టి రోడ్డు ఎత్తు చేసి వర్షా కాలానికి ముందే తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. కోట్లాది రూపాయలకు కాంట్రాక్టర్ కు కాంట్రాక్టు ఇచ్చి, సకాలంలో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకపోతే కాంట్రాక్టర్‌పై సంబంధిత పాలకులు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వర్షాకాలానికి ముందే ఆయా రోడ్డులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తమ నియోజకవర్గంలోని రోడ్డు నిర్మాణానికి గిరిజన శాఖ మంత్రి చొరవ చూపాలని కోరారు.

## ప్రపంచస్థాయిలో అమరావతికి అగ్రస్థానం : ఎమ్మెల్యే కళా వెంకట్రావు

చీపురుపల్లి, మే 9,ప్రభాతవార్త



ప్రపంచస్థాయిలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరావతికి అగ్రస్థానం కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి జరుపుతున్నారని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయంలో కళా వెంకట్రావు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమరావతి అభివృద్ధి పట్ల జరుపుతున్న పనులను చూసి ఓర్వలేక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ మోహన్ రెడ్డితో పాటు అవాకులు చవాకులు పేలుతున్నారని ఆయన ఆరోపించారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి అతి తక్కువ వ్యవధిలోనే గత వైసిపి పాలనలో పరిష్కారం కాని అనేక సమస్యలను పరిష్కరించామని సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు, గరివిడి మండల నాయకులు పైల బలరాం, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, పాల్గొన్నారు.

## అప్పయ్యపేటలో నవోదయం 2.0 అవగాహన ర్యాలీ



నెల్లిమర్ల, మే 9, ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట పంచాయితీ మదుర అప్పయ్యపేట గ్రామంలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల ఎక్సైజ్ ఎస్ఐలు ఎం.నాగేశ్వర రావు, యు.నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఎక్సైజ్ సిబ్బంది జరిపిన తనిఖీల్లో కూడా నాటు సారా ఆనవాళ్లు లభించలేదు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులను ఉద్దేశించి ఎస్ఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా ఈ గ్రామంలో ఎలాంటి కేసులు నమోదు కానందున నాటు సారా రహిత గ్రామంగా ప్రకటించేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్సిలు ఎం. అప్పారావు, కానిస్టేబుల్ సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల సమ్మె నోటీసు

గజపతినగరం, మే 9, ప్రభాతవార్త



ఈనెల 20వ తేదీ నుంచి వివిధ వర్గాల కార్మికులు చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గజపతినగరం, పురిటిపెంట పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు తమ సమ్మె నోటీసులను ఆయా పంచాయతీ కార్యదర్శులకు, ఎంపీడీవోకు శుక్రవారం అందజేశారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పలు డిమాండ్లతో జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో పంచాయతీ కార్మికులు, మండలంలో ఉన్న గ్రీన్ అంబాసిడర్‌లు సమ్మెలో పాల్గొంటారని పురిటిపెంట పంచాయతీ కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయ ఏవో పుష్పలత, గజపతినగరం సచివాలయం గుమస్తాలకు సమ్మె నోటీసులు అందజేసినట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి, బి కనకరాజు, కోటేశ్వరరావు, బి గోవింద, పి కృష్ణ, కే .రాము, బి. అప్పలస్వామి, గణేషు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు పాల్గొన్నారు.

## ఘనంగా తడుపులమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవాలు

వేపాడ, మే 9, ప్రభాతవార్త




మండలంలోని నీలకంఠరాజపురం గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ తుడుపులమ్మ తల్లి గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. దశాబ్దాల కాలం క్రితం నిర్మించిన ఈ గ్రామ దేవత గుడి శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులందరూ ఐకమత్యంగా గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆ మేరకు సుమారు 15 లక్షల రూపాయలు అంచనాలతో పనులు ప్రారంభించి పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో బుధ, గురు, శుక్రవారాల్లో వేద పండితులు దుర్భ సుబ్రహ్మణ్యం శాస్త్రి ఆధ్వర్యంలో గ్రామ దేవత విగ్రహ పునః ప్రతిష్ట, హోమాలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళల కోలాటంతో పాటు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి.

## సారిపల్లి బ్రహ్మంగారి ఆలయంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

నెల్లిమర్ల, మే 9, ప్రభాతవార్త

మండలంలోని సారిపల్లి గ్రామంలో నిర్మించిన వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వామి వారి శిలాయంత్ర విగ్రహ ధ్వజ పూర్ణ శిఖర ప్రతిష్ట మహోత్సవం. గత మూడు రోజులుగా జరిగి శుక్రవారం ఘనంగా ముగిశాయి. శుక్రవారం ఉదయం 9.37 గంటలకు శిఖర ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. అలాగే 11 గంటలకు శ్రీవీర గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి శాంతి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వేలాది మందికి అన్నసమారాధన కార్యక్రమంచేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ పార్క్ స్థల పరిశీలన



రామభద్రపురం, మే9, ప్రభతావార్త

స్థానిక మండల పరిధిలోని కొట్టక్కి రెవిన్యూ పరిధిలోని యల్పీయమ్ 6342లో 187.22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కానున్న యమ్ యస్ యమ్ ఇ పార్క్ స్థలాన్ని శుక్రవారం ఉదయం స్థానిక మండల తహశీల్దార్ ఆకుల సులోచనరాణి పరిశీలించారు.రాష్ట్ర చిన్న,మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్,యన్ ఆర్ ఐ సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు చేతులు మీదుగా నేడు ఉదయం 10.00 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు స్థానిక యస్ఐ వెలమల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## చీపురుపల్లి ఎంపీడీవోగా త్రినాధరావు..

చీపురుపల్లి, మే 9, ప్రభాతవార్త

చీపురుపల్లి నూతన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎల్ త్రినాధ రావు శుక్రవారంబాధ్యతలు చేపట్టారు. ప్రమోషన్‌లో భాగంగా చీపురుపల్లి ఎంపీడీవోగా ఆయన నూతనంగా నియామకమయ్యారు.

## నాటు సారా రవాణా చేస్తు ఇద్దరు అరెస్ట్ : సిఐ శ్రీనివాస రావు



కురుపాం, మే,9 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనంపై అక్రమంగా నాటుసారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేసినట్లు కురుపాం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కురుపాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గలజిఎం వలస మండలం చిన మేరంగి గ్రామంలో అక్రమంగా నాటు సారా అమ్మకాలను నిరోదించే కార్యక్రమంలో భాగంగా దాడులు చేసిఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 80లీటర్ నాటు సారా ద్విచక్రవాహనం సీజ్ ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. సీఐ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారీ రవాణా, అమ్మకాలు చేసినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాటుసారాను అరికట్టడానికి వాటికి సంబంధించి ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు.



## బంగ్లాలో ప్రజాదర్బార్

విజయనగరం, మే 9, ప్రభాతవార్త ప్రతినిధి

నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయ నగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు శుక్రవారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన హౌసింగ్, పింఛన్లు, రోడ్లు, కాలువలు, విద్యుత్ తదితర అంశాలపై వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం పంపించి ఆయా సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఈనెల 20న మినీ మహానాడు : అదితి గజపతి రాజు

విజయనగరం, మే 9, ప్రభాతవార్త ప్రతినిధి





టీడీపీ విజయనగరం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం పార్టీ కార్యాల యం అశోక్ బంగ్లాలో జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు హాజరయ్యారు. సమావేశంలో ముందుగా జమ్మూ కాశ్మీర్‌లో దేశరక్షణ కోసం ప్రాణాలు అర్పించి వీరమరణం పొందిన రాష్ట్రానికి చెందిన జవాన్ మురళినాయక్ చిత్రపటానికి నివాళి అర్పించారు, వారి ఆత్మకు శాంతి కలగాలని, అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జరిగే పార్టీ కమిటీల నియామకంలో అందరు సమన్వయంతో పనిచేయాలని, కె ఎస్ ఎస్, బూత్ ఇంచార్జ్, కో ఇంచార్జ్ నియామకం, గ్రామ, డివిజన్ కమిటీల నియామకం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పుల కోసం ప్రభుత్వం దరఖాస్తులు చేసుకొనే అవకాశం కల్పించిందని, ఈ విషయం ప్రజలకు తెలియజేయాలని, ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేలా కృషి చేయాలని కోరారు. ప్రతి ఏడాది లాగానే మినీ మహానాడు ఈ నెల 20వ తేదీన పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో జరుగుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్ లో గల ఎన్టీఆర్ విగ్రహం మెట్లు, విగ్రహం సరిగా లేనందున నూతన విగ్రహాన్ని, మెట్లను ఏర్పాటు చేసి ఈ నెల 19వ తేదీన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరుగుతుందని ఈ సందర్బంగా పార్టీ శ్రేణులకు తెలిపారు. పార్టీ నాయకులు ఐ వి పి రాజు, కర్రోతు నరసింగ రావు, బొద్దల నరసింగ రావు, ప్రసాదుల ప్రసాద్ తో పాటు నియోజకవర్గం పరిధి లోని నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో నర్సుల పాత్ర కీలకం

### అంతర్జాతీయ నర్సుల వారోత్సవాల సందర్భంగా నైటింగేల్కు నివాళి



కురుపాం, మే 9,ప్రభాతవార్త

ఆసుపత్రులోపాటు క్షేత్రస్థాయిలో వైద్య సేవలందించడంలో నర్సులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆసుపత్రి సూపరిం టెండెంట్ శోభారాణి అన్నారు. ఈ నెల 12వ తేదిన అంతర్జాతీయ నర్సుల దినోత్సం వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కురుపాం ఆసుపత్రిలో హె డ్ నర్సు జి.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల వారోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళుల అర్పించారు. ఈ సందర్భంగా నైటింగేల్ ఆశయాలకు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేసారు. ఆసుపత్రిలో రోగులకు పల్లు, రొట్టెలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్,మౌనిక, సుకృత, ఆశాలత, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## ప్రతీ నియోజకవర్గంలో ఫ్లాటెడ్ కాంప్లెక్స్

### రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాసరావు

నెల్లిమర్ల, మే 9, ప్రభాతవార్త





ప్రతీ నియోజకవర్గంలో ఒక ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. రాష్ట్రంలోని మొట్టమొదటి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు నెల్లిమర్ల మండలం సారిపల్లి వద్ద శుక్రవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయడానికి 2014-19 మధ్య కాలంలోనే ఆయన ప్రతిపాదించారని అన్నారు. సంక్షేమం తోపాటు అభివృద్ధి కూడా తమ ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. నెల్లిమర్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ ఛైర్మన్ ఎస్.రామారావు, డెంకాడ ఎంపిపి బి.వాసుదేవరావు, ఆర్‌డిఓ కీర్తి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మురళీమోహన్, పరిశ్రమల కేంద్రం ఏడి రామకృష్ణ, తాహసీల్దార్ సుదర్శనరావు, మున్సిపల్ కమిషనర్ తారకనాథ్, ఇతర అధికారులు, కూటమి నాయకులు చనమల్లి వెంకటరమణ, మహంతి చిన్నమనాయుడు కంది చంద్రశేఖర్, పసుపులేటి గోపి పాల్గొన్నారు. భారత్ సరిహద్దుల్లో పాకిస్తాన్ సైనికుల కాల్పులు కారణంగా మృతి చెందిన సత్యసాయి జిల్లాకు చెందిన అమర జవాన్ మురళీ నాయక్‌కు ఈ సందర్భంగా నివాళులర్పించారు.

## వైభవంగా తలారీ సత్యవమ్మ పేరంటాలు తీర్థం

### అలరించిన గుర్రం ఎడ్ల బండి పోటీలు



లక్కవరపుకోట, మే 9, ప్రభాతవార్త

మండలంలోని తలారి గ్రామంలో గల శ్రీ సత్యవమ్మ పేరంటాలు తీర్థం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పేరంటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ తీర్థం సందర్భంగా ఉదయం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరి మొదటి బహుమతిగా 10 వేలు మొదలు కొని మొత్తం 10 బహుమతులు సీనియర్ జూనియర్ గ్రూప్‌లుగా విభజించి అందజేసారు. సాయంత్రం జిల్లా స్థాయి గుర్రపు పరుగు పందాలు ఏండ్ల బండ్ల పరుగు పందాలు నిర్వహించగా వీటిని చూసేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జడ్పీ ఛైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి మాజీ డిసిసిబి చైర్మన్ చినరామునాయుడు పోటీలను తిలకించి పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు. వైసీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం కండక్టర్ ఝాన్సి గ్రూపు ఆధ్వర్యములో డాన్స్ అద్భుతంగా ప్రదర్శించారు.


**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్**
వి టి అగ్రహారం బ్రాంచి, విజయనగరం

**ఆటో వేలం / అమ్మకం**

| క్ర.సం. | రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ | మోడల్ | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| 1 | AP39 VC 7223 | PIAGGIO APE AUTO DX | 2023 | రూ.2,50,000/- | రూ.25,000/- |

1. ఆటోను సందర్శించుటకు సంప్రదించవలసిన e-APGVB వి టి అగ్రహారం ఫోన్ నెం.8332040704
2. ధరావత్తు ఖాతా నెం.95243022862 లో NEFT ద్వారా చెల్లించాలెను. IFSC Code : APGV0002286
3. వేలం జరుగు ప్రదేశం : APGVB, వి టి అగ్రహారం
4. వేలం తేది మరియు సమయం : 23.05.2025 ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు వేలం నిర్వహించబడును.
5. బిడ్ పెంపుదల మొత్తం : రూ.2,500/-
6. "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" అను పద్ధతిలో
7. వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి సర్వహక్కులు కలవు.

తేది : 09-05-2025 సం/- అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

# బదిలీలు రేషలేజేషన్‌లో టీచర్లకు న్యాయం చేయాలి

ఆమదలవలస, మే 9 ప్రభాతవార్త:

ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా బదిలీల చట్టం ద్వారా చేపట్టనున్న టీచర్ల బదిలీలలో రేషనలైజేషన్ కాబడిన టీచర్లకు న్యాయం చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఎస్వీ రమణమూర్తి, జి.రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వం చేపట్టిన పాఠశాల స్ట్రక్చర్‌లో మార్పులు కారణంగా తమ ప్రమేయం లేకుండానే టీచర్లు పెద్ద ఎత్తున రేషనలైజేషన్‌కు గురవు తున్నారని వీరికి బదిలీల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల వీరు జిల్లాలో దూర ప్రాంతాలకు బదిలీ అవ్వనున్నారని వీరికి ప్రస్తుత పని చేస్తున్న స్టేషన్ పాయింట్లతో పాటు పాత స్టేషన్ పాయింట్లు కూడా 8 సంవత్సరాలకు మించకుండా ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మూడు, 4,5 తరగతులను సమీప పాఠశాలలో విలీనం చేయడం వల్ల అక్కడ పని చేస్తున్న ఎస్జీటిలు అలాగే ప్రాథమికోన్నత పాఠశాలలలో 6,7,8 తరగతులను తొలగించి ప్రైమరీగా డిగ్రేడ్ చేయడం వల్ల అక్కడ పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు అలాగే ఉన్నత పాఠశాల నుండి 3,4,5 తరగతులు వెనక్కి రావడం వల్ల అక్కడ పనిచేస్తున్న కొంతమంది స్కూల్ అసిస్టెంట్లు రేషనలైజేషన్ అవుతున్నారని వీరి విషయంలో ఉన్నత విద్యాశాఖ అధికారులు న్యాయం చేయాలని కోరారు.

# తారురోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి



రేగిడి, మే 9 ప్రభాతవార్త:

మండలంలోని కొర్లవలస, పనసలవలస గ్రామాల మధ్య తారురోడ్డు మంజూరు చేయాలని మాజీ మంత్రి, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌కు స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు కడగల నాగరాజు, గేదెల సత్తిబాబు, బంకి గణేష్ తదితరులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కొర్లవలస జంక్షన్ నుండి పరశురాంపేట, గురవాం మధ్య రహదారి శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యే కోండ్రుకు వారు విజ్ఞప్తి చేశారు. వచ్చే విడత లో రేగిడి మండలంలోని ప్రాధాన్యత కలిగిన రోడ్లను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కోండ్రు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గురవాన నారాయణరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, దూబ ధర్మారావు, రేగిడి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కిమిడి అశోక్ కుమార్, గురవాన ధనుంజయ్, వావిలపల్లి నాగభూషన్, గేదెల బాలమురళీ, జయరాం, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన గ్రంథాలయ కార్యదర్శి

నందిగాం, మే 9 ప్రభాతవార్త:



స్థానిక శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజు గురువారం సందర్శించారు. వేసవి విజ్ఞాన శిబిరాల వివరాలను గ్రంథ పాలకులకు సత్తారు ఉదయకిరణ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు డెప్యూటీ లైబ్రేరియన్ శంకరరావు ఉన్నారు.

# ట్యాంకరుతో నీటి సరఫరా



నందిగాం, మే 9 ప్రభాతవార్త:

మండలం ప్రతాపవిశ్వనాథపురం పంచాయతీ సర్పంచ్ కోనారి రాజేశ్వరి తమ ఉదారతను చాటుకున్నారు. అదే పంచాయతీలో ఉన్న గ్రామం ఎస్సీ వీధివాసులు తాగు నీటికి ఇక్కట్లు ఎదుర్కొంటుండడంతో గత నెల రోజుల నుంచి తమ సొంత నిధులతో మంచి నీరు ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవం

సీతంపేట, మే 9 ప్రభాతవార్త:



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సీతంపేటలో నిర్మించిన శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం శనివారం నిర్వహించనున్నారు. ఉదయం 6 గంటలకు సుప్రభాతసేవ, తోమాలసేవ. సహస్రనామార్చన, నివేదన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి విశ్వక్సేన ఆరాధన పుణ్య వాహచనం, అంకురార్పణం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆలయ అధికారులు కోరుతున్నారు. శుక్రవారం ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఐటీడీఏ ఏపీవో చిన్నబాబు ఏకాంత సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువలో కూటమి ప్రభుత్వం

## అర్హత ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా -ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ 'కూన'



ఆమదాలవలస, మే 9 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు నియోజకవర్గం నుంచి వచ్చి వారి సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. సమస్య ఏదైనా తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల నుండి ఈ కార్యక్రమానికి విశేష స్పందన కనిపించింది. అర్జీలు అందుకున్న ఎమ్మెల్యే రవికుమార్ వివిధ శాఖల అధికారులకు ఫోన్ ద్వారా సమస్యను వివరించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్జీను అర్హతను బట్టి నిర్ణీత సమయంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి వివిధ పథకాలతో పాటు, నూతన రేషన్ కార్డులను అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మండల నాయకులు నూకరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీధర్, అన్నెపు భాస్కరరావు, నాగళ్ళ మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

# తేలిన రాళ్లుతో ఇబ్బందులు పడుతున్న వాహనచోదకులు

సంతబొమ్మాళి, మే 9,ప్రభాత వార్త:



సంతబొమ్మాళి–కోటబొమ్మాళి రహదారి పనులలో రోడ్డుపై రాళ్లు తేలిపోయి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి పనులకు 2.50 కోట్లు నిధులు మంజూరు కాగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇటీవల భూమి పూజ చేశారు. మంత్రి చొరవతో వెంటనే పనులు ప్రారంభం కాగా కోటబొమ్మాళి నుంచి పనులు మొదలు పెట్టారు. ప్రస్తుతం కోటబొమ్మాళి చెరువు నుంచి సీతన్నపేట వరకు, అలాగే దుర్గమ్మపేట నుంచి లక్ష్మిపురం అడ్డు రోడ్డు సమీపం వరకు రహదారి తవ్వి గ్రావెల్ (నల్ల రాళ్లు) వేశారు. అయితే ఈ రాళ్లు కొన్ని చోట్ల తేలిపోవడంతో ద్విచక్ర వాహన దారులు వాహనాలు నడిపేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కొంతమంది వాహనాలు స్లిప్ అయి ప్రమాదాలు కూడా జరిగాయి. తేలిన రాళ్లపై క్రసర్ డస్ట్ వేస్తే వాహన చోదకులకు ఇబ్బందులు తప్పుతాయని పలువురు అంటున్నారు. ప్రస్తుతం ఈ రహదారి పనులు ఆగి ఉన్నాయి. జరిగిన పనులకు సంబంధించి సక్రమంగా నీరు చిలకరించక పోవడతో దట్టమైన ధూళి లేచి వెనుక వచ్చే వాహనాలకు రహదారి కనబడని దుస్థితి నెలకొంటుంది. దీంతో చాలా మంది వాహన చోదకులు దుమ్ము ధూళితో నిండిపోతున్నారు. నిత్యం వాహనాలు రద్దీగా ఉండే ఈ రహదారిపై సత్వరమే తేలిన రాళ్లు తొలగించాలని వాహన చోదకులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారి పనులలో వాహన చోదకులు పడుతున్నా ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# ఆర్టీసీలో సరుకు రవాణా సేవలు వినియోగించుకోవాలి

## సహాయక మేనేజర్ దివ్య



సంతబొమ్మాళి, మే 9 ప్రభాతవార

ఎపియస్ ఆర్టీసీలో తక్కువ చార్జీలతో సరుకు రవాణా, కొరియర్ పార్శిల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని టెక్కలి ఆర్టీసీ సహాయక మేనేజర్ (సరుకు రవాణా) డి.దివ్య అన్నారు. శుక్రవారం టెక్కలి బస్ కాంప్లెక్స్‌లో ఉన్న ఆర్టీసీ పార్శిల్ కార్యాలయం తనిఖీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో భద్రంగా ఆర్టీసీ నిర్వహిస్తున్న సరుకు రవాణా సేవలను వినియోగదారులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. చార్జీలు తక్కువ ఉండడంతో ఎక్కువ మంది వినియోగదారులు ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆమె అన్నారు. ప్రతి డిపోలో ఉదయం 7 నుంచి రాత్రి 9 గంటల వరకు పార్శిల్ కార్యాలయం తెరిచి ఉంటాయని అన్నారు. వినియోగదారుడు ఎక్కువ మొత్తంలో సరుకు రవాణా చేయాలనుకుంటే డీజిటిలను అద్దె ప్రాతిపదికన ఇవ్వనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 7331147260, 9908190801, 7093346220 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి, శ్రీకాకుళం డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ యస్.ఆర్.కుమార్, ఈజర్, ఎటిబి ఏజెంట్ కమలాకర్ పాల్గొన్నారు.

# వీరఘట్టంలో రూ.50లక్షలతో సెంట్రల్ లైటింగ్

## వీరఘట్టంకు మహర్దశ



వీరఘట్టం, మే 9 ప్రభాతవార్త:

మండల కేంద్రం వీరఘట్టంలో పెట్రోల్ బంక్ నుండి ఒట్టిగెడ్డ వంతెన వరకు ఇరువైపులా రోడ్డుకు మధ్యలో 50 లక్షల రూపాయల వ్యయంతో సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణతో కలిసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, చైర్మన్ కలిసి లైటింగ్‌ను ఏర్పాటు చేయనున్న రహదారిని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఈ లైటింగ్‌ను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నది తదితర అంశాలను సుడా సూపరింటెండెంట్ ఇంజనీర్ సుగుణాకరరావు విపులంగా వివరించారు. అలాగే ఎమ్మెల్యే సూచన మేరకు కోడి రామ్మూర్తి నాయుడు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు. పుట్టిన ఊరు కావడంతో ఈ విగ్రహానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఏది ఏమైనా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో వీరఘట్టం రూపురేఖలే మారనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్‌కు పట్టణ ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, సీనియర్ టిడిపి నాయకులు కర్నన అప్పలనాయుడు, వీరఘట్టం టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మినారాయణ, బల్ల హరిబాబు, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్, పొన్నాడ నాగేశ్వరరావు, సుడా ప్లానింగ్ అధికారి అమర్నాథ్ జనసేన జానీ తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి పరామర్శ



కవిటి, మే 9 ప్రభాతవార్త:

శిలగాం పంచాయతీ గుజ్జుపుట్టగ గ్రామానికి చెందిన మురపాల దుర్గారావు గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యం పాలయ్యాడు. వైఎస్సార్‌సీపీ కవిటి మండల అధ్యక్షుడు కడియాల ప్రకాష్ శుక్రవారం పరామర్శించి 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కొర్రాయి గోపాల్ పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్లు నియామకానికై దరఖాస్తులు ఆహ్వానం



కోటబొమ్మాళి, మే 9 ప్రభాతవార్త:

పారా లీగల్ వాలంటీర్లు నియామకానికై దరఖాస్తులు ఆహ్వానించటం జరిగిందని మండల న్యాయ సేవాధికార సంఘం అధ్యక్షులు (కోర్టు సముదాయం), ఎం.రోషిని తెలిపారు. శుక్రవారం ఆమె కోర్టు సిబ్బందిలో ఒక ప్రకటన విడుదల చేశారు. పారా లీగల్ వాలంటీర్లుగా పని చేయాలనకున్నవారు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు మరియు వయోవృద్ధులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్యులు/ఫిజీషియన్స్, విద్యార్థులు మరియు న్యాయసంబంధిత విద్యార్థులు (న్యాయవాదులుగా నమోదైనంతవరకు), రాజకీయేతర సభ్యులు, సేవాదృక్పదం కలిగిన ప్రభుత్వేతర సంఘ సభ్యులు, మైత్రి సంఘ సభ్యులు, ఇతర స్వయం సహాయక సంఘ సభ్యులు, అంగవైకల్యం కలిగిన సభ్యులు, ట్రాన్స్‌జెండర్స్ సభ్యులు అర్హులని, దరఖాస్తు చేయదలచిన వారు పదవ తరగతి అర్హత కలిగి ఉండాలని, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నౌపాడ, జలుమూరు రెవిన్యూ మండలాల పరిధిలో నివాసితులై ఉండాలన్నారు. ఆశక్తి గల అభ్యర్థులు రెండు పాస్ పోర్టు సైజు కలర్ ఫోటోలు, ఆధార్ కార్డు మరియు విద్యా సంబంధిత పత్రంలతో స్థానిక జూనియర్ సివిల్ కోర్డులో గల మండల న్యాయసేవాధికార సంఘం సిబ్బందికి ఈనెల 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సంప్రదించాలన్నారు. పారా లీగల్ వాలంటీర్లుగా నియమితులైనవారికి ఎటువంటి జీతభత్యములు గాని, పారితోషకములు గాని మరియు వేతనములు గాని చెల్లించబడవని అమె తెలిపారు.

# రసాయన రహిత వ్యవసాయంతో ప్రకృతిని కాపాడుకుందాం

కోటబొమ్మాళి, మే 9 ప్రభాతవార్త:



రసాయన రహిత వ్యవసాయం చేస్తే ప్రకృతిని కాపాడటంతో పాటు భూసారాన్ని పెంచి భావితరాలకు విషరహిత ప్రకృతిని, పంటభూములను అందిద్దామని వెలుగు ఏపీఎం శ్రీనివాసులు అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోగల దుప్పిలపాడు గ్రామంలో గ్రామస్థాయి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు కూన శ్రీనివాసరావు, గొల్లపల్లి సత్యవతిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది సింహాచలం, రమణమూర్తి, నిర్మల, హేమలత పాల్గొన్నారు.

# హత్య చేసిన నేరస్తుడు అరెస్టు




కోటబొమ్మాళి, మే 9 ప్రభాతవార్త:

కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డులోని వర్షిణి బ్యూటీ పార్లల్, లేడీస్ కార్నర్ నిర్వాహకురాలు నర్సిపురం లక్ష్మిని తన భర్త తిరుపతిరావు బుధవారం 3.30 గంటల సమయంలో అతి కిరాతకంగా పీకకోసి హత్య చేసిన సంఘటన విదితమే. ఈ మేరకు శుక్రవారం నేరస్తుడు తిరుపతిరావు పోలీసులకు లొంగిపోగా విలేకర్లు సమక్షంలో నిందితుడును ప్రవేశపెట్టి సిఐ కె.శ్రీనివాసరావు విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్యచేసిన తిరుపతిరావు భార్య గత రెండున్నర సంవత్సరాలుగా వేరేవేరేగా ఉంటున్నప్పటికీ తన భార్యకు అక్రమ సంబంధాలు ఉన్నట్లు పలుమార్లు అమె షాపువద్దకు వస్తూ భార్య చరవాణి ఇవ్వాలని అడుగుతూ ఇబ్బందులుకు గురి చేసేవాడని, తనకు దూరం పెట్టిందని కోపంతో గత కొన్ని రోజులుగా అనుమానం మరింత ఎక్కువ కావటంతో గత నెల 14వ తేదీన భార్యపై దాడి చేసిన విషయమై తనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు కూడా ఉందన్నారు. అయితే 2006లో వీరిద్దరికి వివాహం కాగా స్వంత గ్రామం సంతబొమ్మాళి మండలం బడేనర్సాపురం గ్రామంలో రెండేళ్ళు కాపురం చేసిన తరువాత కోటబొమ్మాళిలో అద్దె ఇంట్లో నివాసముండేవారని, తిరుపతిరావు చెడు అలవాట్లు, మద్యంకు బానిస కావడంతో ఆదాయం లేక ఇల్లు నడుపుటకు కష్టం అయిన నేపథ్యంలో లక్ష్మి బ్యూటీపార్లర్ షాపు నిర్వహిస్తు వస్తుందన్నారు. వీరికి ఇరువురు పిల్లలు కూడా ఉన్నారు. నిందితుడుకు కోర్టులో హాజరు పర్చటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్ఐ వి.సత్యన్నారాయణ, సిబ్బంది ఉన్నారు.

# రాజకీయలకతీతంగా మండలాభివృద్ధికి కృషి చేద్దాం: ఎమ్మెల్యే కోళ్ల


శృంగవరపుకోట, మే 9, ప్రభాతవార్త



రాజకీయలకతీతంగా మండలాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శుక్రవారం నియోజకవర్గంలోని జామి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పలు అభివృద్ధి పనులపై కోళ్ల సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య అదనపు సమావేశ భవనాన్ని సర్వసభ్య సమావేశంలో మరోక ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి కోళ్ల ప్రారంభించారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుంది- జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన

శృంగవరపుకోట, మే 9, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని అందువలన కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి కూటమి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సారి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించిందన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను విడుదల చేయక పోవడంతో అప్పట్లో అర్హులైన పేదలు అన్ని రకాలుగా నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిలోనే కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించిందని ఆయన తెలిపారు. అందువలన అర్హులైన వారు కొత్త రేషన్ కార్డుల కోసం త్వరగతిన దరఖాస్తు చేసుకోవాలని అలాగే మార్పులు, చేర్పులు, చిరునామా మార్పులకు ఇలా ఏడు రకాల సర్వీసులను ప్రభుత్వం అవకాశం కల్పించిందని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

# పండుగ సమయంలో పోలీస్ హెచ్చరిక : టౌన్ సీఐ



సాలూరు, మే 9, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో శ్రీ శ్యామలాంబ పండగ ఈ నెల 18 తేదీ నుంచి మూడు రోజులు జరగ బోవు నేపథ్యంలో టౌన్ సీఐ అప్పలనాయుడు జనాలు పాటించవలసిన నియమనిబంధనలపై హెచ్చరికలు జారీచేశారు. ముఖ్యంగా యువత పండగ సమయంలో మద్యం సేవించి బహిరంగ ప్రదేశాలలో తిరగడం నిషేధమన్నారు. అలాగే రాత్రి 11 తర్వాత సరైన కారణం లేకుండా ప్రజలు బయట ఉండకూడదన్నారు. అంతేకాకుండా శ్యామలాంబ గుడి దగ్గర అమ్మవారి దర్శనం కోసం వచ్చిన ప్రజలుకు ఆ రద్దీ సమయంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



# ఆపరేషన్ సింధూర్ విజయాన్ని హర్షిస్తూ ర్యాలీ



కవిటి, మే 9 ప్రభాతవార్త:

మండలం కవిటి గ్రామంలో "ఆపరేషన్ సింధూర్" విజయాన్ని హర్షిస్తూ గ్రామవాసులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. దేశ భద్రత కోసం నడిపిన ఈ సాహసోపేత ఆపరేషన్‌కు గౌరవంగా, కవిటి యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని దేశభక్తిని చాటారు. దేశ భద్రతా బలగాలు ప్రదర్శించిన ధైర్యాన్ని ప్రశంసిస్తూ, చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని 'జై జవాన్ – జై హింద్' నినాదాలతో గ్రామ వీధుల్లో ఊరేగారు. మహిళల పాత్ర కీలకంగా ఉన్న ఈ ఆపరేషన్ విజయాన్ని గ్రామపెద్దలు, యువత స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పాండవ శేఖర్, ఆరింగి మధు, పొల్లయి బాలరాజు, వంజరాన జయరాం, పి.సుధ, దున్న సీమాచలం తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌కు మద్ధతుగా సంఘీభావ ర్యాలీ

ఇచ్ఛాపురం, మే 9 ప్రభాతవార్త



భారత సైన్యం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్‌కు మద్ధతుగా సంఫీుభావ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ డీసీసీబీ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు నర్తు ప్రేమ్‌కుమార్ యాదవ్, దక్కత నూకయ్య, కారంగి మోహనరావు, బచ్చు జగన్, దుక్క ధనలక్ష్మి, పిట్ట విశ్వనాథం, కారంగి త్రినాథ్, లిట్టు పాడి, గుజ్జు ఢిల్లీరావు, జగదీష్ రెడ్డి, ఆశి పురుషోత్తంరెడ్డి, ఆశి కృష్ణారెడ్డి, సాలిన గాంధీ, నర్తు శ్రీను, అంగీర్ బెహరా, ఉదయ్ బెహరా, తదితరులు పాల్గొన్నారు.

# జోహార్‌ఖాన్‌కు అవార్డు పట్ల అభినందన



ఇచ్ఛాపురం, మే 9 ప్రభాతవార్త

స్థానిక జ్ఞానభారతి సీబీఎస్ఈ సీనియర్ సెకండరీ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ సీఈఓ సెక్రటరీ జోహార్‌ఖాన్‌కు ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన జన్‌ఫోరం ఎడ్‌కంక్లో 2025 జాతీయ ఆఫీస్ బేరర్ అవార్డు అందుకున్నారు. మైక్రోసాఫ్ట్ హైబ్రీడ్ లెర్నింగ్ సెంటర్ స్థాపనకు కృషి చేసినందుకు అవార్డు దక్కడం పట్ల ఎంఈఓ కె.అప్పారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ఏఓ సయ్యద్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి

ఇచ్ఛాపురం, మే 9 ప్రభాతవార్త

కొత్త రేషన్‌కార్డుల కోసం సచివాలయాల్లో ధరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ వెంకటరావు చెప్పారు. కొత్త రేషన్‌కార్డు, కార్డులో చేర్పులు, మార్పులు, తొలగింపు ఒక రేషన్‌కార్డు నుంచి ఇంకో రేషన్‌కార్డుకు బదిలీ, రైస్‌కార్డు సరెండర్, చిరునామా మార్పు, ఆధార్‌నెంబర్లు సవరణ, తదితర అన్ని రకాల సేవలు ఉన్నాయని తహశీల్దార్ వెంకటరావు చెప్పారు.

# గ్రామాభివృధిలో ఉషోదయ పాత్ర కీలకం : ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

కవిటి, మే 9 ప్రభాతవార్త:



గ్రామ అభివృధిలో ఉషోదయ పాత్ర కీలకమంటూ ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌తో పాటు ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉషోదయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ 40 ఏళ్లుగా కవిటి గ్రామం అభివృద్ధిలో ఉషోదయ పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ళ రాజేష్, ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ మురళి, మాజీ సర్పంచులు ఆరంగి మధు, పాండవ శేఖర్ మరియు ఉషోదయ సభ్యులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు అరంగి కృష్ణారావు, ఉపాధ్యక్షులు బెందాళం చక్రధరరావు, కార్యదర్శి పొల్లయి రుద్రయ్య, సహ కార్యదర్శి పొల్లయి ఉమాపతి, కోశాధికారి మొర్రి ఆదినారాయణ, మీడియా కన్వీనర్ పిన్నింటి సుదర్శన్, కల్చరల్ కార్యదర్శి మురి గోపి, క్రీడలు కార్యదర్శి అందవరపు నవీన్‌తో పాటు 14 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గం ఏర్పడింది.

# ఆగని మట్టి డాన్లు ఆగడాలు... చోద్యం చూస్తున్న అధికారులు



ఆమదాలవలస, మే 9 ప్రభాతవార్త:

సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం, పాలవలస గ్రామాల మధ్య ఉన్న అవధానుల చెరువు నుంచి మట్టి తవ్వకాలు అక్రమంగా గత మూడు నెలల నుండి జరుగుతున్నాయని సమీప గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శ్రీకాకుళం మండలం గూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి, జలుమూరు మండలం చల్లపేటకు చెందిన ఒక వ్యక్తి ఈ మట్టి దందాను నడుపుతున్నట్లు చెబుతున్నారు. చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టాలంటే ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని తగిన పన్నులు చెల్లించి పనులు జరపాలి. అలా కాకుండా పగలు, రాత్రి అనే తేడాలు లేకుండా ఇష్టారాజ్యంగా జేసీబీలతో తవ్వకాలు చేపట్టి పొలాలను నాశనం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మట్టి, గ్రావెల్, కంకర, మెటల్ వంటివి రవాణా చేయాలంటే ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు ఏజెన్సీకి తగిన పన్నులు చెల్లించి రవాణా చేయాలి. అలా కాకుండా ఇష్టారాజ్యంగా రవాణా చేస్తే తగిన అపరాధ రుసుం విధిస్తారు. ఈనిబంధనలను పట్టించుకోని మట్టి దందాదారులు తనదైన శైలిలో కొత్త దందాకు తెరలేపారు. పాలవలస నుంచి లారీల ద్వారా మట్టిని తరలిస్తున్న క్రమంలో ఆమదాలవలస మండలం మునగవలస జంక్షన్ వద్ద ఒక ఏజెన్సీకి చెందిన సిబ్బంది లారీలు నిలుపుదల చేసి పన్నులు విధించి రశీదులు ఇస్తున్నారు. ఈ పన్ను నుంచి తప్పించుకునేందుకు సదరు వ్యక్తి ఏజెన్సీ సిబ్బందికి కొంత మొత్తం అడ్డదారిలో సమర్పించి రాత్రి వేళ మట్టిని యధేచ్ఛగా తరలిస్తున్నారు. రాత్రి సమయాల్లో రెవిన్యూ, పోలీస్‌శాఖలు, రైతుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలుసుకుని అర్ధరాత్రి తన దందాను కొనసాగిస్తున్నారు. ఈ అవధానుల చెరువు మట్టిని ఇటుక బట్టీల కోసం బాగుండటం వల్ల మంచి డిమాండ్ ఉంది. దీనిని ఆసరాగా తీసుకుని అక్రమ మార్గంలో మట్టిని రాత్రి సమయాల్లో తరలించుకుపోయి అక్కడ ఇటుకుల వ్యాపారులకు అధిక లాభార్జనకు అమ్ముతున్నారు. ఈ దందా గత మూడు నెలలు నుంచి జరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేకపోవడంతో రైతులు మండిపడుతున్నారు. ఈ అక్రమ మట్టి దందా వలన ఈ ఆక్రమణదారులు కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు రావలసిన ఆదాయాన్ని గండి కొడుతున్నారు. రాత్రి సమయంలో ప్రతిరోజు రోజుకు సుమారు 60 లారీల్లో మట్టిని శ్రీకాకుళం రూరల్ మండలాలకు, జలుమూరు మండలాలకు ఇటుక బట్టీల నిమిత్తం ఈ మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి సమయంలో ఈ మట్టి లారీలు శబ్దాల వల్ల పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని ఆయా ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పగలు తరలిస్తే పరవాలేదు కానీ రాత్రి సమయంలో ఈ మట్టి దందాలు ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి ఏడాది గత మూడు సంవత్సరముల నుండి ఈ అవధానం చెరువు నుంచి రాత్రులు మట్టిని తరలించుకుపోతున్నా అడిగే నాధుడే లేడని పలువురు ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇలా చెరువు గర్భాలను రాత్రి సమయంలో కొల్లగొట్టడం వల్ల ప్రకృతి వైపరీత్యాలకు విఘాతం కలుగుతుందని పలువురు నిపుణులు సూచిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ప్రజలు మండిపడుతున్నారు. అలాగే ఈ మట్టి డాన్లు ఆగడాల వల్ల డ్రైవర్లు లారీలను నిర్లక్ష్యంగా నడపడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా పలు ప్రమాదాలు జరిగాయి. అంతే కాకుండా ఈ లారీల్లో మట్టి తరలించేటప్పుడు ఎటువంటి నిబంధనలు పాటించకుండా వెళ్లడం వల్ల లారీల్లో మట్టి స్పీడ్‌గా వెళ్లడం వల్ల ఎటువంటి పరదాలు కప్పకపోవడంతో వాహనదారుల కళ్ళల్లో మట్టి పడిపోయి పలు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఈ మట్టి డాన్లు ఆగడాల వల్ల లారీల్లో మట్టి వెళ్లడం వల్ల పార్వతీశంపేట రోడ్డు, పాలవలస రోడ్లు పూర్తిగా గోతులు మయంగా మారాయని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్లను ఆయా మట్టి తరలిస్తున్న కాంట్రాక్టర్లుతో చేయించాలని ప్రయాణికులతో పాటు, పరిసర ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుచున్నారు. ఇక్కడ మట్టిని ఇతర మండలాలకు తరలించడంపై ఇక్కడ మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, అధికారులు, సరుబుజ్జిలి, ఆమదాలవలస మండలాల అధికారులు స్పందించి ఇక్కడ జరుగుతున్న మట్టి దందాను అరికట్టాలని పరిసర ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుచున్నారు.

# పాతవే.. కొత్తగా !



ఏట్ ఇష్టపడి కొనుక్కున్న జీన్స్.. రెండుమూడు ఉతుకులకే రంగు మారిపోతుంటాయి. తెలుపు డ్రెస్సులూ, చీరలూ అంతే, నిర్వహణ లోపం వల్ల పసుపు రంగులోకి వస్తుంది. మరి వీటన్నింటికి కొత్త లుక్ ఇవ్వడానికి ఇప్పుడంతా డై చేస్తున్నారు. ఒకే తరహా డైయింగ్‌లో కొత్తదనం ఏముంటుంది? వీటిలో చాలా రకాలు ఉన్నాయి. అవేంటంటే.. డైలాగనుకునే దుస్తుల్ని ఓ పద్ధతి, అక్కడక్కడ గట్టిగా ముడుపులు వేయాలి. తర్వాత రంగునీటిలో ముంచి తీయాలి. దీనివల్ల వస్త్రం అంతా ఒకే రంగు రాకుండా... గుండ్రంగా అక్కడక్కడ డిజైన్లు వస్తాయి. దీన్ని 'టై అండ్ డై' అంటారు. .. మల్టీ కలర్స్‌ను ఇష్టపడుతున్నారిప్పటి తరం అమ్మాయిలు. అలాంటి వాళ్లు... రెండు మీకు రంగుల్ని కలిపి... దుస్తులకు పైభాగం అంతా ఒకటి... కింద ఇంకోటి వేస్తే సరి. మల్టీకలర్ దుప్పటా లేదా టాప్ సులువుగా తయారవుతుంది. దీన్ని 'ఓంబ్రే డై' అంటారట. మనకు నచ్చిన డిజైన్లను... చెక్కపై చెక్కించుకుని స్టాంప్స్ ఫ్యాబ్రిక్‌పై ముద్రించినా, బ్రష్ లేదా కుంచెతో నచ్చిన ఆకారాల్ని గీసిన కొత్త లుక్ మీ సొంతమవుతుంది. దీన్ని 'బ్రష్ లేదా బ్లాక్స్ డై' అంటారు. దుస్తులను మడిచి... దానికి క్లిప్పులూ, రబ్బర్ బ్యాండ్ల సహాయంతో బిగుతుగా కట్టి ఉంచాలి. □

# ముత్యమంత మొటిమే కదా?



అందంగా మెరిసే ముఖంపై చిన్న మొటిమ వచ్చినా అమ్మాయిలకు ముచ్చెమటలు పోస్తాయి. ఇందుకు హార్మోన్ల ప్రభావంతో పాటు అధిక జిడ్డు, దుమ్ముధూళీ, ఆహారపుటలవాట్లు.. వంటి ఎన్నో కారణాలు. అలాగని వీటిని తగ్గించుకోవడానికి ఖరీదైన క్రీములు వాడుతున్నారా? అవేం అక్కర్లేదు..ఇంట్లోని పదార్థాలతో ఈ చిట్కాలు పాటించి చూడండి.

✦దాల్చిన చెక్కలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమలకు కారణమైన బ్యాక్టీరియాని చంపేస్తాయి. రెండు చెంచాలు తేనె, కాసిన్ని పాలు, చెంచా దాల్చిన చెక్కపొడి కలుపుకోవాలి. దీన్ని ముఖానికి పూతలా వేసి పావు గంట తరవాత గోరువెచ్చని నీళ్లతో ఇలా చేయడంవల్ల మొటిమలు తగ్గడమే కాదు, మచ్చలూ పోతాయి. ✦ జిడ్డుని తొలగించి మొటిమలు రాకుండా బొప్పాయి అడ్డుకుంటుంది. బాగా పండిన బొప్పాయి గుజ్జులో పంచదార, పెరుగు కలిపిముఖానికి రాసి మృదువుగా మర్దన చేయాలి. అపై గోరువెచ్చని నీళ్లతో కడిగేసుకోవాలి. రెండు చెంచాల నారింజ తొక్కల పొడికి తగినన్ని పాలు చేర్చి ముఖానికి రాసి ఇరవై నిమిషాల తరవాత కడిగేయాలి. వీటితో మొటిమలు తగ్గడమే కాదు చర్మం కొత్త మెరుపుతో కనిపిస్తుంది. ✦ కలబంద గుజ్జులో కాస్త నిమ్మరసం తేనె కలిపి రోజూ రాసి ఆరనివ్వండి ఇలా పదిహేను రోజులు చేస్తే క్రమంగా మొటిమలు తగ్గుముఖం పడతాయి. □

# ఆమె సేవలకు గుర్తింపుగా ఎన్నో అవార్డులు

'ప్యాడ్‌మ్యాన్'గా పేరొందిన అరుణాచలం మురుగనాథమ్ గురించి మనం విన్నాం. తమ ప్రయత్నాలతో నెలసరిని సౌకర్యంగా మార్చిన 'ప్యాడ్ విమెన్'లూ కొందరున్నారు. అయితే ఈ 'ప్యాడ్ గ్రాండ్‌మా' రూటే సెపరేటు! ఎలాంటి సామాజిక సమస్యైనా చేయి చేయి కలిపినప్పుడే మార్పు సాధ్యమని నమ్మిన ఆమె. తాను ప్రారంభించిన నెలసరి యజ్ఞంలో దేవవ్యాప్తంగా ఎంతోమందిని భాగస్వాముల్ని చేసింది. తన ఎన్జీవో ద్వారా వివిధ రాష్ట్రాల్లో సహజసిద్ధమైన నెలసరి ఉత్పత్తుల తయారీ కేంద్రాల్ని ప్రారంభించి.. అక్కడి మహిళలకు ఉపాధి కల్పించడమే కాదు.. నెలసరి సమయంలో ఆరోగ్యంగా, సౌకర్యంగా ఉండేలా కృషి చేస్తోంది. అంతేకాదు.. నెలసరిపై ఈ సమాజంలో ఉన్న అపోహల్ని, మూసధోరణుల్ని బద్దలుకొట్టేందుకు పాటుపడుతోంది. ఈ దశాబ్దాల ప్రయత్నమే ఇటీవలే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక 'ప్రైడ్ ఆఫ్ ఎన్ఐడీ' అవార్డు అందుకునేలా చేసింది. ఈ నేపథ్యలో ఈ 'ప్యాడ్ దాదీ' గురించి తెలుసుకుందాం..

**నానమ్మ తీరు నచ్చేది కాదు! .......**

కర్ణాటకకు చెందిన సంప్రదాయ కుటుంబంలో పుట్టిపెరిగింది లక్ష్మి. ఆమె కుటుంబంలో పట్టింపులు, నమ్మకాలు ఎక్కువ. చిన్నతనంలో ఎక్కువగా నానమ్మ దగ్గరే ఉన్న ఆమె.. అక్కడే పుష్పవతి అయింది. అయితే రుతుచక్రం, నెలసరి, ఈ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఈ విషయాలేవీ అప్పటికి ఆమెకు తెలియవు. ఏ సందేహమొచ్చినా తన బామ్మను అడిగేది. ఆమె పాత కాలపు వ్యక్తి కావడంతో నెలసరికి సంబంధించి అనేక మూఢ నమ్మకాలు ఉండేవి.. అవి తనకు నచ్చేవి కావు అంటోంది. లక్ష్మి.

'నాటి తరానికి చెందిన మా నానమ్మ నెలసరి సమయంలో నాకు బోలెడన్ని ఆంక్షలు పెట్టేది. ఈ పని చేయకూడదు, ఈ వస్తువు ముట్టుకోకూడదు.. అని చెబుతుండేది. పొరపాటున ఈ విషయంలో ఏదైనా సందేహం వచ్చి అడిగినా ఆమె చెప్పే సమాధానంతో నా మనసు మరింత ఆందోళనకు గురయ్యేది. మహిళల జీవితంలో నెలసరి అనేది సహజంగా చోటు చేసుకునేదే ఇదే మూసధోరణిలో ఉండిపోవాలను కోలేదు. సౌకర్యంగా ఆస్వాదించేలా చేయాలనుకున్నా. ఈ ఆలోచనే పెద్దయ్యాక నెలసరిపై పోరాటం చేసేందుకు, ఈ అంశంపై అవగాహన పెంచేందుకు దోహదం చేసింది. అంటూ తన ఫస్ట్ పిరియడ్ అనుభవాల్ని నెమరు వేసుకుంది లక్ష్మి.

'నెలసరి విషయంలో ఇప్పుడిప్పుడే సమాజంలో సానుకూల మార్పులొస్తున్నా.. కొన్ని దశాబ్దాలకు పూర్వం పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉండేవి. ప్రతి మహిళ జీవితంలో ఇది సహజంగా జరిగే ప్రక్రియే అయినా దీన్నో సమస్యగా చూసేవారంతా! ఇలాంటి ఆలోచనల్లో మార్పు తీసుకొచ్చేందుకు తొలుత పెయింట్ బ్రస్ పట్టుకున్నా. మహిళల ప్రత్యుత్పత్తి వ్యవస్థ, నెలసరి, ప్రెగ్నెన్సీ, అబార్షన్లు, ప్రసవం.. తదితర అంశాలపై బొమ్మలు గీసి.. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన తరగతులు ఏర్పాటుచేసి ఈ బొమ్మల్ని చూపిస్తూ వాళ్లలో అవగాహన కల్పించా. ఇలా దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ 2000లో ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నా. 2001లో తన ఫ్రెండ్‌తో కలిసి స్వచ్ఛంద సంస్థను నెలకొల్పింది.

**అదే మా ప్యాడ్ ప్రత్యేకత....** నెలసరిపై అవగాహన కల్పించడంతో పాటు పర్యావరణహిత శ్యానిటరీ ఉత్పత్తుల్ని తయారుచేయడం ఈ ఎన్జీవో ముఖ్యోద్దేశం.

మొదట్లో నాడా తరహా రీయూజబుల్ శ్యానిటరీ ప్యాడ్స్‌ని రూపొందించాం. ఈ తర్వాత మహిళల అవసరాల దృష్టా డిజైన్‌లో పలు మార్పులు చేర్పుల చేశాం. మహిళల సౌకర్యార్థం ప్యాడ్ డిజైన్‌కు తుది రూపొచ్చాక 2011 ప్రాజెక్ట్ ఉగార్ పేరుతో ప్రత్యేక ఇనీషియేటివ్‌ని ప్రారభించాం. దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక తయారీ యూనిట్లను ఏర్పాటుచేసి.. అక్కడి స్వయం సహాయక బృందాల సహకారంతో ఈ రీయూజబుల్ ప్యాడ్ల ఉత్పత్తిని పెంచాం. ఎలాంటి రసాయనాలు వాడకుండా పూర్తి స్థాయిలో కాటన్ మెటీరియల్‌తో రూపొందించిన ఈ ప్యాడ్లను 'ఉగర్ ప్యాడ్స్' పేరుతో గ్రామీణ ప్రాంతాల మహిళలకు అందించడం మొదలుపెట్టాం. దీనికి మంచి స్పందన రావడంతో ఇదే డిజైన్‌ను అనుసరించి పలు సంస్థలు, ఎన్జీవోలు సహజసిద్ధమైన రీయూజబుల్ ప్యాడ్లను రూపొందించడం మొదలుపెట్టాయి.





అలాగని వాళ్లు మా డిజైన్‌ను వాడుకోవడంపై ఎలాంటి చట్టపరమైన పరిమితులు పెట్టలేదు. ఎందుకంటే ఇలాగైనా రీయూజబుల్ ప్యాడ్స్ దేశవ్యాప్తంగా ఉన్న గ్రామీణ మహిళలకు చేరువవుతాయన్నది మా ఆలోచన'. అంటోన్న లక్ష్మి.. ఆయా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు, స్వయం సహాయక బృందాల్లో పనిచేసే మహిళలకు ఈ న్యాచురల్ ప్యాడ్స్ తయారీపై అవగాహన కల్పిస్తున్నారు.

**'ప్యాడ్ గ్రాండ్‌మా'గా : ...** ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో అక్కడి స్వచ్ఛంద సంస్థలతో మమేకమై.. ప్యాడ్ల తయారీ యూనిట్లను ఏర్పాటుచేస్తూ.. వేలాది మంది గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోన్న లక్ష్మి..

ఈ న్యాచురల్ ప్యాడ్‌లను లక్షల మందికి చేరువ చేస్తున్నారు. ఇక తన ఎన్జీవో వేదికగా 'వికల్ప్ డిజైన్' స్టూడియోను ప్రారంభించి.. వివిధ ప్రాంతాలకు చెందిన డిజైనింగ్ విద్యార్థుల ప్యాడ్ల తయారీని నేర్పుతున్నారు. అంతేకాదు.. పురుషులకూ ఆయా అంశాలను అవగాహన పెంచుతున్నారామె. ఇలా అటు సహజసిద్ధమైన శ్యానిటరీ ప్యాడ్‌లను మహిళలకు చేరువ చేసే బొమ్మల రూపంలో సంబంధిత అవగాహన కల్పిస్తున్న లక్ష్మి.. ప్రపంచవ్యాప్తంగా నెలసరి పేదరికంపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థలోనూ స్ఫూర్తి నింపుతోంది. ఈ క్రమంలోనే వారూ లక్ష్మి తరహాలోనే బొమ్మల రూపంలో పిరియడ్స్‌పై అవగాహన కల్పిస్తుండడం విశేషం. ఈ నెలసరిని ప్రతి మహిళకు అనుకూలంగా మార్చేందుకు కృషి చేస్తూ సమాజంలో మారు తున్న లక్ష్మి 'ప్యాడ్ గ్రాండ్‌మా'గానూ పేరు పొందారు. ఆమె సేవలకు గుర్తింపుగా పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వచ్చాయి. ఇటీవలే ప్రతిష్టాత్మక 'ప్రైడ్ ఆఫ్ ఎన్ఐడి' అవార్డునూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదు అందుకున్నారీ ప్యాడ్ దాదీ. □

# వదులు దుస్తులే ఫ్యాషన్











బయట ఎండలు దంచేస్తున్నాయ్. ఈ ఉక్కబోతకు వదులు దుస్తుల్లో ఉండే సౌకర్యం.. దేన్లోనూ ఉండదు కదా! మరి బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు టాప్‌లూ, లెగ్గింగ్‌లూ ఒంటికి బిగుతుగా అనిపించవూ! పైగా శుభకార్యాలు ఏమైనా వచ్చినా పట్టు చీరలూ, ఓణీలాంటివి ఈ సీజన్‌లో అసౌకర్యంగా ఉంటాయి. ఇలాంటప్పుడు కఫ్తాన్ దుస్తులే ఫ్యాషన్. రకరకాల డిజైన్లలో, వదులుగా, సౌకర్యంగా ఉండే ఈ కఫ్తాన్ ఫ్యాషన్ ఎప్పటికీ ట్రెండే. అందుకే నేటితరం అమ్మాయిలు అటు ఇష్టం. ఇటు సౌకర్యానికే తగ్గట్టు వీటికే ఓటేస్తున్నారు. ట్రెండీగా, ఫ్యాషనబుల్‌గా కనిపించాలనుకుంటే వింటేజ్ స్టైల్, కొంచెం పాష్‌గా, అధునాతనంగా మెరవాలనుకున్నప్పుడు మ్యాక్సీను ఎంచుకుంటే సరి. గ్లామర్‌గా కనిపించాలనుకున్నప్పుడు ఆఫ్ షోల్డర్ డిజైన్ సరిగ్గా నప్పుతుంది. మీరు కనుక కొంచెం ఎత్తు తక్కువ. ఉంటే, అలాంటప్పుడు మిడీ కఫ్తాన్ డ్రెస్ ఉత్తమ ఎంపిక షార్ట్ డ్రెస్‌లో మీరు ఎత్తుగా కనిపిస్తారు. ఫ్యాషనబుల్ గానూ, ఆకర్షణీయంగానూ ఉంటారు. ఒకవేళ అందంగా, ట్రెండీగా కనిపించాలనుకుంటే అసిమెట్రిక్ డిజైన్ కఫ్తాన్ గౌను వేసుకుంటే సరి

# రెడ్ రోవర్ ఆట!



పిల్లలు రెండు బృందాలుగా ఏర్పడాలి. ఒకరి చేతులు ఒకరు పట్టుకుని వరుసలో నిలబడాలి. వారికి ఎదురుగా రెండో బృందమూ అలానే నిల్చోవాలి. అయితే రెండింటి మధ్య 20 అడుగులు దూరం ఉండాలి. మొదటి టీమ్ నుంచి ఎవరో ఒక 'రెడ్ రోవర్ రెడ్ రోవర్ లెట్ రామ్ (ఏదో ఒక పేరు) ఓవర్ అని అరవాలి. పిలిచిన వ్యక్తి వచ్చి రెండో టీమ్‌లో చేతుల జతను విడగొట్టాలి. అలా వాళ్లు ఆ చైన్‌ను బ్రేక్ చేయగలిగితే ఓడిపోయిన టీమ్ నుంచిఒకర్నివాళ్ల గ్రూపులోకి తెచ్చుకోవచ్చు. అలా చేయలేకపోతే వాళ్లే ఆ గ్రూపులో చేరాల్సి ఉంటుంది. అలా చివరికి ఒకరుమిగిలేదాకా ఆడుకుంటూ ఉండాలి. ఈ ఆట పిల్లల్లో ఉత్సాహాన్నీ ఐకమత్యాన్నీ పెంచుతుంది. □

# సప్త క్షయ వ్యాధి సంక్రమణ

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఒక వ్యక్తికి చిన్నగా, నెమ్మదిగా పెరిగే ఏరోబిక్ బాసిల్లై అయిన మైకోబాక్టీరియమ్ ట్యూబర్క్యులోసిస్ సంక్రమించినపుడు ఎటువంటి లక్షణాల్ని కల్గి ఉండరు. మరియు క్షయని వ్యాప్తి చేయలేరు. అయితే వారు చికిత్స పొందకపోతే భవిష్యత్‌లో వ్యాధి బారిన పడడమో లేదా వ్యాప్తి చెందించడంలో తోడ్పడుతారు. ఆక్టివ్ క్షయ వ్యాధి ఉన్న వ్యక్తి నుండి మాత్రమే టిబి బ్యాక్టీరియా వ్యాపిస్తుంది. దీన్నే ఇన్‌ఆక్టివ్ క్షయ, క్రియరహిత క్షయ, ఎటిబిఐ, గుప్త క్షయవ్యాధి సంక్రమణ అని అంటారు.

ఎల్‌టిబి అనేది ఒక వ్యక్తికి సరైన తర్వాత సంభవించే క్లినికల్ సింద్రోమ్ అనీ చెప్పాలి.

వీరు వ్యాధిని ప్రసారం చేయరు ప్రజారోగ్యానికి హాని కల్గించరు. 40% మంది ప్రాథమిక క్రియశీల క్షయవ్యాధితో, 60% మంది సప్త సంరక్షణను అభివృద్ధి చేస్తున్నారు. ప్రపంచ జనాభాలో నాల్గవ వంతు ప్రజలు సప్తక్షయ వ్యాధితో బాధ పడుతున్నారు. ఇది వ్యాధి యొక్క క్లినికల్ లక్షణాలు కల్గి ఉండక మైక్రోబాక్టీరియల్ ఆంటిజెన్‌కు రోగ నిరోధక సున్నితత్వం కల్గి ఉంటుంది. ఇది ఒక లక్షణం లేని స్థితి. ఆరోగ్యకరమైన వ్యక్తులు కూడా జీవితకాలం సప్తక్షయవ్యాధిని కల్గి ఉంటారు. ఇది నిద్రాణంగా ఉందా లేదా చురుకుగా మారుతుందా అనేది హోస్ట్ యొక్క ప్రతిఘటన మరియు సూక్ష్మ జీవుల ఎరులెన్స్ మధ్య సమతుల్యం బట్టి చికిత్స లేకుండానే సంక్రమణ పరిష్కరించ బడుతుందా అని నిర్ణయిస్తుంది. ప్రపంచ జనాభాలో 1/3 ప్రజలు సప్తక్షయ వ్యాధితో బాధపడుతున్నారు. ప్రతిసెకనుకు ఒక కేసు నమోదు అవుతుంది. ప్రతి 10మందిలో ఒకరు మాత్రమే క్రియాశీల క్షయని అభివృద్ధి చేస్తారు. ఆసియా, ఆఫ్రికాలో 80% యుఎస్‌లో 5-10% పాజిటివ్‌గా ఉన్నారు. డయాబెటిక్ రోగుల్లో ఇది ఆక్టివ్ క్షయగా 18% మారుతుంది. హెచ్ఐవి రోగుల్లో 10% సప్తక్షయ వ్యాధి ప్రతి సంవత్సరం ఆక్టివ్ క్షయగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

యుస్‌లో 13 మిలియన్ల మంది గుప్త క్షయవ్యాధిని కల్గి ఉన్నారు. సప్తక్షయ వ్యాధి సంక్రమణ ఉన్న ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిని అభివృద్ధి చేయకపోయినా, చికిత్స లేకుండా 5-10% సోకిన వ్యక్తులు వారి జీవితకాలంలో క్షయవ్యాధిని అభివృద్ధి చేస్తారు. క్షయ ఇన్ఫెక్షన్ సోకిన 2-8 వారాల్లో మాక్రోఫేజెస్ 'ప్రత్యేక రోగ నిరోధక కణాలు) టి.బి. బాసిల్లై చుట్టూ చేరి అవరోధ కవచాన్ని ఏర్పరచడంతో ఇది నియంత్రణలో ఉంటుంది. దీన్నే సప్త క్షయ ఇన్ఫెక్షన్ అంటారు. ఇది కొన్ని సంవత్సరాల వరకు (40-50సం॥) జీవించగలదు. ఒక వ్యక్తి తెలియకుండానే సప్త క్షయవ్యాధిని కల్గి ఉంటాడు. ఆక్టివ్ క్షయవ్యాధి ఉన్న వ్యక్తి నుండి మాత్రమే టిబి బ్యాక్టీరియా వ్యాపిస్తుంది. ఒకటికి సప్త క్షయవ్యాధి ఉంటే వారికి ఆక్టివ్ అంటువ్యాధైన క్షయవ్యాధి ఉండదు. ఇది ఆక్టివ్ క్షయగా మారాలంటే బ్యాక్టీరియా చురుకుగా మారాలి. ఆక్టివ్ టి.బి.తో వ్యాధి లక్షణాలుంటేనే పరిక్షిస్తారు. అయితే క్షయవ్యాధి ఎప్పుడూ ఊపిరితిత్తుల్లో స్థిర పడదు. క్షయవ్యాధి వ్యాప్తి మెదడు, కిడ్నీలు, కీళ్ళు వంటి ఇతర అవయవాల్లో చేరే అవకాశం ఉంది. ఎల్‌టి.బి. వ్యాధి ఉన్న వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇది మైక్రోబ్యాక్టీరియమ్ కాంప్లెక్స్ ఆంటిజెన్‌లకు నిర్దిష్ట రోగనిరోదక ప్రతిస్పందనను గుర్తించడం ద్వారా నిర్వహించబడుతుంది. 10% మందిలో టిబిఐ క్రియశీల టి.బి. వ్యాధికి కారణమవుతుంది. ఇది మెక్సీక్ ఫిలిఫైన్స్, వియత్నం, ఇండియా, చైనా, హైతీలో ఎక్కువగా కన్పిస్తుంది. భారతదేశంలో 40% సప్తక్షయ వ్యాధిగ్రస్తులుంటే 21-48% మంది యుక్తవయస్కులే ఉండడం గమనార్హం. □

# హనుమ సుగుణాలు



హనుమ మాతృభక్తి పరాయణుడు, మనం ఆ సుగుణాన్ని అలవరచుకుంటే వృద్ధాశ్రమాలే ఉండవు. పావని ప్రభుభక్తిపరుడు. ప్రభువంటే రాజు, యజమాని, హనుమకి ప్రభువు సుగ్రీవుడు, సుగ్రీ వాజ్ఞకు తిరుగులేదు. సీతజాడ కనిపెట్టమని ఆదేశించగా.. ఆంజనేయుడు సముద్రాన్ని దాటి, సీతమ్మ జాడ కని పెట్టాడు. అటు రామకార్యాన్ని, ఇటు రాజాజ్ఞను నెరవేర్చాడు. ఆ కార్యదీక్షను, ధైర్యసాహసాలను అలవరచుకోవాలి. ఆంజనేయ స్వామి-స్వామిభక్తి ప్రపూర్ణుడు. స్వామి అంటే ఎవరు? సాక్షాత్తు శ్రీరాముడు. తన వినయం, విదేయత, భక్తి, సేవలతో స్వామిని అలరించాడు. ఆంజనేయుడిపట్ల అంత నమ్మకం ఉన్నందునే తన అంగుళీకాన్ని ఇచ్చి పంపాడు రాముడు. అతడే కార్యసాధకుడన్న మహావిశ్వాసం రాముడిది. అడుగడుగునా ఎదురైన ఆటంకాల్నన్నిటినీ అధిగమించాడు. సీతా మహాసాధ్విని కలిసి, ఆనవాలును చూపాడు. ఆ తల్లిని ఓదార్చాడు. తిరిగి రాముని చేరుకుని, ధైర్యం చెప్పి, రావణ సంహారంలో ఎన్నో విధాల సహకరించాడు. సీతారాములను కలిపాడు. అంతేనా వారిని తన హృదయంలో స్థిరపరచుకున్న భక్తాగ్రేసరుడు అంజనీ పుత్రుడు. పరోపకారానికి, లోకశ్రేయస్సుకి మరో రూపం ఆంజనేయుడు. లక్ష్మణుని బతికించడానికి ఏకంగా సంజీవని పర్వతాన్నే పెకలించుకుని వచ్చాడు. దుష్టసంహారం చేసి, జగత్తుకు ఎనలేని మేలు చేకూర్చాడు. నిత్యం రామనామ స్మరణతో భూలోకాన్నే పునీతం చేశాడు. రామభక్త హనుమంతుని ఆరాధనతో ఇన్నీ సద్గుణాలు అలవడతాయి. □

ఆధ్యాత్మికం

# ఆకర్షిస్తున్న డుకన్ డైట్



బరువు తగ్గడానికి మనలో చాలామంది ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటాం కదా! వాటిలో ఎక్కువమంది ఆకర్షిస్తోంది డుకన్ డైట్. ఎందరో తారలు దీన్ని ప్రయత్నించడంతో మనవాళ్ల చూపూ దీనిపై పడింది. ఇంతకీ ఏమిటీ డైట్? ఎక్కువ ప్రొటీన్, తక్కువ మొత్తం కార్బోహైడ్రేట్.. ఈ డైట్ ప్రధాన సూత్రం. ఇంకా ఇది నాలుగు దశల్లోనూ సాగుతుంది. అవేంటంటే..

ఎక్కువ ప్రొటీన్, తక్కువ మొత్తం కార్బోహైడ్రేట్స్.. ఈ డైట్ ప్రధాన సూత్రం, ఇంకా ఇదినాలుగు దశల్లోనూ సాగుతుంది, అవేంటంటే.

**అటాక్ ఫేజ్..** ఇది వారం రోజులు ఉంటుంది. ఈ సమయంలో లీన్ ప్రొటీన్‌కే ప్రాధాన్యమివ్వాలి. అంటే స్కిన్‌లెస్ చికెన్, గుడ్లు, చేప, సోయాలతో పాటు కొవ్వులేని పాలు, పెరుగు, చీజ్ వంటివి తినొచ్చు. రోజులో నూనె స్పూనుకి మించకూడదు. కూరగాయలు, పండ్లు, కొవ్వులు, చక్కెరలను అసలు దగ్గరికి రానివ్వకూడదు. అందుకే స్పూను వరకూ ఓట్ బ్రాన్ తొనొచ్చు. వీటితోపాటు రోజూ 8 గ్లాసుల నీరు తప్పనిసరిగా తాగాలి.

**క్రూయిజ్ ఫేజ్:** ఇది 12 నెలల వరకూ ఉంటుది. ఈ సమయంలో పిండి పదార్థాలు లేని కాయగూరలు, ఆకుకూరలు, దుంపలు, మాష్రూమ్స్, ఉల్లి, బ్రకలీ, క్యాలీఫ్లవర్ వంటి వాటిని ప్రాధాన్యమివ్వాలి. ఒకరోజు లీన్ ప్రొటీన్ డైట్ తీసుకుంటే మరోరోజు కాయగూరలను తీసుకోవాలి. ఓట్ బ్రాన్, రెండు స్పూన్ల నూనెనీ తీసుకోవచ్చు. పండ్లు, బంగాళదుంప, మొక్కజొన్న, గోధుమ, వరి, బార్లీ, మిల్లెట్లు, చక్కెర వంటివి తినకూడదు.

**కన్సాలిడేషన్ ఫేజ్:** బరువు తగ్గడం మొదలయ్యాక ఇది ప్రారంభమవుతుంది. అరకేజీ తగ్గిన ప్రతిసారి దీన్ని పాటించాలి. ఇది అయిదురోజులు ఉంటుంది. ఈ సమయంలో లీన్‌ప్రొటీన్లు, పిండిపదార్థాలు లేనికాయగూరలతోపాటు కార్బొహైడేట్స్ కొవ్వు ఉన్న పదార్థాలు, ఒక పండునీ తీసుకోవచ్చు. ఒకరోజు రైస్, నిచ్చన ఆహారాలు తీసుకోవచ్చు. రెండు స్పూన్ల ఓట్ బ్రాన్ రోజూ తప్పనిసరి అయితే తీపిపదార్థాలు, అరటి, ద్రాక్ష, చెర్రీస్‌కి అనుమతి ఉండదు. ఈ సమయంలో రోజూ కనీసం 25 నిమిషాలు ఏదైనా వ్యాయామం తప్పనిసరి.

**స్టెబిలైజేషన్ ఫేజ్:** కోరుకున్నంత బరువు తగ్గగానే క్రూయిజ్ ఫేజ్‌ని పక్కన పెట్టి, ఈ దశ కొనసాగిస్తూ వెళ్లొచ్చు. ఇక్కడ మరీ నోరు కట్టుకోవాల్సి న పని ఉండదు. లీన్ ప్రొటీన్లను వారానికోసారి తీసుకోవచ్చు. వారంలో 2-3 సార్లు అన్నం, తీపి పదార్థాలు, రోజూ పండ్లు, కాయగూరలు తినొచ్చు. అయితే రోజూ 3 స్పూన్ల ఓట్ బ్రాన్ తప్పనిసరి. నచ్చినవన్నీ తినమన్నారు దాని ఇష్టానుసారం లాగిస్తే బరువు పెరుగుతారు. □

# సొరకాయ చెక్కు పాటోలి

ఒక కప్పు శనగపప్పు నానపెట్టి, బరకగా గ్రైండ్ చేసి పక్కన పెట్టాం. సొరకాయ తొక్కను కడిగి, సన్నగా తరగాలి. కడాయిలో గరిటెడు నూనె వేసి, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర చెంచా చొప్పున, అల్లం తరుగు, ఎండుమిర్చి, కరివేపాకు, నానిన శనగపప్పు వేయాలి. పప్పు సగం ఉడికిన తర్వాత సొరకాయ చెక్కు కూడా వేసి మగ్గనివ్వాలి. చివర్లో కొంచెం కొత్తిమీర, తగినంత ఉప్పు వేస్తే సరిపోతుంది. ఆరోగ్యాన్నిచ్చే సొరకాయ చెక్కుతో రుచకరమైన పాటోలి మీరూ ప్రయత్నించండి. □

# 'థగ్ లైఫ్' ఆడియో లాంచ్ వాయిదా



ఉలగనాయగన్ కమల్ హాసన్, విజనరీ డైరెక్టర్ మణిరత్నం మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ థగ్ లైఫ్. భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా సిద్ధమవుతోంది. జూన్ 5న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో మే 16న భారీస్థాయిలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించాలని టీమ్ భావించింది. అయితే, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో ఈ వేడుక వాయిదా వేసినట్లు చిత్ర బృందం తెలియ జేసింది. ఈ మేరకు కమల్‌హాసన్ ఆర్ట్ కెన్ వెయిట్‌ఇండియా కమ్స్ ఫస్ట్ అంటూ స్టేట్‌మెంట్ రిలీజ్ చేశారు. మన దేశ సరిహద్దుల్లో చోటు చేసుకున్న పరిణామాలు, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, మే 16న నిర్వహించాల్సిన థగ్ లైఫ్ ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నాము. మన దేశాన్ని రక్షించడంలో మన సైనికులు అప్రతిహత ధైర్యంతో ముందుండి పోరాడుతున్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని భావిస్తున్నాం. ఇది సంఘీభావానికి సమయమని నమ్ముతున్నాను. కొత్త తేదీని త్వరలో సముచితమైన సమయంలో ప్రకటిస్తాం. ఈ సమయంలో మన దేశాన్ని కాపాడుతూ అప్రమత్తంగా ఉన్న మన సైనికుల గురించి మనం ఆలోచించాలి. పౌరులుగా మనం సంయమనంతో, సంఘీ భావంతో స్పందించాలి అని కమల్ హాసన్ తెలియ జేశారు.

# 'కర్మణ్యేవాధికారస్తే' ట్రైలర్ రిలీజ్

బ్రహ్మాజీ, శత్రు, మాస్టర్ మహేంద్రన్ కీలక పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ కర్మణ్యేవాదికారస్తే. క్రైం ఇన్వెస్టిగేషన్ జానర్‌లో రూపొందిన ఈ సినిమా ట్రైలర్ నేడు(గురువారం) రిలీజైంది. 2.38 నిమిషాలు ఉన్న ఈ ట్రైలర్లో ఫైట్స్, గన్ ఫైరింగ్, రొమాన్స్, థ్రిలింగ్ వంటి సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. మూవీ ట్రైలర్లో బీజీఎమ్ హైలెట్గా నిలుస్తోంది. ఈ సినిమాలో ముఖ్యపాత్రల్లో బ్రహ్మాజీ, శత్రు,బెనర్జీ తదితరులు కనిపించనున్నారు. క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని డి ఎస్ ఎస్ దుర్గా ప్రసాద్ ఉషస్విని ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. అమర్ దీప్ చల్లపల్లి డైరెక్టర్‌గా చేస్తున్నారు.ఈ చిత్రానికి సంబంధించి ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేశారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ప్రభు ముఖ్య అతిథిగా హాజరై టీమ్‌కి విషెస్ చెప్పారు. హీరో మాస్టర్ మహేంద్ర మాట్లాడుతూ, నాకు సినిమా చేయటం అంటే చాలా ఇష్టం. కానీ ఏదో ఒక కేరక్టర్ చేశాం అని అన్నట్లుగా కాకుండా మంచి కథలు చేయాలని నాకు అనిపిస్తుంది.అలా అనుకుంటున్న టైంలోనే ఈ సినిమాని నాకు చెప్పారు డైరెక్టర్. ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా వుంటుంది. ఫస్ట్ హాఫ్ ఒక బాడీ లాంగ్వేజ్ ఉంటుంది, సెకండ్ హాఫ్‌లో ఒక బాడీ లాంగ్వేజ్ ఉంటుంది.నాకు సినిమా తప్ప ఇంకా ఏమి తెలియదు. నాలాగా సినిమానే ప్రపంచం అనుకునే వాళ్ళకి ఇలాంటి ఒక డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ దొరకడం చాలా కష్టం. సినిమా మీద వున్న నమ్మకంతో ప్రొడ్యూసర్ గారు ఈ సినిమాను ముందుకు తీసుకువెళ్లారు. బ్రహ్మాజీని చిన్నప్పటి నుంచి చూస్తూ పెరిగాను.ఈ సినిమాలో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. థ్యాంక్ యూ అన్నారు. బెనర్జీ మాట్లాడుతూ, 'కర్మణ్యే వాదికారిస్తే అనేది ఒక పాజిటివ్ అండ్ పవర్ ఫుల్ ఎమోషనల్ టైటిల్. టైటిల్‌తోనే ఫస్ట్ పాజిటివ్ వైబ్ కనిపించింది, ఆ తర్వాత ఇప్పుడు పోస్టర్స్ చూస్తుంటే మరింత పెరిగింది. బ్రహ్మాజీ, శత్రు, మహేంద్ర అండ్ హీరోయిన్స్ వీళ్ళందరూ కూడా చాలా బాగా చేశారు. ట్రైలర్ చాలా బాగుంది. ట్రైలర్ చూస్తుంటే ఈ సినిమాలో ఇన్ డెప్త్ స్టోరీ ఉన్నట్లు అనిపిస్తుంది. ఈ సినిమాలో కొత్త వాళ్ళు చేశారా లేదా పాత వాళ్ళు చేశారా అనేది కాకుండా ఎంత బాగా చేశారు అనేది ఈ సినిమాలో కనిపిస్తుంది. సినీ ఇండస్ట్రీలో కొత్త జనరేషన్ వాళ్ల చాలా చక్కగా ప్రోగ్రెసివ్‌గా చేస్తున్నారు. కరోనా తరువాత సినిమాలు థియేటర్ వరకు వెళ్లడం కష్టమైపోతుంది అలానే సినిమాలు చచ్చి పోతున్నాయి. కొన్ని సినిమాలు మాత్రం చిన్నవి పెద్దవి అన్న తేడా లేకుండా మంచి సక్సెస్‌ని అందుకుంటు న్నాయి. ఈ సినిమా కూడా అలాగే సక్సెస్ అవు తుంది అని నేను అనుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్ అని అన్నారు. హీరోయిన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కా రం. మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియా మిత్రులకు చాలా థ్యాంక్స్. ఈ స్టేజ్ నాకు చాలా స్పెషల్ ఎందుకంటే ఇది నా ఫస్ట్ డెబ్యూ సినిమా. నన్ను నమ్మి నామీద నమ్మకంతో ఇలాంటి ఒక చాలెంజింగ్ రోల్ ఇచ్చినందుకు డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ ఇద్దరికీ చాలా థాంక్స్. మహేం దర్‌తో కలిసి నటించడం చాలా బాగుంది. మా సినిమాని అందరూ సపోర్ట్ చేయాలి ఎందు కంటే ఒక మంచి సినిమా నీముందుకు తీసుకు వస్తున్నాం. ట్రైలర్ కూడా చాలా బాగుంది సో ప్లీజ్ సపోర్ట్ అవర్ ఫిలిం అని అన్నారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ముందుగా ఒక విషయం గురించి మాట్లాడు కోవాలి. అదే ఆపరేషన్ సింధూర్.. ఇలాంటి ఒక స్పెషల్ రోజున పాత్రికేయ మిత్రులను కలవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కాన్సెప్ట్ చాలా బాగుంటుంది. శత్రువులు ఎక్కడో ఉండరు మన చుట్టూనే మన ఇంట్లోనే ఉంటారు అని ఒక చక్కటి కాన్సెప్ట్‌తో డైరెక్టర్ ఈ సినిమాని మన ముందుకు తీసుకు వస్తు న్నారు. ఈసినిమా స్టార్ట్ చేసిన కొత్తలో సినిమా మీద ఒపీనియన్ చాలా తక్కువగా ఉండేది కానీ రోజురోజుకీ షూటింగ్ టైంలో ఈ కంటెంట్ చూస్తే చాలా ఆశ్చర్యంకలిగింది. కంటెంట్ ఏంటి ఇంత బాగుంది అనిపించింది. ఇందులో చాలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. క్లైమాక్స్ చాలా అద్భుతంగా డిజైన్‌చేశారు. డైరెక్టర్‌అండ్‌ప్రొడ్యూసర్ ఇద్దరు కూడా ఎంతో ఫ్యాషన్ ఉన్న వ్యక్తులు.



# 'శుభం'లో నన్ను ఆదరించినందుకు థాంక్స్

ప్రముఖ కథానాయిక సమంత నిర్మాతగా మారుతూ నిర్మించిన తొలిచిత్రం శుభం. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ఈ శుక్రవారం ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయపథంలోకి దూసుకెళుతోంది. ఈ చిత్రంలో ముఖ్య పాత్రదారుల్లో ఒకరిగా నటించిన గవిరెడ్డి శ్రీనివాస రావు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయన మాట్లాడు తూ, శుభం చిత్రం ఘనవిజయం సాధించడం నాకు ఎంతో ఆనందం గా ఉంది. ముఖ్యంగా సినిమాతో పాటు అన్ని పాత్రలను ప్రేక్షకు లు ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా నా పాత్రను కూడా ఆడియన్స్ బాగా ఆదరిస్తున్నారు. ప్రతి ఒక్కరూ నా పాత్ర గురించి మాట్లాడుకుం టుంటే ఎంతో ఆనందంగా ఉంది. నా పాత్రతో అందరూ కనెక్ట్ అవుతు న్నారు. బాగా ఎంజాయ్ చేస్తు న్నారు. త్వరలోనే ప్రతి థియేటర్‌కు వెళ్లి ప్రేక్షకులను నా యూనిట్‌తో పాటు కలవబోతున్నాను. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన సమంతకి, దర్శకుడికి నా ధన్యవాదాలు. భవిష్యత్‌లో ప్రేక్షకుల ను మరిన్ని మంచి పాత్రల తో అలరిస్తాను అన్నారు.



# ఒకప్పటి హీరో ఇప్పుడు బుల్లితెరకు ఫేమస్

సాధారణంగా సినీరంగంలో ఒకరికి ఒకరు బంధువులు అవుతారని వింటుంటాం. ఒకే ఫ్యామిలీకి చెందిన పలువురు ప్రముఖులు ఇండస్ట్రీలో తమకంటూ సెపరేట్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. కొందరు హీరోహీరోయిన్లుగా.. మరికొందరు సహాయ నటులుగా స్థిరపడితే.. ఇంకొందరు సింగర్స్ అవుతుంటారు. కానీ ఈ స్టా మధ్య ఉండే బంధుత్వం గురించి ఎప్పుడూ బయటకు రాదు. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఒకరికి ఒకరు బంధువులు అవుతున్నారని తెలిసి నెటిజన్స్ ఆశ్చర్యపోతున్నారు. ఇప్పుడు బుల్లితెరపై వరుస సీరియల్స్ ద్వారా ప్రేక్షకులను అలరిస్తున్నారు సాయి కిరణ్. కానీ ఒకప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరో.. హీరోగానే సినీప్రయాణం స్టార్ట్ చేసిన సాయి కిరణ్ ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారారు. ప్రస్తుతం సీరియల్స్ లో తండ్రి, మామ పాత్రలు పోషిస్తున్నారు. కానీ మీకు తెలుసా.. సాయి కిరణ్ ప్రముఖ సింగర్ సుశీలమ్మకు దగ్గరి బంధువు అంట. ఈ విషయాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు సాయి కిరణ్. తరుణ్ నటించిన నువ్వే కావాలి సినిమాతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆ తర్వాత ప్రేమించు మూవీతో నటుడిగా మంచి మార్కులు కొట్టేశాడు. తెలుగులో పలు చిత్రాల్లో నటిస్తూ కెరీర్ మంచి ఫాంలో ఉండగానే క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ కనిపించాడు. ఆ తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరమైన సాయి కిరణ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో సీరియల్స్ చేస్తున్నాడు. గతేడాది తన తోటి నటిని రెండో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. సాయి కిరణ్ తండ్రి రామకృష్ణ ఇండస్ట్రీలో ఫేమస్ సింగర్. పి. సుశీలమ్మ సాయి కిరణ్ కు నానమ్మ వరుస అవుతుం దట. తన తండ్రికి సుశీలమ్మ పిన్ని అని.. అలా తనకు నానమ్మ అవుతుందని చెప్పుకొచ్చాడు సాయి కిరణ్. గుప్పెడంత మనసు సీరియల్లో మహేంద్ర పాత్రతో మరింత ఫేమస్ అయ్యాడు.






# 'శక్తిమతి' మోషన్ పోస్టర్ విడుదల

ప్రొడ్యూసర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, 1947 నుండి ఒక లైన్ తీసు కొని డెవలప్ చేసి నాకు చెప్పా రు, మా డైరెక్టర్ రామకృష్ణ, అది నాకు నచ్చి సినిమా తీశాను. ఈ జనరేషన్ వాళ్ళు తప్పకుండా చూడాల్సిన సినిమా. ఆగస్టులో మీ ముందుకు రాబో తుంది. డైరెక్టర్ డి. రామకృష్ణ మాట్లాడుతూ, మా గురువు వి.వి. వినాయక్ చేతుల మీదుగా మోషన్ పోస్టర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. మా ప్రొడ్యూసర్ వెంకటేష్ గౌడ్, సినిమాని కాంప్రమైజ్ కాకుండా తీశారు. ప్రజెంట్ సంగీత యువ సంచలనం భీమ్స్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. భాను మాస్టర్ చక్కటి కొరియోగ్రఫీ ఇచ్చారు. ఇందులో దాదాపు 30 నిమిషాలు విఎఫ్ఎక్స్ ఉంది, దాని వల్ల మాకు చాలా టైమ్ పట్టింది, ప్రస్తుతం డబ్బింగ్ పనిలో ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ మొత్తం ఫినిష్ చేసుకొని ఆగస్టులో మీ ముందుకు వస్తున్నందుకు ఆనందంగా ఉంది. మీ అందరూ మమ్మల్ని ఆదరిస్తారు అని కోరు కుంటు న్నాము అన్నారు. హెబ్బా పటేల్, సుమన్, శ్రావణ్,శ్రీధర్ తదితరులు నటించిన ఈ చిత్రానికి నిర్మాత: వెంకటేష్ గౌడ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: పి.రమణ రెడ్డి సంగీతం: భీమ్స్ లిరిక్స్: కె కల్పన మాణిక్ కెమెరా: కె చిట్టి బాబు, ఆర్ట్ డైరెక్టర్: మూర్తి పి ఆర్ ఓ: బి. వీరబాబు ఎడిటర్: పి.రామకృష్ణ స్టోరీ స్క్రీన్ ప్లే డైరెక్షన్: డీ: రామకృష్ణ.



# కంగన ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్

నేషనల్ అవార్డు విన్నర్ కంగనా రనౌత్ టాలెంట్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే ఎన్నో సినిమాలతో నటిగా తనను తాను ప్రూవ్ చేసుకున్న కంగనా నుంచి రీసెంట్‌గా ఆడియన్స్‌ను ఇంప్రెస్ చేసే సినిమాలేవీ రాలేదు. ఎమర్జెన్సీ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఆ సినిమా చేస్తే ఆ సినిమా కంగనా ఆశలపై నీళ్లు చల్లింది. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీగా ఈ సినిమాలో కంగనా కనిపించింది. ఈ సినిమాలో కంగనా నటనకు మంచి ప్రశంసలు వచ్చినప్పటికీ సినిమా మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఆ సినిమా తర్వాత కంగన నుంచి మరో సినిమా వచ్చింది లేదు. అయితే ఇప్పుడు కంగన ఓ హాలీవుడ్ సినిమాలో నటిస్తుందని తెలుస్తోంది. బ్లెస్డ్ బి ది ఈవిల్ అనే హాలీవుడ్ సినిమాలో కంగన ఛాన్స్ అందుకున్నట్టు సమాచారం. హర్రర్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో కంగన ట్రైలర్ పోజీ, స్కార్లెట్ రోజ్ స్టాలోన్ తో కలిసి స్క్రీన్ ను షేర్ చేసుకోనుంది. లయన్ మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఈ సమ్మర్‌లోనే న్యూయార్క్‌లో మొదలవనుంది. ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం యూఎస్‌ఏలోనే జరుగుతుందట. గతంలో టైలింగ్ పాండ్, న్యూ మీ సినిమాలకు దర్శకత్వం వహించిన అనురాగ్ రుద్ర ఈ బ్లెస్డ్ బి ది ఈవిల్ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా కోసం పలువురు టాప్ టెక్నీషియన్లు పని చేస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్న కంగన కొత్తగా ఏ బాలీవుడ్ సినిమానూ ఒప్పుకుంది లేదు.





దివ్య భారతి న్యూ లుక్


# మైత్రీ మూవీ మేకర్స్ చిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్

ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్‌లో ఓ సినిమా రూపొందుతోంది. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి విజయం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. మే 15న రామ్ పోతినేని పుట్టినరోజు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన కొత్త సినిమా టైటిల్ అధికారికంగా అనౌన్స్ చేయడంతో పాటు గ్లింప్స్ కూడా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఇందులో సాగర్ పాత్రలో రామ్ పోతినేని, మహాలక్ష్మి పాత్రలో భాగ్యశ్రీ బోర్సే కనిపించనున్నారు.రామ్ జంటగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ ఇతర తారాగణం. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: సిద్ధార్థ్ నూని, మ్యూజిక్: వివేక్ మెర్విన్, సీఈవో: చెర్రీ, ప్రొడక్షన్ హౌస్: మైత్రి మూవీ మేకర్స్, ప్రొడ్యూసర్స్: నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్, కథ, కథనం, దర్శకత్వం: మహేష్ బాబు పి.



# 'వీడీ 14' కొత్త పోస్టర్ లాంచ్

హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్, ప్రెస్టీజియస్ బ్యానర్స్ మైత్రీ మూవీ మేకర్స్, టీ సిరీస్ కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ వీడీ 14. ఈ సినిమా బ్రిటీష్ కాలం నేపథ్యంతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనుంది. విజయ్ సరసన రశ్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్‌తో శుభాకాంక్షలు తెలియజేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో ధ్యానముద్రలో ఉన్న విజయ్ దేవరకొండ స్టిల్ ఆసక్తి కలిగిస్తోంది. బ్రిటీష్ పాలన కాలం నేపథ్యంగా వచ్చిన చిత్రాల్లో ఇప్పటిదాకా ఎవరూ తెరకెక్కించని కథాంశంతో వీడీ 14 ఒక పవర్ ఫుల్ మూవీగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించ బోతున్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రూపొందుతోంది. నటీనటులు: విజయ్ దేవరకొండ, తదితరులు టెక్నికల్ టీమ్: పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), బ్యానర్స్: మైత్రీ మూవీ మేకర్స్, టీ సిరీస్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్. రచన, దర్శకత్వం: రాహుల్ సంకృత్యన్.



10-5pg10exBTWQV.qxd:10-5pg10exBTWQV.qxd 1/1/02 7:13 AM Page 1



# క్లైమాక్స్‌కు ఐపిఎల్ లీగ్

## ప్రతీ మ్యాచ్ నిర్ణాయకమే
## వీటికి ప్లేఆఫ్స్ బెర్త్ కన్ఫమ్!



**న్యూఢిల్లీ:** ఉత్కంఠభరితంగా సాగుతోన్న ఐపిఎల్-2025, 18వ సీజన్ క్లైమాక్స్‌కు చేరింది. అయితే భారత్, పాక్ మధ్య ఉద్రిక్త వాతావరణం నేపధ్యంలో శుక్రవారం నుండి జరగాల్సిన అన్ని మ్యాచ్‌లు వాయిదా పడ్డాయి. అయితే ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో జట్లు పరిస్థితిని చూస్తే గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు అగ్రస్థానాల్లో ఉన్నాయి. డిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ చివరి అవకాశాలను ఆశిస్తున్నాయి. ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ పోటీ నుండి నిష్క్రమించాయి. ఇక ప్రతి మ్యాచ్ ఫలితం ఇప్పుడు కీలకం కాగా, నెట్ రన్ రేట్ కీలక పాత్ర పోషించనుంది. ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించేందుకు జట్లు తమ మిగిలిన మ్యాచ్‌లలో గెలవాల్సిన అవసరం ఉంది. ప్రతి మ్యాచ్ ఇప్పుడు నిర్ణాయకంగా మారింది. ప్రస్తుతం 1వ స్థానంలో ఉన్న గుజరాత్ ప్లేఆఫ్స్ 98.2 అర్హత శాతంగా ఉంది.

ఇక టాప్ 2 ఫినిష్‌కు సంబంధించి 73.6గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఈ నెల 11, లక్నో సూపర్ జెయింట్స్‌తో 14న, చెన్నై సూపర్ కింగ్స్‌తో 18న ఆడనుంది. కాగా ఈ మ్యాచుల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు సరిపోతుంది. 2 విజయాలు టాప్ 2 ఫినిష్ చేయవచ్చు. అలాగే 2వ స్థానంలో ఉన్న బెంగళూరు ప్లేఆఫ్స్ అర్హత శాతం 99.1గా ఉంది. టాప్ 2 ఫినిష్ 69.0గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను లక్నోతో ఈ నెల 9న హైదరాబాద్‌తో 13న, కోల్‌కతాతో 17న ఆడనుంది. ఈ మ్యాచ్‌ల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్తుంది. 2 విజయాలు ఉంటే టాప్ 2 ఫినిష్‌ను దాదాపుగా నిర్ధారిస్తాయి. 3వ స్థానంలో ఉన్న పంజాబ్ ప్లేఆఫ్స్ అర్హత శాతం 88.0గాఉంది. టాప్ 2 ఫినిష్‌కు అయితే 37.6గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను ముంబైతో 11న, రాజస్థాన్‌తో 16న ఆడనుంది. పంజాబ్ 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళుతుంది. 1 విజయం బలమైన నెట్ రన్ రేట్ ఉంటే టాప్ 2 ఫినిష్‌కు సహాయపడుతుంది. 4వ స్థానంలో ఉన్న ముంబై ప్లేఆఫ్స్ అర్హత శాతం 69.9 ఉంది. ఇక టాప్ 2 ఫినిష్ అయితే 13.3గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను పంజాబ్‌తో 11న, డిల్లీతో 15న ఆడనుంది. వీటిలో 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు దాదాపుగా వెళ్తుంది, టాప్ 2 ఫినిష్‌కు రెండు విజయాలు అవసరం. ఇక 5వ స్థానంలో ఉన్న ఢిల్లీ ప్లేఆఫ్స్ అర్హత శాతం 42.6గా ఉంది. ఇక టాప్ 2 ఫినిష్‌కు వస్తే 5.2 ఉంది. మిగిలిన మ్యాచ్‌ల్లో పంజాబ్‌తో 8న జరగాల్సిన మ్యాచ్ రద్దు కాగా, గుజరాత్‌తో 11న, ముంబైతో 15న ఆడనుంది. 3 విజయాలు ప్లేఆఫ్స్ ఆశలను నిలుపుతాయి. 6వ స్థానంలో ఉన్న కోల్‌కత్తా ప్లేఆఫ్స్ అర్హత శాతం 1.2గా ఉండగా, టాప్ 2 ఫినిష్ కష్టమే. మిగిలిన హైదరాబాద్, బెంగళూరుతో ఆడాల్సి ఉంది. వీటిలో రెండు మ్యాచ్‌లలో విజయం సాధించింది, ఇతర జట్ల ఫలితాలు అనుకూలంగా ఉండాలి అప్పుడే ప్లే ఆఫ్స్‌కి ఆర్హతసాధించే అవకాశముంది. 7వ స్థానంలో ఉన్న లక్నో ప్లేఆఫ్స్ అర్హత శాతం 0.7గా, టాప్ 2 ఫినిష్ 0.0గా ఉంది. మిగిలిన బెంగళూరు, గుజరాత్, హైదరాబాద్‌లతో ఆడ నుండగా, ఈ అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించాల్సి ఉంటుంది.



## ఇటాలియన్ ఓపెన్‌లో
## మూడో రౌండ్‌కు ఒసాకా, జబీర్

**న్యూఢిల్లీ:** ఇటాలియన్ ఓపెన్-2025లో బడోసా, క్విటోవా నిష్క్రమించడంతో ఒసాకా మరియు జబీర్ మూడో రౌండ్‌కు చేరుకున్నారు. తొమ్మిదో సీడ్ పౌలా బడోసా, రెండుసార్లు వింబుల్డన్ ఛాంపియన్ పెట్రా క్విటోవా గాయాల కారణంగా వైదొలగడంతో నవోమి ఒసాకా, ఓన్స్ జబీర్‌లు రోమ్‌లో జరిగిన ఇటాలియన్ ఓపెన్ మూడో రౌండ్‌కు చేరుకున్నారు. 27 ఏళ్ల బడోసా వెన్నునొప్పి కారణంగా వైదొలిగిన తర్వాత జపాన్‌కు చెందిన ఒసాకా స్విస్ లక్కీ లూజర్ విక్టోరిజా గొలుబిక్‌ను 6-2, 6-3 తేడాతో ఓడించింది. ప్రపంచ నంబర్ 2 క్రీడాకారిణి లేకపోవడం ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు ఆమె ఫిట్‌నెస్‌పై మరిన్ని సందేహాలను లేవనెత్తింది. అదేవిధంగా కాలు సమస్య కారణంగా క్విటోవా వైదొలగాల్సి వచ్చింది, కాబట్టి మూడుసార్లు గ్రాండ్ స్లామ్ ఫైనలిస్ట్ జబీర్ వాక్ ఓవర్ ద్వారా ముందుకు సాగాడు. దీంతో తదుపరి ఆరో సీడ్, ఇటాలియన్ జాస్మిన్ పావోలిని లేదా క్వాలిఫైయర్ లులుసన్‌తో తలపడతాడు. 35 ఏళ్ల క్విటోవా, మొదటి రౌండ్‌లో ఇరినాకామెలియా బేగ్‌ను ఓడించడం ద్వారా ప్రసూతి సెలవు నుండి తిరిగి వచ్చిన తర్వాత తన తొలి విజయాన్ని సాధించింది.

## ఖేలో ఇండియాలో తెలంగాణ జోరు
### రెండు స్వర్ణాలు, రెండు కాంస్యాలు



**న్యూఢిల్లీ:** ఖేలోఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ ప్లేయర్ల పతక జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. బీహార్‌లోని గయా వేదికగా జరుగుతున్న వేర్వేరు ఈవెంట్లలో రెండు స్వర్ణాలు సహా రెండు కాంస్యాలు దక్కించుకుంది. పురుషుల 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లె ఈవెంట్‌లో సుహాస్ ప్రీతమ్ 2:11:00 సెకన్ల టైమిం గ్‌తో పసిడి దక్కించుకున్నాడు. అదే దూకుడు కొనసాగిస్తూ 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఈవెంట్‌లోనూ సుహాస్ 2:10:56 సెకన్లతో కాంస్యం ఖాతాలో వేసుకున్నాడు. మహిళల 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో శ్రీనిత్య 2:24:44 సెకన్లతో స్వర్ణం సొంతం చేసుకుంది. మరోవైపు సైక్లింగ్ క్రైరిన్ ఈవెంట్‌లో యువ సైక్లిస్ట్ తనీశ్ కుమార్ కాంస్యం దక్కించుకున్నాడు. కాగా ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల ఐదవ రోజున బీహార్, జమ్మూ మరియు కాశ్మీర్ ఖేలో ఇండియా యూత్‌గేమ్స్ 2025 బీహార్‌లో తమ మొదటి బంగారు పతకాన్ని గెలుచుకు న్నాయి. సెపక్ తక్రా క్వాడ్ టీమ్ బాలుర ఫైనల్‌లో ఆతిథ్య రాష్ట్రం మణిపూర్‌పై విజయం సాధించగా, జమ్మూ మరియు కాశ్మీర్ బాలుర వాలీబాల్ టైటిల్‌ను గెలుచుకుంది. అలాగే బాలికల క్వాడ్ జట్టు మణిపూర్ చేతిలో వరుస గేమ్‌లలో ఓటమి చెందింది, కానీ హర్షిత్‌కుమార్, పార్థసారథి, తన్మయ్ రాజ్, అంకిత్ కుమార్, సిద్ధాంత్ కుమార్ మరియు అన్షు కుమార్‌లతో కూడిన బాలుర కలయిక 17-15, 15-11 తేడాతో వరుస గేమ్‌లలో విజయం సాధించడానికి ఎక్కువ సమయం పట్టలేదు. జమ్మూ కాశ్మీర్ బాలుర వాలీబాల్ జట్టు 35-33, 19-25, 25-17, 25-21తేడాతో సుదీర్ఘ పోరాటంలో విజయంసాధించింది. తొలి మ్యాచ్‌లో ఓటమి పాలైన తమిళనాడు పశ్చిమ బెంగాల్‌ను 31తేడాతో ఓడించిబాలికల కిరీటాన్ని కైవసం చేసుకుంది.





## బిడబ్ల్యూఎఫ్ సెమీఫైనల్‌కు ఉన్నతి
### కెనడాతో తలపడనున్న ఆయుష్

**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బిడబ్ల్యూఎఫ్) వరల్డ్ టూర్ సూపర్ 300 ఈవెంట్‌లో భారత్ యువ క్రీడాకారిణి ఉన్నతి హుడా సెమీఫైనల్‌కు చేరుకుంది. శుక్రవారం జరిగిన ఈ పోటీలో ఉన్నతి చైనీస్ తైపీకి చెందిన హంగ్ యిటింగ్‌ను ఓడించింది. గత సంవత్సరం సయ్యద్ మోడీ ఇండియా ఇంటర్నేషనల్ సెమీ ఫైనల్లో పివి సింధు చేతిలో ఆమె ఓడిపోయింది. ఉన్నతి తదుపరి ఫైనల్‌లో స్థానంకోసం జపాన్‌కుచెందిన టాప్‌సీడ్‌మరియు ప్రపంచ8వ ర్యాంకర్ టోమోకా మియాజాకితో తలపడనుంది. 2023 ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత అయిన 20 ఏళ్ల ఆయుష్, సీనియర్ కిదాంబి శ్రీకాంత్‌ను 21-16, 15-21, 21-17 తేడాతో తీవ్రంగా పోరాడిన రెండవ రౌండ్ పోరులో ఓడించాడు. తదుపరి పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఆయుష్ శెట్టి ఏడో సీడ్ కెనడా ఆటగాడు బ్రియాన్ యాంగ్‌తో తలపడతాడు.


## ఆర్చరీలో భారత్‌కు చేజారిన కాంస్యం
### రికర్వ్‌లో పురుషుల జట్టుకు నిరాశ



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ ఆర్చరీ స్టేజ్-2 టోర్నమెంట్‌లో భారత్ రికర్వ్ పురుషుల, మహిళల జట్టు పతకం సాధించడంలో వైఫల్యం చెందారు. బొమ్మదేవర ధీరజ్, అతానుదాస్, తరుణ్‌దీప్ రాయ్‌లతో కూడిన భారత్ పురుషుల జట్టు తృటిలో కాంస్య పతకాన్ని చేజార్చుకుంది. దీపికకుమారి, అంకిత, అన్షిక కుమారిలతో కూడిన భారత్ మహిళల జట్టు మాత్రం రెండో రౌండ్‌లోనే వెనుదిరిగింది. కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో భారత్ ప్లేయర్లు మధుర, రిషబ్ యాదవ్ సెమీ ఫైనల్‌కు చేరుకుని పతకాల వేటలో నిలిచారు. అమెరికా జట్టుతో కాంస్య పతక మ్యాచ్‌లో భారత్ పురుషుల జట్టు 3-5 సెట్ పాయింట్లతోఓడింది. తొలిసెట్‌ను అమెరికా 57-56తో నెగ్గి 2 పాయింట్లు సాధించింది. రెండో సెట్ 56-52తో అమెరికా ఖాతాలోనే వెళ్లడంతో ఆధిక్యం 4-0కు పెరిగింది. మూడో సెట్‌ను భారత్ 55-54తో గెలిచి 2 పాయింట్లు సంపాదించింది. నాలుగో సెట్‌లో రెండు జట్లు 56-56తో సమంగా నిలిచాయి. దాంతో రెండు జట్లకు ఒక్కో పాయింట్ దక్కింది. దీంతో ఓవరాల్‌గా అమెరికా 5-3తో విజయాన్ని ఖరారు చేసుకుని కాంస్యం దక్కించుకుంది. అంతకు ముందు భారత్ జట్టు 5-4తో (53-51, 55-58, 55-56, 54-53, 29-27) కజకిస్తాన్‌పై గెలిచింది. నాలుగు సెట్ల తర్వాత రెండు జట్లు 4-4తో సమంగా నిలిచాయి. దీంతో షూట్ ఆఫ్ నిర్వహించగా, భారత్ పై చేయి సాధించింది. క్వార్టర్ ఫైనల్లో భారత్ 6-0తో (58-56, 57-56, 55-53)తో ఇటలీపై నెగ్గింది. అయితే సెమీ ఫైనల్లో టీమిండియా 4-5తో (51-54, 50-56, 56-55, 55-53, 25-26) షూట్ ఆఫ్‌లో ఫ్రాన్స్ చేతిలో ఓడిపోయింది. ఇక తొలి రౌండ్‌లో బై పొంది నేరుగా రెండో రౌండ్ మ్యాచ్ ఆడిన భారత్ మహిళల జట్టు 4-5 (49-50, 52-54, 52-45, 55-48, 26-27)తో షూట్ ఆఫ్‌లో మెక్సికో చేతిలో పరాజయం చెందింది.

# డిఫెన్స్ స్టాక్స్ పరుగులు

**ముంబై, మే 9:** ఉగ్రవాదులను ఏరిపారేయడమే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను జీర్ణించుకోలేని పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడు తోంది. రెచ్చగొట్టే ధోరణిని ప్రదర్శిస్తోంది. జమ్మూ విమానాశ్రయంతోపాటు సరిహద్దుల్లోని పలు సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని గురువారం దాడులకు యత్నించింది. ఈ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పి కొట్టింది. 8 డ్రోన్లను, 3 ఫైటర్ జెట్లను కూల్చేసింది. ఈక్రమంలో రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లో డిఫెన్స్ సంబంధిత స్టాక్స్ రాణిస్తున్నాయి. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ 9.73 శాతం, పరాస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాలజీస్ లిమిటెడ్ 5.89 శాతం, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ 4.88 శాతం, గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ 3.63 శాతం, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ 3.60 శాతం చొప్పున బీఎస్ఈలో రాణిస్తున్నాయి. డ్రోన్ల తయారీ సంస్థ ఐడియా ఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్ ఏకంగా 18 శాతం మేర లాభాల్లో కొనసాగుతోంది. డ్రోనాచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ 4.99 శాతం లాభాల్లో కొనసాగుతోంది. మరోవైపు మన స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంట్రాడేలో బీఎస్ఈ సెన్సెక్స్ 800 పాయింట్లు, నిఫ్టీ 250కి పైగా పాయింట్ల నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతుండగా, టైటాన్, ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్, ఎస్‌బీఐ షేర్లు మాత్రమే లాభాల్లో కొనసాగు



## సరిహద్దు రాష్ట్రాల్లోనే భారీగా బ్యాంకు డిపాజిట్లు

**న్యూఢిల్లీ, మే 8:** భారత్-పాకిస్థాన్‌ల మధ్య యుద్ధ పరిస్థితులు ఎప్పటికప్పుడు వేగంగా మారిపోతున్నాయి. పాకిస్తాన్‌పై ఓవైపు మెరుపుదాడులతో విరుచుకుపడుతూనే మరోవైపు సరిహద్దు వెంబడి ఆ దేశం చేస్తున్న దాడులను భారత్ సైనిక దళాలు తిప్పికొడుతున్నాయి. ఈ నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల్లోనే గణనీయమైన డిపాజిటర్ బేస్ ఉండడంతో బ్యాంకింగ్ రంగం ఇక్కడ జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తుంది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో అత్యధిక బ్యాంకు డిపాజిట్లు ఉన్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజా గణాంకాల ప్రకారం, భారతదేశ మొత్తం బ్యాంకు డిపాజిట్లలో 12.81 శాతం అంటే రూ.26.21 లక్షల కోట్లు ఆ అయిదు రాష్ట్రాల నుంచే ఉన్నాయి. ఇక అప్పుల విషయానికివస్తే, మొత్తం అడ్వాన్సులలో 13.41 శాతం అంటే రూ.22.13 లక్షల కోట్లు ఆయా రాష్ట్రాల్లో ఉన్నాయి. జమ్ముకశ్మీర్‌లో ఘర్షణకు కేంద్ర బిందువైన కేంద్ర పాలిత ప్రాంతం జమ్ముకశ్మీర్ అస్థిర నియంత్రణ రేఖతో సహా పాకిస్థాన్‌తో 3,323 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటోంది. జమ్ముకశ్మీర్ బ్యాంకుల్లో రూ.1.49 లక్షల కోట్ల డిపాజిట్లు ఉన్నాయి. ఇవి దేశ డిపాజిట్లలో 0.73 శాతం. అడ్వాన్సులు రూ.73,879కోట్లు. మొత్తంఅడ్వాన్స్‌లలో 0.45శాతం. భారత్‌లో మరో ముఖ్యమైన సరిహద్దు రాష్ట్రం పంజాబ్. ఇది పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌తో 547 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటోంది. దేశంలోని మొత్తం డిపాజిట్లలో 3శాతం అంటే రూ.6.14 లక్షల కోట్లకుపైగా ఈ రాష్ట్రం నుంచి ఉన్నాయి. ఇక రూ.5.35 లక్షల కోట్ల మేర రుణాలను ఇక్కడి బ్యాంకులు వితరణ చేశాయి. పాకిస్థాన్‌లోని సింధ్, పంజాబ్ ప్రావిన్సుల వెంబడి 1,035 కిలోమీటర్ల ఎడారి సరిహద్దు కలిగిన రాజస్థాన్‌లో రూ.6.98 లక్షల కోట్లకు పైగా డిపాజిట్లు, రూ.6.25 లక్షల కోట్లు అడ్వాన్సులు ఉన్నాయి.



## ఇంధన కొరతపై ఇండియన్ ఆయిల్ స్పష్టత

**ముంబై, మే 9:** పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల వేళ ఆన్‌లైన్ వేదికగా పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశవ్యాప్తంగా చమురు నిల్వల్లో కొరత ఏర్పడినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు త్వరితగతిన ఇంధనాన్ని కొనుగోలు చేయాలని పలువురు భావిస్తున్నారు. ఆయా ప్రచారాలపై ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ స్పష్టత నిచ్చింది. ఇంధన నిల్వల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. తమవద్ద తగినంత నిల్వలు ఉన్నట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా తగినంత ఇంధన నిల్వలు కలిగిఉన్నాం. మా సరఫరా లైన్లు సజావుగా పని చేస్తున్నాయి. భయపడాల్సిన అవసరం లేదు. ఇంధనం, ఎల్‌పీజీ మా అన్ని అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉన్నాయి. ప్రశాంతంగా ఉండి, అనవసరమైన రద్దీని నివారించి మెరుగైన సేవలు అందించడంలో మాకు సహాయపడండి. మా సరఫరా లైన్లు సజావుగా నడుపుతుంటాం అని పేర్కొంది.




# స్టాక్ మార్కెట్లకు 'సింధూర్' షాక్

## వాణిజ్యం

**ముంబై, మే 9:** భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు దేశీయ స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి. సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులకు యత్నించడంతో భారత్ వాటిని సమర్థంగా తిప్పికొట్టింది. ఇవి మరింత తారస్థాయికి చేరొచ్చన్న భయాలతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు క్షీణించాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొ న్నాయి. దీంతో వరుసగా రెండో రోజూ మన సూచీలు నష్టపోయాయి. సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోయి మళ్లీ 80వేల దిగువకు చేరగా, నిఫ్టీ 24వేల కాస్త ఎగువన ముగిసింది. భారత్-పాక్ నడుమ ఉద్రిక్తతల వేళ విమానయానం, టూరిజం, రియాల్టీ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అదే సమయంలో డిఫెన్స్ సంబంధిత స్టాక్స్‌లో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. డ్రోన్ల తయారీ కంపెనీ ఐడియా ఫోర్జ్ షేర్లు ఏకంగా 18 శాతం మేర పెరిగాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ ఫ్లాట్‌గా ముగియగా, స్మాల్‌క్యాప్ సూచీ 0.61 శాతం మేర నష్టోయింది. మార్కెట్ ఒడుదొడుకులను సూచించే ఇండియా విక్స్ 2.98 శాతం పెరిగి 21.63కు చేరింది. ఇంట్రాడేలో 8 శాతం వరకు పెరిగింది.



సెన్సెక్స్ ఉదయం 78,968.34 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లోనే చలించింది. ఇంట్రాడేలో 78,968.34 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచి చివరికి 880.34 పాయింట్ల నష్టంతో 79,454.47 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 265 పాయింట్ల నష్టంతో 24,008.00 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 17 పైసలు బలపడి 85.41 రూపాయలుగా ఉంది. ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. టైటాన్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, ఎస్‌బీఐ, ఏషియన్ పెయింట్స్ షేర్లు రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద కొనసాగగా.. బంగారం 3,329 డాలర్ల వద్ద ట్రేడయింది.

# ఓయో లాభం రూ.623 కోట్లు

**ముంబై, మే 9:** హాస్పిటాలిటీ రంగ దిగ్గజం ఓయో 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.623 కోట్ల లాభాన్ని అందుకుంది. దింతో ఓయో లాభాల పరంగా టాప్ భారతీయ స్టార్టప్‌గా అవతరించింది. ఓయో వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ గురువారం స్వయంగా ఉద్యోగులకు ఈ విషయాన్ని తెలియజేశారు. అయితే ఓయో ఐపీఓ ప్రారంభం ఆలస్యం అవ్వొచ్చు అని భావిస్తున్న సమయంలో ఈ వార్త వెలువడింది. ఒక్కో షేరుకు ఓయో ఆదాయం ఓయో ఆర్థిక సంవత్సరం 2025లో రూ.1132 కోట్ల ఎబిటాను సాధించింది, గత సంవత్సరం ఇదే కాలంలో చూస్తే రూ.889 కోట్లుగా ఉంది. అంతేకాక గత సంవత్సరంతో పోలిస్తే 27 శాతం పెరుగుదలను సూచిస్తుంది. ఓయో షేరు ఆదాయం (ఇపిఎస్) 2025లో రూ.0.93కి చేరుకుంటుందని అంచనా, అయితే 2024లో ఈ అంచనా రూ.0.36గా ఉంది. ఇంకా ఈసారి 158 శాతం పెరుగుదలను చూపుతుంది. గత ఆర్థిక సంవత్సరంలో ఓయో గ్రాస్ బుకింగ్ వాల్యూ (జిబివి)లో 54 శాతం వృద్ధిని నమోదు చేసింది. అంటే రూ.16,436 కోట్లకు పెరిగింది. దీని రెవెన్యూ రూ.6,463 కోట్లకు పెరిగి, గత సంవత్సరంతో పోలిస్తే 20 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2024 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2025 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఓయో బిటీజు 126 శాతం పెరిగి రూ.6,379 కోట్లకు చేరుకుంది. నాల్గవ త్రైమాసికంలో ఆదాయం గత సంవత్సరం కంటే 41 శాతం పెరిగి రూ.1,872 కోట్లుగా ఉంది. గత 12 నెలల్లో భారతదేశం, సౌదీ అరేబియా, యుఎఇ ఇంకా సౌత్ ఈస్ట్ ఆసియా సహా వివిధ ప్రాంతాలలో 30కి పైగా సండే హోటళ్లను ప్రారంభించడం ద్వారా కంపెనీ ప్రీమియం ఆఫరింగ్ పెంచింది. ఓయోకి ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం దాదాపు 22,700 హోటళ్ళు ఇంకా 1,19,900 ఇల్లులు ఉన్నాయి. తాజాగా ఓయో హోటల్స్ అక్టోబర్‌లో ఐపిఓకి లిస్ట్ కావాలనే ప్లాన్ వాయిదా వేసినట్లు తెలిపింది. రితేష్ అగర్వాల్ నేతృత్వంలోని కంపెనీ ఈ ఏడాది చివర్లో ఐపిఓను ప్రారంభించాలని యోచిస్తోంది. అయితే ఇన్వెస్టర్ సాఫ్ట్ బ్యాంక్ ఈ ప్లాన్‌తో విభేదించింది. ఆదాయం పెరిగే వరకు ఐపిఓను ఆలస్యం చేయాలని సాఫ్ట్‌బ్యాంక్ ఓయోను కోరింది. ఓయోలో జపాన్ పెట్టుబడి సంస్థకు 40 వాటా ఉండగా, వ్యవస్థాపకుడు అగర్వాల్‌కు 30 వాటా ఉంది. ఈ అద్భుతమైన పర్ఫార్మెన్స్‌తో ఓయో లాభాలను ఆర్జించడమే కాకుండా సరైన ప్లాన్ ఇంకా ఆవిష్కరణలతో ప్రయాణ రంగంలో కూడా పెద్ద ఎత్తున లాభాలను సాధించవచ్చని భారతీయ స్టార్టప్ ఏకోసిస్టంలో ఒక బలమైన ఉదాహరణగా నిలిచింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.